సూర్య 18 వ వసంతంలోకి ...

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

శుక్రవారం | 20 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 290

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం బ. తదియ రా.1.37,రేవతి ఉ.9.39, వర్జ్యం తె.4.18 నుంచి 5.48 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.19 నుంచి 1.07 వరకు

## కశ్మీర్‌లో పాకిస్థాన్
# ఆటలు సాగనివ్వం



- జమ్మూ కశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయి
- కూటమి పార్టీల మ్యానిఫెస్టో చూసి పాక్ సంబరాలు చేసుకుంటోంది
- కుట్రలు చేసే ప్రతి శక్తినీ ఓడించి తీరుతాం
- కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు
- ప్రజాస్వామ్య పండుగ ఎన్నికల పోలింగులో భారీ ఓటింగ్‌తో రికార్డులు సృష్టించాలి
- రెండో విడత ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ

జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్– నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మ్యానిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు.

6 లో

## కొత్త రేషన్ కార్డుల
# జారీకి కసరత్తు

- అక్టోబరు 2 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇదే విషయంపై గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. కొత్త కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై పలు సూచనలు చేశారు. అక్టోబరు 2వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. రేషన్ కార్డులు జారీకి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు చర్చించారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## రికార్డు గరిష్ఠాలకు సూచీలు



- రాణించిన ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్ షేర్లు
- 236.57 పాయింట్ల లాభంతో 83,184.80 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 38.25 పాయింట్ల లాభంతో 25,415.80 వద్ద ముగిసిన నిఫ్టీ

6 లో

## ఢిల్లీ సీఎంగా ఆతిశీ



- రేపు రాజ్ నివాస్‌లో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు
- సీఎంతోపాటు పలువురు కేబినెట్ మంత్రుల ప్రమాణస్వీకారం
- ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రిగా ఆతిశీ

6 లో

## కాంగ్రెస్, పాకిస్థాన్ ఒక తాను ముక్కలే

- పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ వైఖరి మరోసారి తేటతెల్లమైంది
- దేశ వ్యతిరేక శక్తులతో హస్తం పార్టీ చేతులు కలుపుతుంది
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హైదరాబాద్‌లో సమావేశమైన
# గ్లోబల్ లీడర్స్



2 లో

- కోల్డ్ చైన్ అన్‌బ్రోకెన్ 2024లో కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటుకు బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం
- పర్యావరణ అనుకూల లాజిస్టిక్స్ పరిష్కారాలే మా లక్ష్యం
- పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు

## సుప్రీంకోర్టులో టెలికాం
# కంపెనీలకు షాక్

- ఏజీఆర్ బకాయిలపై ఇచ్చిన తీర్పును పునర్విచారణకు నో
- ఏజీఆర్ బకాయిల గణనలో తప్పిదం జరిగిందంటున్న కంపెనీలు
- పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం
- సుప్రీంతీర్పుతో 10శాతం కుంగిన వొడాఫోన్ ఐడియా షేర్లు



6 లో

## నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

- హైడ్రాతోపాటు కీలక అంశాలపై నిర్ణయం
- కొత్త ఆర్వోఆర్ చట్టానికి ఆమోదం
- కొత్తగా 200 గ్రామ పంచాయతీల ఏర్పాటు పైనా చర్చకు చాన్స్



3 లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో జరగనున్న ఈ సమావేశంలో వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయడం, పంటల బీమా, రైతు భరోసా, హైడ్రాకు చట్టబద్ధత కల్పించే ఆర్డినెన్స్ జారీకి ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## అంతా ఇంతే!




జగనన్న బాణంలా షర్మిళను ఫాలో అవుతున్నారేమో

## తెలంగాణ ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాణి కుముదిని

- రెండు రోజుల క్రితం ఎస్ఈసీగా నియమిస్తూ ఉత్తర్వులు
- మాసాబ్ ట్యాంక్ ఎన్నికల సంఘం కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ
- మూడేళ్ల పాటు ఎన్నికల కమిషనర్‌గా ఉండనున్న రాణి కుముదిని



2 లో

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిణి రాణి కుముదిని బాధ్యతలను స్వీకరించారు. ఆమెను రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమించారు. దీంతో నేడు బాధ్యతలు స్వీకరించారు.
1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణి కుముదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ హోదాలలో పని చేశారు. ఈ ఏడాది జులైలో ఆమె పదవీ విరమణ పొందారు.

## విద్యావ్యవస్థపై ముఖ్యమంత్రి ఆసక్తి

- విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు రప్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి
- ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



2 లో

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ గజ్వేల్ జోన్, సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో ప్రజ్ఞా గార్డెన్స్, గజ్వేల్‌లో నిర్వహించిన "ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు.

## తెలుగు రాష్ట్రాలకు
# వాతావరణ శాఖ అలర్ట్

తెలంగాణలో రాబోయే ఈ జిల్లాల్లో 3 రోజులు వర్షాలు



2 లో

తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణలో గురువారం నుంచి రాబోయే 3 రోజులు (ఈ నెల 24 వరకూ) తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
20 సెప్టెంబర్ 2024





# హాస్టల్ పిల్లలని అవమానించకూడదు

● రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌ను
● సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
● భోజనం, టాయిలెట్లపై ఫిర్యాదు చేసిన విద్యార్థులు
● మన పిల్లలకు ఇలాంటి భోజనమేనా పెడతామా?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టాయిలెట్‌లో నీళ్లు లేకపోతే ఎట్లుంటుందిరా? మొదటిసారి వచ్చాను కాబట్టి సున్నితంగా చెబుతున్నాను. మరోసారి కూడా ఇలాగే చేస్తే మామూలుగా చెప్పబోనని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌ను సందర్శించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అన్నంలో రాళ్లు వస్తున్నాయని, టాయిలెట్లు సరిగ్గా లేవని, నీళ్లు కూడా రావడం లేదని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. అధికారులు, ఉపాధ్యాయులతో బండి సంజయ్ సమావేశం నిర్వహించారు. అన్నంలో రాళ్లు వస్తున్నాయని విద్యార్థులు చెబుతున్నారు, మన పిల్లలకు ఇలాంటి ఆహారం పెడతామా? అని నిలదీశారు. టాయిలెట్లు సరిగ్గా లేకుంటే పట్టించుకోరా ఎలా? అని మండిపడ్డారు. తాను రెండోసారి వచ్చినప్పుడు కూడా ఇలాగే ఉంటే సున్నితంగా చెప్పేది ఉండదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు ప్రతి ఎంపీ తన పరిధిలోని ఏకలవ్య పాఠశాలలను సందర్శించి సమస్యలు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా తాను ఇక్కడకు వచ్చానన్నారు. దేశవ్యాప్తంగా 728 ఏకలవ్య పాఠశాలలు ఉన్నాయని, ఇప్పటి వరకు 410 పాఠశాలల్లో విద్యాబోధన కొనసాగుతోందన్నారు. దేశవ్యాప్తంగా ఏకలవ్య పాఠశాలల్లో 1.20 లక్షల మంది చదువుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణలోని 23 ఏకలవ్య పాఠశాలల్లో 8,300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు.



# దేశానికే ఆదర్శంగా స్కిల్ యూనివర్సిటీ

● పారిశ్రామికవేత్తలదే కీలక భాగస్వామ్యం ● బోర్డు సభ్యులు, పారిశ్రామికవేత్తల సమావేశంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి
● తెలంగాణకు ఆ సత్తా ఉంది ఆనంద్ మహేంద్ర ● వచ్చే నెల నుండి కోర్సులు ప్రారంభం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీలు ఈ యూనివర్సిటీలో భాగస్వాములు పంచుకోవాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు స్కిల్ యూనివర్సిటీ లో భాగస్వామ్యం పంచుకోవాలని, యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ కంపెనీల పేర్లను లేదా దాతల పేర్లను ఈ భవనాలకు పెట్టాలని అధికారులకు సూచించారు. వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామని, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు ఛైర్మన్ మహీంద్రా ఆనంద్కు అప్పగిస్తున్నామని అన్నారు. ఈ రంగంలో అనుభవంతో పాటు ప్రత్యేక గుర్తింపు ఉన్న మహీంద్రా ఆనంద్ స్కిల్ యూనివర్సిటీకి తన బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందని అన్నారు. తమ ప్రభుత్వం ఇప్పటి నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని చెప్పారు. దాదాపు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి.. 2028 ఒలింపిక్స్లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామని అన్నారు. ఈ యూనివర్సిటీ యూనివర్సిటీ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదని.. రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్లో వెయ్యి కోట్లు ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆర్థిక సహకారానికి మించి, రాష్ట్రంలోని అందరు పారిశ్రామికవేత్తలు, వ్యాపార వాణిజ్యవేత్తలు ఆశించినంత చొరవ ప్రదర్శించాలని.. తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డుతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, కో ఛైర్మన్ శ్రీని రాజు, బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుబ్రిత్ పాల్, సతీష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బోర్డు సభ్యులు మనీష్ సభర్వాల్, సంజీవ బిక్చందానీ, ఎంఎం మురుగప్పన్, డాక్టర్ కేపీ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. స్కిల్ యూనివర్సిటీ చేయాలనే తన ఆలోచనలతో పాటు భవిష్యత్తు ఆకాంక్షలను ఆయన యూనివర్సిటీ బోర్డుతో, రాష్ట్రంలోని వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులతో పంచుకున్నారు.

డిగ్రీలు, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది యువకులు ఒక ఉద్యోగం ఇప్పించండని తన వద్దకు వస్తున్నారని ముఖ్యమంత్రి తనకు ఎదురైన కొన్ని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏటేటా లక్షలాది మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారని.. కానీ అందరూ ఉద్యోగాలు సాధించలేకపోతున్నారని అన్నారు. మరోవైపు పరిశ్రమల అవసరాలకు సరిపడే మానవ వనరుల కొరత ఉందని చెప్పారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పాలనే ఆలోచన చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అందరికీ సరిపడేన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవని, వివిధ రంగాలతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే యువత ఉపాధికి ఢోకా ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి కీలక అంశాలను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు పారిశ్రామికవేత్తలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్య స్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతుందని, ఇప్పటికే అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి స్వీయ ఆలోచనతో త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ లో కొత్త కోర్సులు ప్రారంభమవటం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. మంచి విజన్ ఉన్న సమర్థ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ కొనియాడారు. అందుకే యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ గా ఉండాలని సీఎం కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చిందని ఆనంద్ మహీంద్రా అన్నారు. సాధారణంగా ప్రభుత్వాలు సబ్సిడీలు, ఆకర్షణీయ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తాయని, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆలోచించిన తీరులోనే దార్శనికత ఉందని ఉందని అభినందించారు. తెలంగాణలోనే అతి పెద్ద యూఎస్ కాన్సులేట్ ఉందని, ఎక్కువ మంది ఇక్కడి నుంచే అమెరికాకు వెళుతున్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదన్నారు. ముఖ్యమంత్రి కల నిజం కావాలని, ఆయన ఆశయం నెరవేరాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోర్సులు ఈ ఏడాది నుంచే ప్రారంభించాలని యూనివర్సిటీ బోర్డు నిర్ణయించింది. దసరా పండుగ తర్వాత అక్టోబర్ నెలలో కోర్సులను ప్రారంభించనున్నట్లు సూచన ప్రాయంగా వెల్లడించింది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈఎస్సీఐ)లో తాత్కాలికంగా కోర్సులను నిర్వహించనుంది. ముందుగా హెల్త్ కేర్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. ఈ కోర్సుల నిర్వహణకు అపోలోతో పాటు ఏఐజీ, లెన్స్ కార్ట్, ఫ్లిప్ కార్ట్, అమెజాన్, అల్కార్గో, ప్రొ కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది.

# విద్యావ్యవస్థపై ముఖ్యమంత్రి ఆసక్తి

● విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు రప్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి
● ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం ● ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ గజ్వేల్ జోన్, సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో ప్రజ్ఞా గార్డెన్స్, గజ్వేల్ లో నిర్వహించిన "ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ విద్యా రంగం అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారు విద్యార్థులకు విజ్ఞానం ప్రసాదించడంలో స్ఫూర్తి స్వరూపంగా నిలవాలని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు ఎంతో ప్రముఖమైన పాత్ర పోషించారని, ఇప్పుడు రాష్ట్ర నిర్మాణంలో వారికి ఇంకా విస్తృత అవకాశం ఉందని గుర్తుచేశారు. కోదండరామ్ నూతనంగా బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారు మరింత కృషి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని పిలుపునిచ్చారు. గతంలో విద్యా రంగంలో ఫూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా మరియు మితిమీరిన రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా పోరాడిన సంస్థ టిపిటిఎఫ్ అని ఆయన ప్రశంసించారు. కోదండరామ్ ఇటీవల ముఖ్యమంత్రితో జరిగిన సమావేశాన్ని ప్రస్తావిస్తూ, ఆ సమావేశంలో పలు అంశాలు చర్చించామని, ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థను బాగు చేయడానికి చాలా పట్టుదలతో ఉన్నారని అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు అడిగిన సమస్యలకు సానుకూల స్పందన వచ్చిందని. ఇటీవలే విద్యా కమీషన్ ఏర్పాదిందని, దీనిద్వారా విద్యా రంగం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించేందుకు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ప్రొఫెసర్ కోదండరామ్ గారు అన్నారు. మన పిల్లల చదువు పట్ల ఎంత శ్రద్ధ చూపుతామో, అదే శ్రద్ధతో మన పాఠశాలలోని విద్యార్థుల పట్ల కూడా ఉండాలని ఉపాధ్యాయులను ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ కృషితో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పూర్వాపరాలు తెలుసుకొని పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని, ఉపాధ్యాయులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రొఫెసర్ కోదండరామ్ భరోసా ఇచ్చారు. మిగిలిన సమస్యలపై త్వరలోనే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా, ప్రొఫెసర్ కోదండరామ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను ఆయన చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, గజ్వేల్ జోన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సమావేశమైన గ్లోబల్ లీడర్స్

● కోల్డ్ చైన్ అన్‌బ్రోకెన్ 2024లో కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్ ● సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటుకు బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం ● పర్యావరణ అనుకూల లాజిస్టిక్స్ పరిష్కారాలే మా లక్ష్యం ● పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పరిశ్రమ నిపుణులు, విధాన రూపకర్తలు మరియు వాటాదారులతో కూడిన అంతర్జాతీయ సమావేశం, కోల్డ్ చైన్ అన్‌బ్రోకెన్ 2024 అద్భుతమైన విజయంతో ముగిసింది. భారతదేశంలోని హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమం, కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్‌లో స్థిరమైన ఆవిష్కరణలు మరియు స్థిరత్వం పై దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, గౌరవ అతిథిలు గా జయేష్ రంజన్, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, పరిశ్రమలు వాణిజ్యం, డాక్టర్ ఈ. విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి, పరిశ్రమలు %ఽ% వాణిజ్యం, సందీప్ ప్రకాష్, ఐఆర్ఎస్ , చీఫ్ కమీషనర్, గూడ్స్ %ఽ% సర్వీసెస్ టాక్స్ %ఽ% కస్టమ్స్, హైదరాబాద్ జోన్, ప్రదీప్ పనికర్, సీఈఓ, జీఎంఆర్ హైదరాబాద్ విమానాశ్రయం తో పాటుగా ప్రత్యేక అతిథి గా వి.సంగీత, ప్రిన్సిపల్ కమీషనర్ మరియు కోల్డ్ చైన్ అన్‌బ్రాకెన్ చైర్మన్ సతీష్ లక్కరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పరిశ్రమలు %ఽ% ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, మాట్లాడుతూ , లాజిస్టిక్స్‌లో పర్యావరణ అనుకూల పరిష్కారాలను కనుగొనడానికి మేము సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రణాళిక చేస్తున్నాము. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం మేము బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం చేసుకున్నాము. పరిశ్రమకు తగిన పరిష్కారాలను కనుగొనడానికి ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యారంగానికి తోడ్పాటుని అందించనుంది.

**ప్రధాన ఆకర్షణలు:** అంతర్జాతీయ ప్రాముఖ్యత: 20ం దేశాల నుండి 350 కంటే ఎక్కువ మంది ప్రతినిధులు హాజరయ్యారు, సిసియుబి 2024 కోల్డ్ చైన్ టెక్నాలజీ మరియు ఉత్తమ అభ్యాసాలలో తాజా పురోగతిని ప్రదర్శించింది. ఆహార వ్యర్థాల సమస్యను పరిష్కరించడం: ప్రపంచ వ్యాప్తంగా ఆహార వ్యర్థాలను తగ్గించడంలో కోల్డ్ చైన్ లాజిస్టిక్స్ యొక్క కీలక పాత్రను ఈ ఈవెంట్ హైలైట్ చేసింది, మొత్తం ఆహార ఉత్పత్తిలో 14% వ్యర్థము అవుతున్నట్లు అంచనా వేయబడింది. ఆర్థిక ప్రభావం: ముఖ్యంగా ఫార్మాస్యూటికల్ మరియు ఆహార పరిశ్రమలలో అసమర్థ కోల్డ్ చైన్‌ల కారణంగా సంభవించే గణనీయమైన ఆర్థిక నష్టాలను పాల్గొన్నవారు చర్చించారు. సస్టైనబిలిటీ ఫోకస్: సిసియుబి 2024 పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి మరియు ప్రపంచ సుస్థిరత లక్ష్యాలను చేరుకోవడానికి స్థిరమైన కోల్డ్ చైన్ సొల్యూషన్‌ల అవసరాన్ని నొక్కి చెప్పింది. ఆవిష్కరణ, సహకారం కోసం ఒక వేదిక కోల్డ్ చైన్ అన్‌బ్రోకెన్ 2024 పరిశ్రమ ప్రముఖులు, సాంకేతిక ప్రదాతలు మరియు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చి, ఆవిష్కరణ మరియు సహకారానికి ఉత్ప్రేరకంగా పనిచేసింది. ఈ కార్యక్రమం లో ఈ దిగువ చర్చలు జరిగాయి: సస్టైనబుల్ ప్యాకేజింగ్: పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి పర్యావరణ అనుకూల పదార్థాలను మరియు వినూత్న ప్యాకేజింగ్ పరిష్కారాలను అన్వేషించడం.

అధునాతన సాంకేతికతలు: మెరుగైన కోల్డ్ చైన్ సామర్థ్యం కోసం దశల మార్పు పదార్థాలు మరియు వాక్యూమ్-ఇన్సులేటెడ్ ప్యాకేజింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలను హైలైట్ చేయడం.రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌లు: స్థిరమైన కోల్డ్ చైన్ పద్ధతులకు మద్దతు ఇవ్వడానికి మరియు ఉత్పత్తి భద్రతను నిర్ధారించడానికి విధానాలు మరియు నిబంధనలను పరిశీలించడం. సిసియుబి 2024 చైర్మన్ సతీష్ లక్కరాజు కోల్డ్ చైన్ పరిశ్రమను అభివృద్ధి చేయడంలో ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "కోల్డ్ చైన్ లాజిస్టిక్స్ అనేది ఫార్మాస్యూటికల్స్ మరియు ఫుడ్ వంటి రంగాలకు కీలకమైన %వి%300 బిలియన్ల గ్లోబల్ మార్కెట్. సిసియుబి 2024 మరింత స్థిరమైన మరియు పర్యావరణ అనుకూలమైన కోల్డ్ చైన్ భవిష్యత్తును నిర్మించడానికి అద్భుతమైన ఆవిష్కరణలు మరియు ప్రోత్సాహక సహకారాన్ని ప్రదర్శించింది" అని అన్నారు. భారతదేశం యొక్క ఫార్మా రాజధాని హైదరాబాద్, సిసియుబి 2024 కోసం ఆదర్శవంతమైన వాతావరణంను అందించింది. లాజిస్టిక్స్ మరియు పెరుగుతున్న ఫార్మా పరిశ్రమపై బలమైన దృష్టితో, నగరం యొక్క మౌలిక సదుపాయాలు మరియు సహాయక విధానాలు ఈవెంట్ యొక్క లక్ష్యాలతో సంపూర్ణంగా సరిపోతాయి. స్థిరత్వం, ఆవిష్కరణ పర్యావరణ అనుకూలత పట్ల పరిశ్రమ యొక్క నిబద్ధతను కోల్డ్ చైన్ అన్‌బ్రోకెన్ 2024 ప్రదర్శించింది. ఈవెంట్ యొక్క ఫలితాలు నిస్సందేహంగా కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్ యొక్క భవిష్యత్తును రూపొందిస్తాయి, మరింత సమర్థవంతమైన, స్థిరమైన మరియు సురక్షితమైన ప్రపంచ సరఫరా చైన్ కు దోహదం చేస్తాయి. మనీష్ అగ్నిహోత్రి (సీఈఓ, డబ్ల్యుఎఫ్ఎస్ (బెంగళూరు) ప్రైవేట్ లిమిటెడ్), మిల్టన్ డి లా పాజ్ (వైస్ ప్రెసిడెంట్ - ఎయిర్‌లైన్ రిలేషన్స్, గ్లోబల్ స్ట్రాటజీ అండ్ డెవలప్‌మెంట్ డల్లాస్ ఫోర్ట్ వర్త్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్), కళ్యాణ్ వి శివలెంక (సిఎఫ్ఏ ) (మేనేజింగ్ డైరెక్టర్, (స్ప్రింగ్‌ఫోర్త్) క్యాపిటల్ అడ్వైజర్స్), మనోజ్ సింగ్ (చీఫ్ కార్గో ఆఫీసర్, అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్ లిమిటెడ్) - పి బాలసుబ్రమణియన్ (సీఈఓ, ఎయిర్ కార్గో కన్సల్టెన్సీ ఇంటర్నేషనల్ సర్వీసెస్), రాధారమణన్ పనికర్ (మేనేజింగ్ డైరెక్టర్, డేంజరస్ గూడ్స్ మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్), కిరణ్ గుబ్బా (సీఈఓ, గుబ్బా కోల్డ్ నిల్వ), మను ఆర్ భల్లా (గ్లోబల్ హెడ్ కాంట్రాక్ట్ లాజిస్టిక్స్, సప్లై చైన్ ఫ్రైట్ సిస్టమ్స్ (గ్రూప్), డాక్టర్ ప్రమోద్ సంత్ (సప్లయ్ చైన్ వెటరన్ మరియు ఎక్సిమ్ ఎక్స్‌పర్ట్) మరియు శ్రీ అమృతేందు ముఖర్జీ (హెడ్ గ్లోబల్ లాజిస్టిక్స్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్), వంటి నిపుణులైన ప్యానెల్‌లిస్ట్‌లు సదస్సులో పాల్గొన్నారు.



# తెలంగాణ ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాణి కుముదిని

● రెండు రోజుల క్రితం ఎస్ఈసీగా నియమిస్తూ ఉత్తర్వులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిణి రాణి కుముదిని బాధ్యతలను స్వీకరించారు. ఆమెను రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమించారు. దీంతో నేడు బాధ్యతలు స్వీకరించారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణి కుముదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ హోదాలలో పని చేశారు. ఈ ఏడాది జులైలో ఆమె పదవీ విరమణ పొందారు. అనంతరం ఆమెను రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. ఈరోజు మాసాబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీగా ఆమె బాధ్యతలు చేపట్టారు. మూడేళ్లపాటు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఉంటారు.

# క్యాబినెట్ విస్తరణలో చోటు దక్కేదెవరికి

● సీఎం రేవంత్ పరిశీలనలో ఉన్న పేర్లేవి..?
● మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు ముమ్మరం
● మంత్రి పదవుల ఆశావహుల లిస్టు బయటకి తీసినట్లు ప్రచారం


తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై జరుగుతున్న కసరత్తు ఆశావహుల్లో ఆశలు పెంచేస్తోంది. మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉండగా, డజనుకు పైగానే నేతలు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా సామాజిక, ప్రాంతీయ సమీకరణాలతో నేతలు ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరికి సీనియర్లు మద్దతు ప్రకటిస్తుండటం వల్ల క్యాబినెట్ పోటీ రసవత్తరంగా మారుతోంది. నేడో రేపో అంటున్న తెలంగాణ క్యాబినెట్ విస్తరణలో చోటు దక్కేదెవరికి? సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలనలో ఉన్న పేర్లేవి? అధిష్టానం వద్ద క్యూ కట్టిన నేతలు ఎవరు? మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని జిల్లాలకు అవకాశం? తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు ముమ్మరం చేసింది. పీసీసీ చీఫ్‌ను నియమించిన ఢిల్లీ నాయకత్వం ఇప్పుడు మంత్రి పదవుల ఆశావహుల లిస్టు బయటకి తీసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు పార్టీలో తమ వెల్‌విషర్స్‌తో అధిష్టానం దృష్టిని ఆకర్షించేలా తమ ప్రయత్నాలకు పదును పెడుతున్నారు. ముఖ్యంగా సామాజిక సమీకరణాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్.. ఉమ్మడి జిల్లాల వారీగా ప్రాతినిధ్యం లేని జిల్లాలకు అవకాశమివ్వాలని భావిస్తోందని చెబుతున్నారు. దీంతో నేతలంతా ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.

**ఉమ్మడిఆదిలాబాద్ఆజిల్లా నుంచి ఒకరికి ఛాన్స్ఆ** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒకరికి కచ్చితంగా ఛాన్స్ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఈ జిల్లా నుంచి సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రేమ్‌సాగర్‌రావుకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు మద్దతుగా నిలుస్తున్నారు. భట్టి పాదయాత్ర విజయవంతం అయ్యేలా ప్రేమ్‌సాగర్‌రావు అండగా నిలిచారు. అదే సమయంలో పార్టీ కష్టకాలంలో ఉండగా, ఉమ్మడి జిల్లా బాధ్యతలను తీసుకోవడం ప్రేమ్‌సాగర్‌రావుకి కలిసొస్తుందంటున్నారు. ఇక గడ్డం వివేక్‌కు పార్టీలో చేరిన సమయంలో మంత్రి పదవిపై అధిష్టానం హామీ ఇచ్చిందని ప్రచారం జరుగుతోంది. ఐతే ఆయన సామాజిక సమీకరణాలు కలిసొస్తాయా? లేదా? అనేది చూడాల్సివుంది.

**మదన్ఆమోహన్ఆరావుకి రాహుల్ తో సన్నిహిత సంబంధాలు...** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కూడా క్యాబినెట్ బెర్త్ కోరుకుంటున్నారు. సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి ఆఖరి చాన్స్ అంటూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డిపై సీఎం రేవంత్ కూడా సానుకూలంగా ఉన్నట్లు టాక్ నడుస్తోంది. ఇక మదన్ మోహన్ రావుకి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు మదన్‌మోహన్. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ నుంచి ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉండగా, అదనంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ తమ పేర్లు పరిశీలించాలని అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు.

# అక్కసుతోనే ఆరోపణలు..


● విపక్షాలపై మంత్రి ఆగ్రహం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విపక్ష పార్టీపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వం చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలే కాదు.. ఇవ్వని హామీలను కూడా రేవంత్ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉందన్నారు.మిషన్ భగీరథపై సర్వే చేస్తే 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదని తేలిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రూ. 73 వేల కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించామన్నారు. రూ. 18 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ పక్కాగా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్‌లో రూ. లక్ష కోట్లు, మిషన్ భగీరథ పేరుతో రూ. 15 నుంచి 20 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏమీ చేయలేదని విమర్శించారు. పని చేస్తున్న కాంగ్రెస్‌పై గత పాలకులు బట్టకాల్చి మీద వేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులో గానీ.. వచ్చే నెల మొదటి వారంలో కానీ అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. దార్శనికత ఉండాలి కానీ.. అవకాశవాదం ఉండకూడదన్నారు. ఓరుగల్లు అభివృద్ధిని గత పాలకులు పట్టించు కోలేదని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో రూ. 650 కోట్లు విద్య కోసం ఖర్చుచేసి తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. 119 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ని కట్టించబోతున్నామని మంత్రి చెప్పారు. 25 ఎకరాలలో ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని నిర్మిస్తున్నామన్నారు. రూ. 110 కోట్లతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న వారు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి జీర్ణించుకోలేకపోతున్నారని.. అందుకే ప్రతి దాన్ని రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వారి ప్రభుత్వ హయాంలో వారు చేసి చేసిన తప్పులు.. ఇప్పుడూ జరుగుతున్నాయనే భ్రమలో బ్రతుకుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలనుద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎద్దేవా చేశారు.

# 15 ఏళ్లు దాటిన వాహనాలకు రోడ్లపైకి నో పర్మిషన్

● జనవరి నుంచి అమలుకు రేవంత్ సర్కార్ ప్లాన్
● కాలుష్యానికి కారణమయ్యే వాహనాలను స్క్రాప్ చేయాలని ప్రభుత్వ నిర్ణయం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాలుష్యానికి కారణమయ్యే వాహనాలను స్క్రాప్ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. 2025 జనవరి 1 నుంచి 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉన్న వాహనాలను, ఫిట్‌నెస్ పరీక్షల్లో ఫెయిలైన వాహనాలను రోడ్లపైకి అనుమతించరు. లేదా ఇలాంటి వాహనాలను రిజిస్ట్రేషన్ కూడా చేయవద్దని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వాహనాలకు ఫిట్ నెస్ పరీక్షలు ఫిట్ నెస్ పరీక్షల్లో పాసైన వాహనాలు గ్రీన్ ట్యాక్స్ చెల్లిస్తే మరో మూడు నుంచి 5 ఏళ్ల పాటు పనిచేసేందుకు అనుమతిస్తారు. అయితే 15 ఏళ్ల దాటిన ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్ చేయనున్నారు. ఇలాంటి వాహనాలను ప్రభుత్వ శాఖల్లో 10 వేలు ఉన్నాయి. దిల్లీలో మాత్రమే ప్రస్తుతం 15 ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాలు ప్రతిపాదించిన విధానాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ లో 20 లక్షల వాహనాలు తెలంగాణలో 15 ఏళ్లు దాటిన వాహనాలు 30 లక్షలకు పైగా ఉన్నాయి. అయితే గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలోనే ఈ వాహనాలు 20 లక్షలున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో 17 లక్షల ద్విచక్రవాహనాలు, 3.5 లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20 వేల ఆటోరిక్షాలున్నాయి. స్క్రాప్ చేయాల్సిన లిస్ట్ లో 1000 ఆర్టీసీ బస్సులు 15 ఏళ్లు దాటిన వాహనాల జాబితాలో వెయ్యి ఆర్టీసీ బస్సులున్నాయి. పలు విద్యా సంస్థల బస్సులు 2 వేలు 15 ఏళ్లు దాటినట్టుగా అధికారులు గుర్తించారు. పాత వాహనాలను స్క్రాప్ చేసిన యజమానులకు మోటార్ వాహనాల పన్నుపై 10 నుంచి 15 శాతం వరకు రాయితీని ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల మంత్రిత్వ శాఖ నివేదిక మేరకు 15 ఏళ్లు దాటిన వాహనాలతో వెయ్యి రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. 2022లో ఈ వాహనాలతో 1,306 ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో 418 మంది చనిపోయారు. ముఖ్యంగా 15 ఏళ్లు పైబడిన వాహనాలు తరచుగా పాడైపోతున్నాయని రోడ్డు భద్రతా నిపుణులు చెబుతున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ అలర్ట్

తెలంగాణలో రాబోయే ఈ జిల్లాల్లో 3 రోజులు వర్షాలు,

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణలో గురువారం నుంచి రాబోయే 3 రోజులు (ఈ నెల 24 వరకూ) తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ నెల 21న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. ఈ నెల 22న ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే, ఈ నెల 23న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సూర్యాపేట, కొత్తగూడెం, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.



ప్రస్తుతం నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైందని.. ఈ సమయంలోనూ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**ఏపీలోనూ..** మరోవైపు, ఏపీలోనూ పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం కూడా 17 జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అటు, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూ.గో, ప.గో, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కన్నులపండువగా వేడుకలు



- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలుగు జాతి గొప్పదనాన్ని, తెలుగు సాహితీ సౌరభాన్ని ప్రజలందరికీ అందించిన మహాకవి, పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బోయి భీమన్న 113వ జయంతి ఉత్సవం జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం అయింది. అనంతరం ప్రముఖ చిత్రకారులు, భాషా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు మల్లికార్జున రావు అందించిన కావ్య చిత్రపటాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం బోయి భీమన్న సతీమణి, సుప్రసిద్ధ కవయిత్రి హైమావతిని శాలువాతో సత్కరించారు. బోయి భీమన్న పురస్కార గ్రహీత– 2024 మొవ్వ వృషాద్రిపతిని శాలువాతో సత్కరించి, రూ. 2 లక్షలు నగదు పురస్కారాన్ని మంత్రి కందుల దుర్గేష్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సాహిత్యాన్ని వేదికగా చేసుకుని కుల నిర్మూలనని చీల్చి చెండాడిన వ్యక్తి కీర్తిశేషులు బోయి భీమన్న అన్నారు. గంగిగోవు పాలు గరిటెడు అయిన చాలు అన్నట్లుగా ఒక చక్కటి సాహిత్య కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రాన్ని కళా సాంస్కృతిక వైభవాన్ని సుసంపన్నం చేసిన లబ్ద ప్రతిష్టులను స్మరించుకోవడం, సజీవంగా ఉన్న వారిని గౌరవించుకోవడం మన కర్తవ్యమన్నారు.

## రాష్ట్రంలో 384 కి.మీ. 7 ఎన్‌హెచ్‌ల అభివృద్ధికి

# రూ.6585 కోట్లు మంజూరు



- గుంతలు లేని రహదారుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతాం
- పిపిపి విదానం అద్యయనానికై గురజాత్ వెళుతున్న అదికారుల బృందం
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో 384 కి.మి. మేర ఏడు జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.6,585 కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌళిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి.జనార్ధన రెడ్డి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ద చూపుతూ కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరపడం వల్లనే ఇంత పెద్ద మొత్తంలో రాష్ట్రానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందుకు దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి, కేంద్ర రోడ్డు రవాణా , జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ ఘడ్గరీకి , ఏపీ సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భారత మాల కార్యక్రమం క్రింద గతంలో రాష్ట్రానికి మంజూరు చేసిన ఈ ఏడు ప్రాజెక్టులు పలు కారణాల వల్ల ఆగిపోయాయన్నారు. అయితే వీటిని మళ్లీ పునరుద్దరించి సంబందిత నిధులు రాష్ట్రానికి మంజూరు చేయించాలనే లక్ష్యంతో తాను స్వయంగా డిల్లీ వెళ్లి నితిన్ ఘడ్గరీతో మాట్లాడినట్లు చెప్పారు. ఫలితంగా స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ ఆ ఏడు ప్రాజెక్టులను భారత మాల పథకం నుంచి తొలగించి నేషనల్ హైవేస్ ఆర్డినరీ ప్రొగ్రామ్ లో చేర్చి ఆమోదం తెలిపారన్నారు. రాష్ట్రానికి మంజూరు చేసిన ఆ ఏడు ప్రాజెక్టుల వివరాలను చెప్పారు.

కొండమూడు నుంచి పేరిచర్ల వరకు 49.9 కి.మీ మేర జాతీయ రహదారి, సంగమేశ్వరం నుంచి నల్లకాలువ మరియు వెలుగోడు నంద్యాల జిల్లా వరకు 62.5 కి.మీ జాతీయ రహదారి, నంద్యాల నుంచి కర్నూలు / కడప బోర్డర్ సెక్షన్ వరకు 62 కి.మీ జాతీయ రహదారి, వేంపల్లి నుంచి చాగలమర్రి సెక్షన్ వరకు 78.95 కి.మీ జాతీయ రహదారి,గోరంట్ల నుంచి హిందుపూర్ సెక్షన్ వరకు 33.58 కి.మీ జాతీయ రహదారి, ముద్దనూరు నుంచి బి. కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కి.మీ జాతీయ రహదారి, పెందుర్తి నుంచి బవ్వరా సెక్షన్ వరకు 40.55 కి.మీ. జాతీయ రహదారి ఉన్నాయన్నారు. అదే విధంగా ప్రతి ఏడాది సిఆర్ఐఎఫ్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.350 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆ నిధులను రూ.500 కోట్లకు పెంచమని కోరడంతో కేంద్రం సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రానికి రూ.500 కోట్లు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖకు చెందిన 31 రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయమని కోరుతూ కేంద్రానికి చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

**గుంతలు లేని రహదారుల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం...**

గత ప్రభుత్వం రహదారుల నిర్వహణపై అశ్రద్ద చూపడం వల్ల రాష్ట్రంలో పలు రహదారులు అద్వానంగా మారాయని, వాటిని ఇప్పుడు పునరుద్దరించాలంటే అధిక మొత్తంలో రెండు రెట్లు మేర ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రహదారులపై గుంతలను పూడ్చే చర్యలు గత ప్రభుత్వం చేపట్టలేదని వాటిని పూడ్చడానికి ప్రస్తుతం తమ ప్రభుత్వం రూ.290 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో వర్షాకాలం తదుపరి నవంబరు నుండి రహదారుల గుంతలు అన్నీ పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టి గుంతలు లేని రహదారుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతామన్నారు. అలాగే వరదల వల్ల చాలా రహదారులు దెబ్బతిన్నాయని, వాటి పునరుద్దరణకు రూ.186 కోట్ల మంజూరు చేస్తూ త్వరలో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**పిపిపి విదానం అధ్యయనానికి గురజాత్ వెళుతున్న అధికారుల బృందం...**

గజరాత్, అస్సామ్ తో పాటు పలు రాష్ట్రాల్లో రహదారుల నిర్వహణకు పిపిపి విదానాన్ని విజయవంతంగా అమలు చేస్తామన్నారు . ఆ విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా అమలు పర్చాలనే లక్ష్యంతో ఈ నెల 23 , 24 తేదీల్లో తమతో పాటు అధికారుల బృందం గుజరాత్ వెళుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ బృందం ఒక నివేదికను రూపొందించి సీఎంకి త్వరలోనే సమర్పించనున్నట్లు తెలిపారు.

# నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

- హైడ్రాతోపాటు కీలక అంశాలపై నిర్ణయం
- కొత్త ఆర్వోఆర్ చట్టానికి ఆమోదం,
- కొత్తగా 200 గ్రామ పంచాయతీల ఏర్పాటు పైనా చర్చకు చాన్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు మంత్రివర్గ సమావేశం జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో జరగనున్న ఈ సమావేశంలో వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయడం, పంటల బీమా, రైతు భరోసా, హైడ్రాకు చట్టబద్ధత కల్పించే ఆర్డినెన్స్? జారీకి ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు వివిధ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. అలాగే పంట నష్టం సాయం, కొత్త ఆర్వోఆర్ చట్టానికి ఆమోదం, కొత్తగా 200 గ్రామ పంచాయతీల ఏర్పాటు కేబినెట్ ఆమోదం తెలపనున్నట్లు సమాచారం.

**కేంద్ర సాయంపై తీర్మానం...** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా వరద తాకిడికి ప్రజలు భారీగా నష్టపోయారు. రూ.10 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ మేరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి నష్టాన్ని పరిశీలించింది. దీనిపై కేంద్రం నుంచి ఉదారంగా సాయం చేయాలని క్యాబినెట్ తీర్మానం చేయనుంది. పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారీలో పారదర్శకత పెంచేందుకు ప్రస్తుత విద్యార్హతలను సవరించే ప్రతిపాదనపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. రేషన్ కార్డులతో ఇబ్బంది లేకుండా సాధారణ ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవల జారీకి ఆమోదం తెలిపినట్లు తెలిసింది. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో కుల గణనను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఈ కుల గణన నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు కుల గణనకు సంబంధించిన సర్వే మార్గదర్శకాలకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించనుంది.తెలంగాణలో రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. అయితే రూ.2 లక్షలకు పైగా రుణాలు ఇంకా మాఫీ కాలేదు. దీంతో దశలవారీగా రుణమాఫీ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. దీనికి కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. రైతుబంధు బదులు పంట పెట్టుబడుల కోసం రైతు భరోసాను ప్రవేశపెడతారు. అమలు, పరిమితులపై జిల్లాల వారీగా అభిప్రాయాల సేకరణ చేపట్టనున్నారు. ప్రస్తుతం వానాకాలం పంటలు చివరి దశలో ఉన్నందున ఈ పథకాన్ని వెంటనే అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ మేరకు పంటలు వేసిన వారికే సాయం చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే స్పష్టం చేశారు. దీనిపై మంత్రివర్గం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలోనూ అమలు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. **హైడ్రాకు చట్టబద్ధత...** చెరువులు, నాలాల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రా ఇప్పటివరకు 99 జీవో ద్వారా కొనసాగుతోంది. ఈ సంస్థ ఎఫ్?టీఎల్?లో ఉన్న ఆక్రమణలను తొలగిస్తుంటే కొందరు అడ్డుకుని హైడ్రాకు కూల్చివేతల అధికారం లేదంటూ హైకోర్టును ఆశ్రయిస్తున్నారు.

## నందిగం సురేష్‌ను

# వెంటాడుతున్న గతం



- రాజధాని అమరావతిలో విధ్వంసాలు
- మూడు రాజధానుల ముసుగులో ఆరాచకాలు
- బహుజన పరిరక్షణ సమితి పేరుతో ఆగడాలు, దందాలు
- టిడిపి కార్యాలయంపై దాడి కేసులో రిమాండ్‌లో ఉన్న సురేష్
- వెలగపూడి వృద్ధురాలి హత్య కేసులో పిటి వారెంట్‌కు పిటిషన్ దాఖలు
- బోట్లతో ప్రకాశం బ్యారేజ్ కూల్చివేతకు యత్నం కుట్ర కేసులో పిటిషన్ దాఖలయ్యే అవకాశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధ: వైకాపా నేత బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ ను గతం వెంటాడుతుంది. అమరావతి రాజధాని ప్రాంతంలో గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసం, ఆరాచకాలు, దందాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. రాజధాని అమరావతి విచ్ఛిన్నమే లక్ష్యంగా ఐదేళ్లు వైకాపా ప్రభుత్వం వ్యవహరించింది. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం మాజీ ఎంపి నందిగం సురేష్ నివాసం నుండే వ్యూహాత్మకంగా రాజధాని విధ్వంసానికి అడుగులు పడ్డాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. బహుజన పరిరక్షణ సమితి పేరుతో అమరావతి ఏకైక రాజధానికి వ్యతిరేకంగా రాజధానుల ముఠా సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించారు. బిజెపి నేత మంత్రి సత్యకుమార్ అప్పట్లో రాజధాని అమరావతి రైతులకు మద్దతు తెలిపేందుకు వచ్చారు. మూడు రాజధానుల శిబిరం వద్ద మంత్రి సత్యకుమార్ కాన్వాయిపై దాడి జరిగింది. సత్యకుమార్ సిబ్బందిపై విచాక్షణ రహితంగా మూడు రాజధానుల ముఠా సభ్యులు దాడి చేసి పరుగులు పెట్టించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ ఘటనపై చర్యలు లేకపోవటం గమనార్హం.మంగళగిరి , తాడేపల్లి ప్రాంతాల నుండి మూడు రాజధానుల శిబిరం కు జనాన్ని తరలించి పెయిడ్ ఉద్యమం జరిపించారు. అమరావతి మద్దతుదారుపై కేసులు పెట్టించారు. దాడులు చేయించారు. బయట ప్రాంతం నుండి దళితులను తీసుకువచ్చి రాజధానికి వ్యతిరేకంగా పెయిడ్ ఉద్యమం చేయించటంపై స్ధానిక రాజధాని గ్రామాల దళితులు తీవ్ర ఆగ్రహం వ్యక్త చేశారు. 25.10.2020 న మంగళగిరి నుండి ఆటోలలో వస్తున్న మూడు రాజధానుల పెయిడ్ ఉద్యమకారులను మంగళగిరి కృష్ణాయపాలెం దళితులు అడ్డుకున్నారు. ఆ ఘటనలో మాజీ ప్రజాపత్రినిది పిఏ క్రియాశీలకంగా వ్యవహరించి మూడు రాజధానుల ముఠాతో గోడవలు సృష్టించి తీవ్ర ఉద్రిక్తత పరిస్దితులను కల్పించారు. బలవంతంగా మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఈపూరి రవి తో ఫిర్యాదు చేయించారు. 26.10.2020న అప్రమత్తమైన రవి నాకు కేసు అవసరం లేదని అప్పటి మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ దుర్గా ప్రసాద్, మంగళగిరి రూరల్ సిఐ పంతగాని శేషాగిరిరావుకు టిడిపి, దళిత నాయకులతో కలసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు వెనక్కి తీసుకుంటున్నట్లు లేఖ అందచేశారు. పరిగణనలోకి తీసుకొని పోలీస్ అధికారులు కృష్ణాయపాలెం కు చెందిన 11మందిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి, అప్పటికపుడే 7గురిని ఆరెస్ట్ చేసి జైలుకు పంపారు. అప్పట్లో రాష్ట్రంలోనే ఈ కేసు సంచలనం కలిగించింది. ఈనెల 5వ తేదిన టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆరెస్ట్ చేయగా రిమాండ్ లో ఉన్న నందిగం సురేష్ ను , గురువారం మంగళగిరి కోర్టుకు వాయిదా నిమిత్తం గుంటూరు జైలు నుండి తీసుకువచ్చారు. మరో 14 రోజుల రిమాండ్ విధించగా గుంటూరు జైలుకు తరలించారు. 2020లో జరిగిన వృద్దురాలి హత్యకేసులో నిందితుడైన నందిగం సురేష్ పై పిటి వారెంట్ పిటిషన్ ను గురువారం మంగళగిరి కోర్టులో తుళ్లురు పోలీసులు దాఖలు చేశారు. 2020 డిసెంబర్ 28వ తేదిన తుళ్లురు మండలం వెలగపూడి లో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో గాయపడిన వృద్దురాలు మెండెం మరియమ్మ మృతి చెందింది. మృతురాలి కొడుకు నందిగం సురేష్ వారి అనుచరులపై ఫిర్యాదు చేయగా, హత్య కేసు 390 / 2020 నమోదు అయింది. పడవలతో ప్రకాశం బ్యారేజ్ కూల్చివేతకు యత్నం కుట్ర కేసులో కూడా పిటిషన్ వేసే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారంగా తెలుస్తుంది.

**అడుగడుగున ప్రభుత్వ ఆస్థి దోపిడీ** అమరావతి రాజధాని ప్రాంతంలో వైకాపా పాలనలో అంతే లేని విధంగా ప్రభుత్వ ప్రజల ఆస్థి దోపిడికి గురైయింది. వందల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టారు దోచుకున్నారు. సీడ్ యాక్సెస్, రాజధాని అభివృద్ధి పరిచన రోడ్లను ప్రొక్లైనర్లతో అడ్డంగా త్రవ్వి గ్రావెల్ ను రాత్రి రాత్రే లారీలు, ట్రాక్టర్లతో తరలించి అమ్ముకున్నారు. రాజధాని నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థ లకు చెందిన ఇనుము, ఇసుక, భారీ పనిముట్లును దోచుకున్నారు. తుళ్లురు, తాడికొండ, తాడేపల్లి, మంగళగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో మొక్కుబడి గా రాజధాని అమరావతి ఆస్తుల చోరీ కేసులు నమోదు అయ్యాయి. అమరావతి రాజధాని రైతులు దొంగలను పట్టించిన పోలీసులు నిందితులను వదలివేశారనే ఆరోపణలు అప్పట్లో బలంగా వినిపించాయి.

AU SMALL FINANCE BANK
Registered Office : 19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
www.aubank.in

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **25 Sep 2024 between 11:00 AM - 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://gold.samil.in)**

**ACHAMPET** - 24660000197965 24660001128410 24660001160508 | **ARMOOR** - 23660002134553 23660002189298 23660002205050 23660002221549 23660002272292 23660002293992 23660002317079 24660000303558 24660000341575 | **BANSWADA** - 23660001864085 23660002254176 23660002305012 23660002317479 23660002317679 24660000375131 24660000375411 24660001057663 | **BHUPALPALLY** - 23660002255194 23660002257421 23660002315763 24660000378425 | **BODHAN** - 23660002307648 23660002350025 | **GAJWEL** - 23660002203343 23660002288982 23660002304613 | **HANAMKONDA - WARANGAL** - 23660002197123 23660002198591 23660002237549 23660002244515 24660000422214 24660001226895 | **HUSNABAD** - 23660002324735 23660002357263 24660000557679 | **HUZURABAD** - 23660002202175 23660002210210 23660002216329 23660002223415 23660002252650 23660002258279 23660002274328 23660002329776 23660002330003 24660000176265 | **HYDERABAD- BANJARA HILLS** - 23660002273080 24660001112190 | **HYDERABAD- KUKATPALLY** - 24660001182896 | **JAGTIAL** - 23660002203863 23660002243277 23660002255334 23660002255414 23660002263969 24660000304056 24660000999076 24660001133330 24660001196300 | **JANGAON** - 23660002199879 23660002231750 23660002245593 23660002272252 23660002294380 23660002324055 24660000972967 | **KAMAREDDY** - 23660002229414 | **KHAMMAM** - 23660002286035 | **KODAD** - 23660002216609 | **KONDAMALLEPALLI** - 23660002203273 23660002241721 | **KORUTLA** - 23660002361834 23660002387645 | **KOTHAGUDEM** - 23660002197693 23660002215631 23660002221229 23660002225572 23660002250563 23660002272432 23660002319165 23660002320373 | **MADHIRA** - 23660002256563 23660002311610 | **MAHABUBABAD** - 23660002191953 23660002197483 23660002218095 23660002231970 23660002236471 23660002249796 23660002251092 23660002270145 23660002297814 23660002308896 24660000352724 24660001041283 | **MANTHANI** - 23660002246712 23660002248988 23660002260214 | **MANUGURU** - 23660002210480 | **MEDAK** - 23660002329076 | **MEHBOOBNAGAR** - 23660002326342 | **MIRIYALGUDA** - 23660001837627 23660002215091 23660002258019 23660002277373 23660002299511 23660002316181 | **NALGONDA** - 23660002230522 | **NARAYANAPET** - 23660002289370 23660002297074 | **NARAYANKHED** - 23660002199749 23660002209033 24660001039587 | **NARSAMPET** - 23660002200319 23660002214763 23660002215101 23660002226800 23660002266783 23660002279319 23660002283741 23660002292913 23660002299401 23660002330323 24660000236934 | **NIZAMABAD** - 23660002217987 23660002299891 23660002302117 23660002318047 | **PARKAL** - 23660002218555 23660002221129 23660002224433 23660002224883 23660002237369 23660002262991 23660002264477 23660002268960 23660002285767 23660002313816 23660002314024 23660002326752 24660000081034 | **PEDDAPALLE** - 23660002198021 23660002198191 23660002198511 23660002207616 23660002257941 23660002269078 23660002329836 24660000158550 24660000287616 | **SANGAREDDY** - 23660002271103 | **SATHUPALLI** - 23660002238447 24660000304796 | **SHADNAGAR** - 23660002329656 24660001011720 | **SIDDIPET** - 23660002294890 23660002299091 | **SURYAPET** - 23660001829873 23660002204222 24660000091644 24660001218701 | **THORRUR** - 23660002300821 | **VANASTHALIPURAM** - 23660002273790 24660000271246 24660001079771 24660001252625 | **VEMULAWADA** - 23660001289097 23660001421150 23660002192562 23660002200929 23660002234564 23660002241841 23660002276044 23660002296236 23660002296906 23660002297524 23660002314004 23660002323977 23660002352532 24660000349281 24660001009704 | **VIKARABAD** - 23660002286725 | **WARANGAL - HANAMKONDA** - 23660002287683 | **YADADRI-BHONGIR** - 24660001160848 | **ZAHEERABAD** - 23660002203123 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited

## ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా

# స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక



- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎపి అభివృద్ధే లక్ష్యం
- ఈ నెల 21 నుండి ప్రజల నుండి సూచనలు,సలహాలు,అభిప్రాయాల సేకరణ
- అక్టోబరు 5వరకు మండల,మున్సిపల్,గ్రామస్థాయి అవగాహనా సదస్సులు
- అక్టోబరు 5వరకు పాఠశాలల, కళాశాలల విద్యారినీ విద్యార్థులకు పోటీలు
- సెప్టెంబరు 30 నాటికి మండల ప్రణాళికలు ఖరారు కావాలి
- జిల్లా ప్రాధాన్య అంశాలు ఆధారంగా అక్టోబర్ 15లోగా జిల్లా ప్రణాళికలు
- నవంబరు 1న స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక ఆవిష్కరణ
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047లో భాగంగా అభివద్ధి చెందిన ఏపీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించి నవంబరు 1న ఆవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరుబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలక్టర్లు, వివిధ శాఖాధిపతులు, కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాదికి 15శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ ప్రణాళికను రూపొందిస్తున్నట్టు తెలిపారు. 2047 నాటికి ఏపీని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిద్దడంతో పాటు 43 వేల డాలర్లకు పైగా తలసరి ఆదాయంతో కూడిన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గల రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నట్టు సిఎస్ పేర్కొన్నారు. ఎపి 974 కి.మీల పొడవుగల సుముద్రతీర ప్రాంతాన్ని కలిగి ఉందని ప్రస్తుతం ఉన్న పోర్టులతో పాటు కొత్తగా మూలపేట, గంగవరం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులు అందుబాటులోకి రానున్నాయని సిఎస్ చెప్పారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు కూడా తీరప్రాంత జిల్లాల్లో ఏర్పాటవుతున్నాయని ఎగుమతి, దిగుమతులకు అవకాశాలు కలుగనున్నాయని చెప్పారు. వ్యవసాయంతో పాటు ఆక్వా రంగం కూడా అభివృద్ధి చెందుతోందన్నారు. బ్లూ ఓషన్ ఎకానమీని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఐదేళ్ళ కాలానికి జిల్లా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యాలైన జీరో పేదరికం, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు వంటి గ్రోత్ ఇంజన్ల వంటి జిల్లాలో ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలను డెవలప్ చేయబోతున్నారు. ఉదాహరణకు అరకు కాఫీ వంటి ప్రాముఖ్యం కలిగిన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు. జిల్లా ప్రణాళికను ఆధారంగా చేసుకుని మండల స్థాయిలో ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని చెప్పారు. ముఖ్యంగా గ్లోబల్ హైవేల్యూ అగ్రీ అండ్ ప్రోసెసింగ్ పవర్ హౌస్, పరిశ్రమ ఆధారిత నైపుణ్య పెంపుదల విద్య, తూర్పుతీరంలో లాజిస్టిక్స్ కేంద్రంగా ఎదగడం, పారిశ్రామిక పునరుత్పాదకాలకు కేంద్రంగా ఎపిని తీర్చిదిద్దడం వంటి అంశాలతో స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించనున్నట్టు నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు. అత్యున్నత నాణ్యత, నెక్స్ట్ జనరేషన్ సర్వీసెస్ హబ్ గా, ప్రధాన పర్యాటక కేంద్రంగాను, వృద్ధి కేంద్రాలుగా మహా నగరాలు, సాంకేతికతతో కూడిన అందుబాటులో ఉండే వైద్యం, గౌరవ ప్రదమైన సురక్షిత, ఉత్పాదక జీవితం, వాతావరణం, మొదట ప్రాధాన్యతగా అభివృద్ధి విధానం, సుస్థిర ప్రభుత్వం, డిజిటల్ సుపరిపాలన, స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక విధానంతో కూడిన రాష్ట్రాన్ని తీర్చిదిద్దామె లక్ష్యం అన్నారు. అలాగే ఈ విజన్ డాక్యుమెంట్ ను రూపొందించేందుకు ప్రజల నుండి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతుందన్నారు.

స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలు వివిధ స్టేక్ హోల్డర్ల నుండి సూచనలు, సలహాలు, అభిప్రాయాలు, స్పందనను తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ తో కూడిన ముసాయిదా డాక్యుమెంట్ ను 21 నుండి అక్టోబరు 5వరకు ఐటి విభాగం ద్వారా ప్రభుత్వ వెబ్ సైట్ లో ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. అక్టోబరు 5లోపు వివిధ వర్గాల నుండి అనగా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్లు, ఇండస్ట్రియల్ చాంబర్ అసోసియేషన్లు, రైతులు సంఘాలు, ఆక్వా సంఘాలు తదితరుల నుండి ఫీడ్ బ్యాక్ ను తీసుకుంటామన్నారు. ఈనెల 21 నుండి అక్టోబరు 5లోగా స్వర్ణాంధ్ర ఏ 2047పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మండల, మున్సిపల్, గ్రామ పంచాయితీ స్థాయిల్లో అవగాహనా సదస్సులను నిర్వహిస్తామని వెల్లడించారు. జిల్లా కలక్టర్ల స్థాయిలో రైతులు, ప్రముఖ వ్యక్తులు, వివిధ చాంబర్ల,ఇతర సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాన్నారు. జిల్లా స్థాయిలో ఎంపి, ఎంఎల్ఏ, ఎంఎల్సి తదితర ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలక్టర్లను సిఎస్ ఆదేశించారు.

స్వర్ణాంధ్ర ఏ 2047పై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 21 నుండి అక్టోబరు 5 మధ్య వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు.స్వర్ణాంధ్ర ఏ 2047లో భాగంగా ఈనెల 30 నాటికి మండల ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. అక్టోబరు 16–20 మధ్య స్వర్ణాంధ్ర ఏ 2047 ముసాయిదా ప్రణాళికను నీతి ఆయోగ్ ఖరారు చేశాక అక్టోబరు చివరి వారంలో సీఎంకి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చెప్పి వారిచ్చే సూచనలు, సలహాలను తీసుకున్నాక అక్టోబరు 28న స్వర్ణాంధ్ర ఏ 2047 డాక్యుమెంట్ ను ఖరారు చేసి నవంబరు 1న స్వర్ణాంధ్ర ఏ 2047ను లాంచనంగా ఆవిష్కరిస్తాం అన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామ వార్డు సచివాలయాలు, పిఆర్ అండ్ ఆర్డి,ఎంఏయుడి, పోలీస్, రెవెన్యూ, విద్యా శాఖల పరిధిలోని వారి మొబైల్ ఫోన్లకు వాట్స్ ప్ సందేశాలు పంపాలని సిఎస్ ఆదేశించారు. రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళిక ఉద్దేశాలను వివరించారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యాశాఖ, ఐటి శాఖ కార్యదర్శి సౌరవ గౌర్ స్వర్ణాంధ్ర ఏ 2047 కు ఆయా శాఖల పరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. పలువురు జిల్లా కలక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు.



వారి జిల్లాల్లో ప్రాధాన్యత కలిగిన అంశాల ఆధారంగా ఐదేళ్ళ జిల్లా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఇంకా ఈ సమావేశంలో ఎంఎయుడి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, గ్రామ వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ హరినారాయణ, పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ కృష్ణ తేజ, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, ఆ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రణాళికా శాఖ జెఎస్. అనంత శంకర్ తదితర అధికారులు, వర్చువల్ గా వివిధ శాఖల కార్యదర్శులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# వంద రోజుల పాలనపై మంత్రి గొట్టిపాటి సమీక్ష



అమరావతి: వంద రోజుల పాలనపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ శాఖలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన కార్యక్రమాలు వాటి అమలుపై ఆరా తీశారు. ప్రత్యేకించి కొత్త వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వడంపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. మొత్తం 40 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా అధికారులు పని చేయాలి సూచించారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు అయిన నుంచి ఇప్పటి వరకు సుమారు 12 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చినట్లు అధికారులు మంత్రికి వివరించారు. అత్యధికంగా ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 5 వేలకు పైగా వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీ–సేవా, అధికారుల చుట్టూ తిరగకుండా 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి కనెక్షన్ బుక్ చేసుకునే విధానాన్ని తీసుకుని రావడంతో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని అధికారులు తెలిపారు. టోల్ ఫ్రీ విధానం ద్వారా జవాబుదారీతనం పెరిగిందని వివరించారు. పీపీపీ పద్ధతిలో విద్యుత్ వాహనాలకు చార్జింగ్ స్టేషన్లు నిర్మించేందుకు ఇప్పటికే టెండర్లు ఖరారు చేసినట్లు చెప్పారు. మరో వైపు ఆర్డీఎస్ఎస్ ప్రాజెక్ట్ పనులు అమలుపై మంత్రి ఆరా తీశారు. అంతేగాకుండా మినీ, మెగా సోలార్ పార్కుల ఏర్పాటు పనులు గురించి అడిగి తెలుసుకున్నారు.

# పర్ఫెక్ట్ లీడర్లతో 'టీపీసీసీ' టీమ్!

● డీసీసీ అధ్యక్షుల భర్తీపైనా కసరత్తు ● ఆదిలాబాద్ పై స్పెషల్ ఫోకస్ ● పెరిగిన పదవిని ఆశిస్తున్న నాయకులు ● రాష్ట్ర, జాతీయ నేతల ద్వారా ఒత్తుళ్లు ● కష్టపడుతున్న లీడర్లకు మాత్రమే పదవులు

**ఫిరోజ్ ఖాన్**
**9640466464**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా బి.మహేశ్ కుమార్ గౌడ్ ను ఏఐసీసీ నియమించింది. కొన్ని రోజుల క్రితం బాధ్యతలు సైతం స్వీకరించారు. ఇప్పుడు రాష్ట్ర, జిల్లా కార్యవర్గాలపై ఆయన దృష్టి సారించినట్లు తెలిసింది. దీంతో పదవిని ఆశిస్తున్న నాయకులు రాష్ట్ర, జాతీయ నేతల ద్వారా ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్, ఢిల్లీకి వెళ్లి తమకు తెలిసిన నాయకుల ద్వారా ఫోన్లు చేయిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అయితే పార్టీ విజయం కోసం కృషి చేసిన, ప్రస్తుతం పార్టీ కోసం కష్టపడుతున్న లీడర్లకు మాత్రమే పదవులు ఇవ్వాలని మహేష్ కుమార్ గౌడ్ భావిస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు.. సామాజిక సమీకరణాలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీంతో డీసీసీ అధ్యక్షుడి పోస్ట్ ఉంటే.. తమ అనుచరులకు న్యాయం చేయవచ్చని చాలా మంది లీడర్లు భావిస్తున్నారు. పార్టీలోనూ తమదైన ముద్ర వేయొచ్చని ఆశపడుతున్నారు. దీంతో తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అయితే సామాజిక సమతూకం ఉండేలా కార్యవర్గాలను ఎంపిక చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా పలు జిల్లాలకు కొత్త వారికి డీసీసీ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. అంతేకాకుండా ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు, ఇన్ చార్జి మంత్రుల అభిప్రాయాలను టీపీసీసీ సేకరిస్తున్నట్లు సమాచారం. ముందుగా రాష్ట్ర కార్యవర్గం.. డీసీసీల నియామకానికి ముందు పూర్తిస్థాయిలో రాష్ట్ర కార్యవర్గాన్ని పూర్తి చేయాలని టీపీసీసీ చీఫ్ భావిస్తున్నట్లు తెలిసింది. అయితే జంబు టీమ్ ఏర్పాటు చేయాలా? పరిమిత సంఖ్యలోనే పోస్టులు క్రియేట్ చేయాలా? అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోనట్లు సమాచారం. అయితే పీసీసీ చీఫ్ పోస్ట్ కోసం పోటీ పడిన వారికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అంతేకాకుండా సీనియర్ ఉపాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శుల పోస్టులు భర్తీ చేసే అవకాశముంది. అంతేకాకుండా తెలంగాణ మహిళా కాంగ్రెస్ చీఫ్ పోస్టును కూడా ఒకరిని ఎంపిక చేసే ఛాన్స్ ఉన్నది. ఆదిలాబాద్ పై స్పెషల్ ఫోకస్ నిజామాబాద్ జిల్లాకు చెందిన డి. శ్రీనివాస్ గతంలో పీసీసీ అధ్యక్షుడిగా పని చేయగా.. ఆ జిల్లాకు చెందిన నాయకుడైన మహేష్ కుమార్ గౌడ్ కు ఈ సారి పదవి దక్కింది. దీంతో పక్కనే ఉన్న ఆదిలాబాద్ జిల్లాపై ఆయన స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు ప్రచారం జరుగుతున్నది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో డీసీసీ అధ్యక్షుడు గా ఉన్న సాజిద్ ఖాన్ పార్టీకి రాజీనామా చేయడంతో అప్పటి నుంచి ఆ పోస్టు ఖాళీగా ఉన్నది. పలువురు ఈ పోస్టు కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినా.. రాష్ట్ర నాయకత్వం ఆ పోస్టులను భర్తీ చేయలేదు. అయితే ఇప్పుడు మహేష్ కుమార్ గౌడ్ డీసీసీల భర్తీపై దృష్టి సారించడం తో ఆదిలాబాద్ జిల్లాకు సైతం డీసీసీ అధ్యక్షుడిని నియమించనున్నారు. ఈ పోస్టు కోసం ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి తోపాటు బజార్ హాత్నూర్ జెడ్ పి టీ సీ మల్లెపూలా నరసయ్య తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇందులో శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మధ్యే ప్రధాన పోటీ ఉన్నట్లు సమాచారం. అయితే హెచ్1బీ వీసా స్కామ్ లో కంది శ్రీనివాస్ రెడ్డి పేరు బయటకు రావడంతో, రాహుల్ గాంధీ తో ఉన్న శ్రీనివాస్ రెడ్డి ఫోటో ను ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నారు. కంది శ్రీనివాస్ రెడ్డి వల్ల పార్టీ పరువు పోయినట్టు అయిందని పార్టీ వర్గాలు భావించి అధిష్టానం శ్రీకాంత్ రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నట్టు చర్చ జరుగుతున్నది. ఆయన పార్టీ పటిష్టత కోసం రెగ్యులర్ గా కార్యక్రమాలు చేస్తుండడాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఆయనకు ఆ పోస్టు అప్పగించేందుకు దాదాపుగా నిర్ణయించినట్లు గాంధీభవన్ వర్గాల్లో డిస్కషన్ నడుస్తున్నది. అయితే రాష్ట్ర కమిటీలు సర్వే చేసి అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే నియామకాలు ఉంటాయని అధిష్ఠానం స్పష్టం చేయడంతో పదవి ఎవరిని వరిస్తుందో అనే ఆసక్తి నెలకొన్నది.

# కోఠి మహిళా వర్సిటీ ఐలమ్మ పేరు స్వాగతనీయం

● రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోఠిలోని మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం,మనవరాలు శ్వేతకు మహిళా కమిషన్లో మెంబర్ ఇవ్వడం స్వాగతనీయం. ● దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ ● సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. ● ఈ వీరవణిత పేరు లేకుండా సాయిధ పోరాట చరిత్రే లేదు ● పోరాటంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగింది

**మన్నారం నాగరాజు**
**95508 44433**

నిజాం హయాంలోని భూస్వామిక శక్తులు, దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. తొలి భూపోరాటానికి నాంది పలికింది. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజ యం సాధించింది. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది. బెదిరింపులకు లొంగలేదు, దెబ్బలకు జడువలేదు. లాటీలు, తూటాలను లెక్క చేయలేదు. భూమి నాది, పంట నాది మధ్యలో నీ పెత్తనమేందని.... దొరల అరాచకాలపై మాటల తూటాలు పేల్చిన వీర వణిత. మహిళల్లో చైతన్యం రగిల్చి... కూలీలు, రైతుల్ని ఏకతాటిపైకి తెచ్చిన మహా యోదురాలు. ఇవాళ చాకలి ఐలమ్మ 127వ జయంతి. చాకలి ఐలమ్మ......ఓ చరిత్ర. దున్నేవాడిదే భూమని సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ నిప్పురవ్వ. ఈ వీరవణిత పేరు లేకుండా సాయిధ పోరాట చరిత్రే లేదు. ఎంతోమందిలో స్ఫూర్తి నింపి, చైతన్యాన్ని రగిలించింది. రైతులు, కూలీలను ఏకం చేసి ఉద్యమానికి ఊపిరూలూదింది. చాకలి ఐలమ్మది వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టాపురం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యను పెళ్లి చేసుకుంది. నలుగురు కొడుకులు, ఓ కూతురు. భూమినే నమ్ముకున్న ఐలమ్మ... పాలకుర్తిలో మల్లంపల్లి భూస్వామి కొండలరావు దగ్గర 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుంది. బహుజన కులానికి(రజక) చెందిన ఐలమ్మ... దొరల భూమిని సాగు చేయడం పట్వారీ శేషగిరిరావుకు నచ్చలేదు. దీంతో ఐలమ్మను వేధించసాగాడు. కుటుంబంతో వచ్చి తనపొలంలో కూలీ చేయాలని హుకూం జారీ చేశాడు. పాలకుర్తిలో అప్పటికే ఆంధ్ర మహాసభ ఏర్పడింది. నిజాం అరాచకాలు, దొరల అణచివేతలపై ఆంధ్ర మహాసభ ప్రశ్నిస్తోంది. ఇందులో సభ్యురాలైన ఐలమ్మ పట్వారీ తాటాకు చప్పుళ్లకు బెదరలేదు. విసినూర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి... అరాచకాలకు పెట్టింది పేరు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే అంతం చేసేవాడు. పట్వారీ శేషగిరిరావు ఐలమ్మ విషయాన్ని దేశ్ ముఖ్ కు చేరవేశాడు. విసినూర్ దేశ్ ముఖ్ ఆగడాలను ఆంధ్రమహాసభ అడ్డుకుంటూ వస్తోంది. ఐలమ్మ కూడా సభలో సభ్యురాలవడంతో.... కక్ష గట్టాడు. ఐలమ్మ కమ్యూనిస్టుల్లో చేరిందని దొంగ కేసులు పెట్టించాడు. ఐలమ్మ కొడుకులను అరెస్ట్ చేయించాడు. బెదిరింపులకు లొంగని ఐలమ్మ న్యాయ పోరాటం చేసిన దొరపై గెలిచింది. మొదటిసారి ఐలమ్మ నుంచి దొరకు సురుకు తగిలింది. సహించలేని విసినూర్ దొర... ఐలమ్మ పొలాన్ని తనపేర రాయించుకున్నాడు. అయితే దొరను గానీ, దొర గుండాలను గానీ తన పొలాన్ని టచ్ చేయనివ్వలేదు ఐలమ్మ. పొలంలోని వడ్లను తీసుకునేందుకు వచ్చిన దొరగుండాలను ఆంధ్రమహాసంఘం సభ్యులతో కలిసి తరిమికొట్టింది. ధాన్యాన్ని ఇంటికి చేర్చింది. ఐలమ్మ చేతిలో రెండోసారి దెబ్బతిన్న విసినూర్ దొర రామచంద్రారెడ్డి ఈసారి మరింత క్రూరమైన పథకంతో వచ్చాడు. ఐలమ్మ చేతిలో ఓటమిని తట్టుకోలేని దేశ్ ముఖ్%% రజాకార్లతో పాలకుర్తిలో దాడులు చేయించాడు. ఐలమ్మ ఇంటిని తగలబెట్టించాడు. రజకార్లు ధాన్యం ఎత్తుకెళ్లారు. కూతురిపై లైంగికదాడి చేశారు. అడ్డొచ్చినవారిని చంపేశారు. ఆర్థికంగా దెబ్బతీసినా, కుటుంబాన్ని కూల్చేసినా... ఐలమ్మ అడుగు ముందుకే పడింది. పోరాటంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగింది ఐలమ్మ. పట్వారీ శేషగిరిరావు ఇంటిని కూల్చేసింది. అక్కడే మక్కలు పండించింది. ఐలమ్మ తెగువ ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసింది. ఐలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని




ప్రజలకు పంచారు. 90 ఎకరాల దొర భూమిని ప్రజలకు పంచారు. ఐయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు 4 వేలమంది అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూపంపకం జరిగింది. 1985 సెప్టెంబర్ 10న చనిపోయింది ఐలమ్మ. చివరకు 1985 సెప్టెంబర్ 10న ఐలమ్మ అనారోగ్యంతో తుది శ్వాస విడిచింది. కాగా, పాలకుర్తిలో ఐలమ్మ స్మారక భవనాన్ని ప్రజలిచ్చిన విరాళంతో సీపీఎం పార్టీ నిర్మించగా, అది నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంది. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 2015 సెప్టెంబర్ 10న పాలకుర్తిలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్. మరియు తెలంగాణ పోరాట యోధులు.బంద్రు నర్సింలు .మల్లు స్వరాజ్యం. తమ్మినేని వీరభద్రం. విమలక్క.చాడ వెంకటరెడ్డి. పాశం యాదగిరి. మన్నారం నాగరాజు సినీ హీరో మాదాల రవి. బసవరాజ్ సారయ్య ఎమ్మెల్సీ. జానకి రాములు. పైళ్ళ ఆశయ్య. కవులు కళాకారులు రచయితలు కుల సంఘాలు మేధావులు రాజకీయ నాయకులు కలసి ఆవిష్కరించారు. దాంతోపాటు, హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సీపీఎం పార్టీకి చెందిన ఒక బిల్డింగ్కు ఐలమ్మ పేరు పెట్టి మంచి నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇంతటి మహా పోరాట యోధురాలికి అటు సమైక్యపాలనలో గానీ, ఇటు ప్రత్యేక రాష్ట్రంలోనూ ప్రభుత్వాల నుంచి గుర్తింపు దక్కలేదు. తెలంగాణ వచ్చిన ఏడేళ్లకు ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు, నేను ప్రాతినిధ్యం వహించే తెలంగాణ లోక్ సత్తా పార్టీ కారణంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మొన్న చాకలి ఐలమ్మ గుర్తుకు వచ్చింది. ఈ మరుసటి ఏడాది నుంచి ఐలమ్మ, వర్ధంతి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించింది. కానీ, కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోఠిలోని మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం, ఐలమ్మ మనవరాలు శ్వేతకు మహిళా కమిషన్లో మెంబర్ ఇవ్వడం స్వాగతనీయం. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని సూచనలు ఇస్తున్నం. వెళుతుందని ఆశిస్తున్న.

# ప్రయివేటు విద్యా సంస్థలకు కల్పతరువు జాతీయ నూతన విద్యా విధానం

● ప్రయివేటు విద్యా సంస్థలకు కల్పతరువు గా మారుతుంది ● ఇంటర్మీడియట్ ను తొలగించాలని తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ● ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల కలిపి నడపడం కష్టమవుతుంది ● తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రారంభించాలని గత మూడు సంవత్సరాల క్రితం ఉత్తర్వులు

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్**
**9290826988**

జాతీయ నూతన విద్యా విధానం ( 5o3o3o4o ) ప్రయివేటు విద్యా సంస్థలకు కల్పతరువు గా మారుతుంది.ఇంటర్మీడియట్ ను తొలగించాలని తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయం. ప్రయివేటు పాఠశాలలకు విశాలమైన గదులు ఉంటాయి.విశాలమైన స్థలం, క్రీడా ప్రాంగణం ఉంటుంది.10o2 పాఠశాల స్థాయిలో అమలు చేస్తే ప్రయివేటు పాఠశాలలకు ఎలాంటి ఇబ్బంది కలుగదు.ప్రభుత్వ పాఠశాలలు అద్దె ఇండ్లలో నడుస్తున్నవి.తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని అనేక ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల కలిపి నడపడం కష్టమవుతుంది.కాబట్టి ఉదయం ప్రాథమిక పాఠశాల మధ్యాహ్నం నుండి ఉన్నత పాఠశాల ను షిఫ్ట్ పద్దతిలో నడుపుతున్నారు.కొన్ని పాఠశాలలకు ప్రభుత్వ భవనాలు లేక ప్రయివేటు భవనాలు అద్దెకు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను నడుపుతున్నారు.క్రీడామైదానాలు లేకపోయిన సమీప ప్రాంతాల్లోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జిహెచ్ఎంసి) ఆధ్వర్యంలో నడిచే క్రీడా మైదానాలను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం వాడుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రారంభించాలని గత మూడు సంవత్సరాల క్రితం ఉత్తర్వులు జారీ చేస్తే తెలుగు మాధ్యమంలో, ఉర్దూ మాధ్యమంలో విద్యాబోధనను మూసివేసి ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే విద్యా బోధన మాత్రమే కొనసాగిస్తున్నారు.నూతన జాతీయ విద్యా విధానం 5o3o3o4 ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగించడం చాలా ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. నిరక్షరాస్యులైన వారిని అక్షరాస్యులుగా చేయడానికి, చిన్నప్పుడు ఆర్థిక పరిస్థితుల వలన ఇతరిత్ర కారణాలతో విద్యకు దూరం అయిన వారిని అక్షరాస్యులుగా చేయడానికి సమైక్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1982 లో సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రారంభించి దాని పేరు డాక్టర్.బి.ఆర్.సార్వత్రిక విశ్వవిద్యాలయం ( ఓపెన్ యూనివర్సిటీ) అని నామకరణం చేశారు. పదవతరగతి చదివిన వారు,21 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు డాక్టర్ బి.ఆర్.సార్వత్రిక విశ్వవిద్యాలయం లో డిగ్రీ ( బి.ఏ.,బి.కాం,బి.ఎస్సీ ) చేయడానికి అర్హులు అని చెప్పి ప్రతి సంవత్సరం సాధారణ రాత పరీక్ష నిర్వహించి ప్రవేశాలు (అడ్మిషన్లు ) కల్పించేవారు.అనేక వేలమంది విద్య పట్ల జిజ్ఞాస కలిగిన వారు డాక్టర్.బి.ఆర్.సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా పట్టభద్రులై ఉద్యోగాలలో పదోన్నతులు, ఉద్యోగాలు పొందగలిగారు.సమాజంలో తాము పట్టభద్రులమని తల ఎత్తుకొని గర్వంగా చెప్పగలిగారు. కేంద్ర ప్రభుత్వం 2020 లో తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం 5o3oo3 o4 విధానాన్ని ప్రవేశపెట్టారు.దీనిప్రకారం 10o2 చేసిన వారు మాత్రమే డిగ్రీ చేయడానికి అర్హులు అని మిగితా వారు కారని గతంలో 21 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు పెట్టే ప్రవేశ పరీక్షను రద్దు చేశారు. ఏ విశ్వవిద్యాలయం నుండైన లేదా డాక్టర్.బి.ఆర్. సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండైన డిగ్రీ ( బి.ఏ,బి.కాం,బి.ఎస్సీ,బి.బి.ఏ ) ఏది చేయాలన్నా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఇంటర్మీడియట్ తో తత్సమాన విద్యార్హతలు కలిగిన 10o2 పూర్తి చేసిన తరువాతనే డిగ్రీ చేయడానికి అర్హులు అనే నియమ, నిబంధనలు రూపొందించారు.గతంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించని వారు ఓరియంటల్ కళాశాలల్లో ప్రీ డిగ్రీ కోర్సు పి.డి.సి పూర్తి చేసిన వారు డాక్టర్.బి.ఆర్.సార్వత్రిక విశ్వవిద్యాలయం ( ఓపెన్ యూనివర్సిటీ) ద్వారా డిగ్రీ చేసేవారు.గత దశాబ్ద కాలంగా ఓరియంటల్ కళాశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయకపోవడం ఓరియంటల్ విద్యా సంస్థలలో ( పాఠశాలలు, కళాశాలలు) విద్యార్థులు తక్కువ ఉన్నారనే నెపంతో ఓరియంటల్ విద్యా సంస్థలకు దాదాపు మూసి వేశారు. ఉన్న కొద్ది మంది ఉపాధ్యాయులను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలల్లో కలిపి వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య కోసం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడానికి ఎన్నో విద్యా కమిషన్లు, విద్యా కమిటీలు వేస్తున్నారు.అసలు సమస్యలు తెలుసుకోకుండా పుండు ఒక దగ్గర ఉంటే మందు ఒక దగ్గర పెట్టినట్లు అనే సామెతను అక్షరాల నిజం చేస్తున్నారు. ఉపాధ్యాయ కళాశాలల్లో ఉపాధ్యాయులేరి ? ఉపాధ్యాయ కళాశాలలైన డైట్ ( డిప్లొమా ఇన్ టీచర్స్ ఎడ్యుకేషన్) లో డి.ఇడి ( డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్) చేయడానికి ఇంటర్మీడియట్ లేదా ఇంటర్మీడియట్ తో తత్సమాన విద్యార్హతలు కలిగిన వారికి ప్రవేశాలు కల్పిస్తారు.డి.ఎడ్ చేసిన వారు ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ప్రాథమిక ( ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ) బోధించడానికి ఉపాధ్యాయులుగా నియామకం పొందుతారు.వారిని ఎస్జీటీ లంటారు.డిగ్రీ తత్సమాన విద్యార్హతలు కలిగిన వారు బి.ఎడ్ చేసిన తర్వాత టీచర్స్ ఎలిజిబిలిటి టెస్ట్ (టెట్) ఉత్తీర్ణత సాధించిన తరువాత డి.ఎస్సీ ద్వారా ఆరు నుండి పదవతరగతి వరకు బోధించే ఉపాధ్యాయులుగా స్కూల్ అసిస్టెంట్ ( తెలుగు, హిందీ ఉర్దూ, ఇంగ్లీష్, గణితం, భౌతిక, శాస్త్రం, బయోలజీ, సాంఘిక శాస్త్రం) బోధించడానికి ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నియమిస్తారు.గతంలో బి.ఎడ్ చేసిన వారికి గతంలో ఎస్జీటీ ఉపాధ్యాయులుగా నియామకం చేసేవారు.తెలంగాణ ఉన్నత న్యాయస్థానం హైకోర్టు,మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు బి.ఎడ్ చేసిన వారు ఎస్జీటీ ఉపాధ్యాయ పోస్టులకు అర్హులు కారని ఉత్తర్వులు జారీ చేసింది.దీనితో డి.ఎడ్ కు డిమాండ్ బాగా పెరిగింది.తెలంగాణ రాష్ట్రం లోని 10 జిల్లాలలో 10 డైట్ కళాశాలలు ఉన్నాయి.10 డైట్ కళాశాలల్లో 170,180 మంది ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు ఉండాలి.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని 10 జిల్లాలలో దాదాపు 20 మంది వరకు మాత్రమే ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు ఉన్నారు.కొన్ని డైట్ కళాశాలల్లో ఒకరు, ఇద్దరు కూడా లేకపోవడం ఆందోళన కరమైన విషయం.తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జిల్లాలోని డైట్ కళాశాల నేరెడ్ మెట్ లో ఉంది.గత నెలలో ప్రిన్సిపాల్ పదవీ విరమణ చేయడం వల్ల ప్రస్తుతం ఒక్కరు కూడా లేరు.రాష్ట్ర రాజధాని లో ఈ విధమైన పరిస్థితి ఉంటే మిగతా జిల్లాల్లో చెప్పనవసరం లేదు.కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల చేత,స్కూల్ అసిస్టెంట్ లు డిప్యూటేషన్ మీద పని చేస్తున్నారు. ఒక డాక్టర్ వైద్యం చేయకపోతే రోగి చనిపోయినట్లు,ఒక న్యాయమూర్తి తీర్పు లో పొరపాటు జరిగితే ఒక్కరికీ మాత్రమే అన్యాయం జరుగుతుంది.కాని శిక్షణ లేని ఉపాధ్యాయులు బోధన చేస్తే కొన్ని తరాల వరకు నష్టం జరుగుతుంది." గురువు లేని విద్య గుడ్డి విద్య" అంటారు.గురువులను తయారు చేసే డైట్ కళాశాలల్లో గురువులే లేకపోతే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ డైట్ కళాశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులను, ఉపన్యాసకులను నియమించాలి. ఉపాధ్యాయులు లేని డైట్ కళాశాలలకు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జాతీయ విద్యా విధానం 2020 అమలు చేయాలనుకోవడం ఆశ్చర్యకరమైన విచారించదగిన విషయం. ఉన్నత విద్య ఇంజనీరింగ్, వైద్యం, న్యాయ విద్య లో జాతీయ విద్యా విధానం 2020 అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.ఉపాధ్యాయులకు, ఉపన్యాసకులకు, ఆచార్యులకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించకపోవడం వల్ల జాతీయ విద్యా విధానం 2020 పై సరైన అవగాహన ఏర్పడలేదు. మనదేశం అభివృద్ధి చెందుతున్న దేశం.అభివృద్ధి చెందిన దేశం మాదిరిగా జాతీయ విద్యా విధానం 2020 రూపొందిస్తే ప్రయోజనం ఉండదు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల భర్తీ విధానం అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని జాతీయ విద్యా విధానం 2020 రూపొందిస్తే ప్రయోజనం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం 5o3o3o4విధానం ను ఖచ్చితంగా అమలు చేయడానికి ఉన్నత పాఠశాలలను ఇంటర్మీడియట్ వరకు అఫ్ గ్రేడ్ చేయాలి. జాతీయ విద్యా విధానం 2020 రూపొందించి నాలుగు సంవత్సరాలు కావొస్తున్నా ఇంకా అనేక రాష్ట్రాలకు సరైన మార్గదర్శకాలు జారీ చేయకపోవడం గమనార్హం. జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం అందరికీ విద్య అందేలా ఉండాలి.జాతీయ విద్యా విధానం 2020 పేద, బడుగు, బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ విద్యార్థులను విద్యను దూరం చేసేటట్లు ఉండకూడదు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నూతన గదుల నిర్మాణం ను వీలైనంత త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం వరకు అందుబాటులో ఉండేటట్లు చూడాలి. సార్వత్రిక విశ్వవిద్యాలయం లో 10o2 విధానం ద్వారా కాకుండా అందరికీ విద్య లో భాగంగా అందరికీ అందుబాటులో విద్యను అభ్యసించడానికి ఎంట్రెన్స్ విధానం ను తిరిగి ప్రారంభించాలి. సార్వత్రిక విద్య ద్వారానే పదవ తరగతి తర్వాత చదివే స్థోమత లేక, చదివే ఆర్థిక పరిస్థితులు




లేక ఇతర కారణాలతో డ్రాఫవుట్ అయిన వారికి విద్య ను తిరిగి చదవడానికి చక్కటి అవకాశం ఉంటుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం ను అమలు చేయాలని ఇంటర్మీడియట్ విద్య ను తొలగించాలని చూడటం ఆహ్వానించదగిన విషయం.

## అందరికీ సమాన విద్యావకాశాలు

ఆధునిక శాస్త్రీయ సాంకేతిక మాయలో,కాలఇంద్రజాలంలో గ్లోబలైజేషన్ రాకతో నేటి ఆధునిక విద్య ఆన్ లైన్,ఆఫ్ లైన్ తో చాలా వేగంగా అడుగులు వేస్తుంది.ఈ నాగరిక సమాజంలో కూడా ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు,మానవ సంబంధాలపై జరుగుతున్న ఆయుధపు దాడుల వంటి అమానవీయ సంఘటనలతో పాటు,మానవతను మరిచి స్వార్థంతో పరుగులెడుతున్న నేటి నవతరంలో శాస్త్రీయత,ఆధ్యాత్మిక, పర్యావరణ, నైతిక విలువలతో కూడిన ప్రాథమిక విద్య చాలా అవసరం.పేద, ధనిక తేడా లేకుండా కేవలం అందరికీ సమాన విద్యావకాశాలు గల అంతర్జాతీయ స్థాయి విద్య ద్వారానే నేటి ఆధునిక సవాళ్ళను,సమస్యలను మనం ఎదుర్కోగలం.అది అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమవుతుంది. నేటి మార్డన్ డిజిటల్ ఎడ్యుకేషన్లో సరైన సదుపాయాలు లేక పాత బోధన పద్ధతులు,ఉపాధ్యాయ ఖాళీల వంటి పలు సమస్యలతో ప్రభుత్వ విద్యాసంస్థలు సతమవుతున్నాయి.ఇక కొన్ని ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చాయి.ఇక ప్రయివేటు బడ్జెట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బంది చాలీచాలని జీతంతో, ర్యాంకులు,మార్కుల పేరిట వెట్టిచాకిరి చేస్తూ శారీరకంగా మానసికంగా క్రుంగిపోతున్నారు.సమాజంలో కూడా నేడు ఉపాధ్యాయ,అధ్యాపకుల గౌరవ స్థాయి అనేది ప్రతిభ, నైపుణ్యం,సేవ పరంగా కాకుండా కేవలం సంపాదన కొలమానం అయ్యింది.ఇది చాలా తీవ్రంగా పరిగణిస్తూ, మేధావులు , విద్యావేత్తలు ఆలోచించి చర్చించాల్సిన విషయం.ప్రయివేట్ రంగంలో విద్యా బోధన చేయడానికి నేటి యువతరంలో అర్హులైన ఉన్నత విద్యావంతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.దీనికి కారణాలు అనేకమని చెప్పవచ్చు.ఇది భవిష్యత్తు విద్యారంగానికి ప్రమాదమైన హెచ్చరికగా మనం గుర్తించాలి. చదువు చెప్పడాన్ని చాలా గొప్పగా భావిస్తూ, తమ సంపాదన కంటే తమ విద్యార్థుల ఎదుగుదలే ముఖ్యం అనుకునే ఉపాధ్యాయ,అధ్యాపకులు నేటి సమాజంలో కూడా ప్రభుత్వం, ప్రయివేట్ అని తేడాలేకుండా ఎంతోమంది మనకు ఆదర్శంగా తారస పడుతున్నారు.తమ సొంత పిల్లల కంటే తమ విద్యార్థుల భవిష్యత్తునే ఎక్కువగా ఆలోచిస్తున్నారు.విభిన్నరం గాల్లోని అలాంటివారిని కాపాడుకోవడం,గౌరవించడం మన బాధ్యత.శ్రీనివాస రామానుజన్,సివిరామన్, వివేకానంద, అబ్దుల్ కలాం,కల్పనా చావ్లా వంటివారు తరగతి గదుల్లోనే నిర్మించబడ్డారు.సావిత్రీ బాయ్ పూలే, జ్యోతిబాపూలే,గాంధీజి, రవీంద్రనాథ్ ఠాగూర్, అంబేద్కర్,రాజా రామ్మోహన్ రాయ్ ,కందుకూరి వీరేశలింగం వంటి ప్రముఖులు విద్య ద్వారానే ఈ సమాజంపై తమ ఆశయాలు నెరవేరుతాయని బలంగా నమ్మారు.2047 కల్లా అభివృద్ధి భారత నిర్మాణమే మన లక్ష్యం అంటున్న మన ప్రధానమంత్రి మాటలు నిజం కావాలంటే సరైన విద్యా ప్రణాళికే మన మార్గం కావాలి.అమెరికా మాజీ అధ్యక్షుడు తన పిల్లలకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయునికి రాసిన ఉత్తరం సమాజం పట్ల ఉపాధ్యాయుని బాధ్యతను తెలియజేబుతుంది.నేటితరంలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులుగా, స్ఫూర్తి ప్రదాతలుగా వుంటూనే మంచి స్నేహితులుగా వాళ్ళ మధ్య చిరునవ్వుల వెన్నెలను కురిపించాలి.నూతన సాంకేతికత పోకడలతో వాళ్ళకు చాలా జాగ్రత్తగా జీవితపాఠాలను బోధించాలి.

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో ప్రస్తుతం అమలవుతున్న మద్యం పాలసీ ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో కొత్త లిక్కర్ పాలసీ రూపకల్పనపై ప్రభుత్వం వారు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిన సందర్భం గా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు దృష్ట్యా పాలసీ రూపకల్పన లో మార్పులు చేస్తూ పూర్తి పారదర్శకత కలిగిన మద్యం పాలసీ తయారుచేసే నియమ నిబంధనలు వందశాతం అమలు జరిగేలా చూడాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యం ప్రియులకు శుభవార్త అందించింది. మళ్లీ పాత విధానంలోనే మద్యం దుకాణాల్లో లిక్కర్ విక్రయాలు జరపనున్నట్లు తెలిపింది. 2019 కంటే ముందున్న మద్యం విధానాన్నే తిరిగి ప్రవేశపెట్టనున్నట్లు స్పష్టం చేసింది. ఈవిధానంలో మద్యం రిటైల్ వ్యాపారం మొత్తం ప్రైవేట్కే అప్పగించనున్నారు. ఏపీ వ్యాప్తంగా 3396 వైన్ షాప్స్ ఏర్పాటు

## నూతన మద్యం పాలసీ లో మార్పులు చేయాలి !

చేయనున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గీత కార్మికులకు పది శాతం దుకాణాలను కేటాయించనున్నారు. అంటే మరో 396 దుకాణాలను అదనంగా నోటిఫై చేయనున్నారు. ముఖ్యంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేటప్పుడు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. విద్యాలయాలు , దేవాలయాలు , ఆస్పత్రులకు కనీసం ఒక కిలోమీటర్ దూరం లో ఉండేలా చూడాలి. జనావాసాల , రద్దీ ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసే ముందు ఖచ్చితంగా ప్రజాభిప్రాయ సేకరణ జరిగేలా చూడాలి. గ్రామసభ ఏర్పాటు చేసి పంచాయతీ తీర్మానం జరిగిన తర్వాతే దుకాణం ఏర్పాటు జరిగేలా చూడాలి . మరీ ముఖ్యం గా గ్రామాల్లో మద్యం షాపులు ఊరి చివర ఉండేలా చూడాలి .దీనివలన మహిళలకు , విద్యార్థులకు సమస్యలు తగ్గి గ్రామాల్లో తగాదాలు , అల్లర్లు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయి. కల్తీ మద్యం బారినపడి అనేకమంది అనారోగ్యం పాలై మరణాలు సంభవించిన దృష్ట్యా నాణ్యమైన మద్యం బ్రాండ్ల విక్రయం జరిపి నాసిరకం మద్యం తయారు చేసే కంపెనీల ను గుర్తించి వాటి లైసెన్స్ లను రద్దు చేసి కేసులు నమోదు చేసేలా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాన్ని అప్రమత్తం చేయాలి. అక్టోబర్ 4, 5 తేదీల నాటికి కొత్త మద్యం విధానం అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్తగా ప్రీమియం స్టోర్లనూ ప్రవేశపెట్టాలని సర్కార్ యోచిస్తోంది. అయితే ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి హాని తలపెట్టని బ్రాండ్లను మాత్రమే అందుబాటులోకి తెస్తామని, నాణ్యమైన మద్యం అందుబాటులో ధరలో ఉండేలా కొత్త విధానంలో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు తెలిపారు.అక్టోబర్ 4, 5 తేదీల నాటికి కొత్త మద్యం విధానం అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్తగా ప్రీమియం స్టోర్లనూ ప్రవేశపెట్టాలని సర్కార్ యోచిస్తోంది. అయితే ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి హాని తలపెట్టని బ్రాండ్లను మాత్రమే అందుబాటులోకి తెస్తామని, నాణ్యమైన మద్యం అందుబాటులో ధరలో ఉండేలా కొత్త విధానంలో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో విక్రయించిన నాసిరకం మద్యంతో ఐదేళ్లలోనే 56,000ల మంది కిడ్నీ, లివర్ సంబంధిత సమస్యల బారిన పడ్డారని మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు మండిపడ్డారు. నాసిరకం మద్యం తాగి అనేకమంది చనిపోయారని విమర్శించారు. కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించే భాగం లో భాగంగా మద్యం దుకాణాలు కేటాయింపులో ఆ సామాజిక వర్గానికి ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి.మద్యం విక్రయం ద్వారా ప్రభుత్వం అధిక ఆదాయం పొందాలనే అంశాన్ని పక్కనపెట్టి మద్యపాన వ్యసనం నుండి ప్రజలు బయటపడేలా చర్యలు తీసుకోవాలి.మద్యం సేవించడంవలన కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. క్రమంగా మద్యం దుకాణాల సంఖ్యను తగ్గిస్తూ రాష్ట్రము లో మద్యపాన నిషేధం అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

## టి .హైకోర్టు తీర్పు అభినందనీయం

అనుమతులు లేకుండానిర్మించిన నల్గొండ లోని బిఆర్ఎస్ కార్యాలయాన్ని కూలసాల్సిందే అని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయం. ఎదైనా భవనం నిర్మించాలంటే దానికిసంబందించిన అన్నిశాఖల అనుమతులు తీసుకున్న తరువాతనే భవనం నిర్మాణం ప్రారంభించాలి. అంతేకాని అధికారం మాచేతుల్లోఉంది , లేక పైన మావాళ్లు ఉన్నారు , ఎవరేమిచేస్తారులే అన్న ఆహంకారంతో నిర్మిస్తే ఇలానేవుంటుంది. అంతేకాదు నిన్న సుప్రీంకోర్టు కూడా పుట్ పాత్ లమీద , రోడ్లమీద , చెరువుకట్టలమీద , ప్రభుత్వ స్థలాలలో అక్రమంగానిర్మించిన ప్రార్ధనామందిరాలను కూడా తొలగించాలని చెప్పటాన్ని ఆభినందించాలి . మనరాష్ట్రంలో ముఖ్యంగా అరావతి కరకట్టమీద ఉన్న మంతెన సత్యనారాయణరాజు అశ్రమము , శివక్షేత్రము ,ఇస్కాన్ మందిరం , గణపతి సచ్చితానందాశ్రమము ఇంకా మరికొన్ని నదీపరీవాహిక సూత్రాలకు వ్యతిరేఖంగా నిర్మించినవి ఉన్నాయి.అలాగె నెల్లూరుజిల్లాలోని దొంగరామదూత అశ్రమము , తిరుపతిజిల్లాలోని కల్కి అశ్రమము , నాయుడుపేటవద్ద వాసమ్మ బాబా అశ్రమము , విశాఖ స్వరూపానంద అశ్రమము ....వీరంతా ప్రభుత్వభూములు, అటవీభూముల ను ఆక్రమించి , అనుమంతులులేకుండా నిర్మించినవే ! కనుక మనరాష్ట్రముకూడా సుప్రీంకోర్టు తీర్పునకు లొబడి అన్ని రకాల అక్రమనిర్మాణాలను నిర్మొహమాటంగా కూల్చివేయాలి. ఇవన్ని దదాపు పాతిక , ముప్పై సంవత్సరాలకు పయిగా ఎవరి అనుమతులు లేకుండా , ఎవరేమిచెయ్యలేరు అన్న దీమాతో , మేము స్వాములము , బాబాలము అన్న అహంకారంతో నిర్మించినవి వీటిని కూల్చివేసి భవిష్యత్తులో ఏబాబా , ఎస్వామి ఇలా ప్రభుత్వభూములలో నిర్మాణాలు చెయ్యకుండా గుణపాఠంగా ఉండెట్లు చెయ్యాలి. అపుడె ప్రభుత్వానికికూడా మంచిపేరు ఉంటుంది.

**నార్నెవెంకటసుబ్బయ్య**
**9290617819**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రాంతీయ భాషల్లోకి సుప్రీంకోర్టు తీర్పులు

ఢిల్లీ: భారత్ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి సుప్రీం కోర్టు వెలువరించిన దాదాపు 37 వేల తీర్పులను ఇప్పటి వరకు హిందీలోకి అనువదించినట్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తాజాగా వెల్లడించారు. వివిధ భారతీయ భాషల్లోకి తీర్పులను అనువదించే ప్రక్రియ కొసాగుతోందని తెలిపారు. సుప్రీం ఇప్పటివరకు ఇచ్చిన తీర్పులను ఎక్కువగా హిందీలోకి అనువదించగా.. ఆ తర్వాతి స్థానంలో తమిళం ఉన్నట్లు వెల్లడించారు. ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. రాజ్యాంగ గుర్తించిన ప్రాంతీయ భాషల్లోకి తీర్పులను అనువదిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ ప్రకారం22 భాషల్లోకి అనువదిస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలో ఈ భాషల్లోనూ తీర్పులను అనువదించి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. విచారణ సమయంలో ఈ-ఎస్సీఆర్ ద్వారా తీర్పులను ఇవ్వాలని న్యాయవాదులకు జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు. ఈ-ఎస్సీఆర్ ద్వారా సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగా పొందేందుకు సామాన్య ప్రజలు, న్యాయ విద్యార్థులకు వీలు కల్పించింది. ఈ ప్రాజెక్టును 2023లో ప్రారంభించింది. విచారణ సమయంలో న్యాయవాదులు ఈ-ఎస్సీఆర్ను ఉపయోగించి తమ వాదనల్లో గతంలో ఇచ్చిన తీర్పులు, సంఘటనలను ఉదహరించాల్సి ఉంటుంది. ఈ తీర్పులు సుప్రీంకోర్టు వెబ్సైట్, మొబైల్ యాప్, నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్జేడీజీ)కి సంబంధించిన జడ్జిమెంట్ పోర్టల్లో అందుబాటులో ఉంటాయి. అయితే.. సుప్రీం తీర్పుల అనువాదం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రల్లోని జిల్లా కోర్టుల్లో అందుబాటులోకి వస్తుందని ధర్మాసనం పేర్కొంది.



# కశ్మీర్‌లో పాకిస్థాన్ ఆటలు సాగనివ్వం

● జమ్మూకశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయి ● కూటమి పార్టీల మ్యానిఫెస్టో చూసి పాక్ సంబరాలు చేసుకుంటోంది ● కుట్రలు చేసే ప్రతి శక్తినీ ఓడించి తీరుతాం ● కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు ● పోలింగులో భారీ ఓటింగ్‌తో రికార్డులు సృష్టించాలి ● రెండో విడత ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



కాట్రా: జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్- నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మ్యానిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. కశ్మీర్లో పాకిస్థాన్ అజెండాను ఎట్టిపరిస్థితుల్లో అమలు కానివ్వబోమని స్పష్టం చేశారు. రెండో విడత ఎన్నికల ప్రచారం నేపథ్యంలో గురువారం ప్రధాని మోడీ కాట్రాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మోడీ ప్రసంగించారు.

**కశ్మీర్ భవిష్యత్తు కోసమే ఎన్నికలు::** జమ్మూకశ్మీర్ మూడు పార్టీల (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికేందుకు భాజపాకు ఓటు వేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జమ్మూకశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్న ప్రధాని.. కాంగ్రెస్పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్పై ఎప్పుడూ ఆ పార్టీ వివక్ష చూపుతూనే ఉందని ఆరోపించారు. కాంగ్రెస్, ఎన్సీలు పాకిస్థాన్కు నదీ జలాలు వెళ్లేలా చేస్తే.. తాము ఆనకట్టలు కట్టామన్నారు. కొన్నేళ్లుగా జమ్మూని కాంగ్రెస్, ఎన్సీ, పీడీపీ విస్మరిస్తే.. తమ ప్రభుత్వం బహుళ రంగాల్లో అభివృద్ధి చేస్తోందన్నారు.

**ఏ శక్తీ ఆర్టికల్ 370ని వెనక్కి తేలేదు:** కాంగ్రెస్, ఎన్సీల మేనిఫెస్టోకు పాకిస్థాన్ రక్షణ మంత్రి మద్దతు తెలిపారని.. ఆ పార్టీలు పాకిస్థాన్ అజెండాను అమలు చేస్తున్నాయంటూ ప్రధాని ఫైర్ అయ్యారు.

ఆర్టికల్ 370 రద్దు తర్వాత వేర్పాటువాదం, ఉగ్రవాదం క్షీణించాయని.. వాటిని ఇంకా పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఈ భూమ్మీద ఏ శక్తీ ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకురాలేదని స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని.. ఈ విషయాన్ని పార్లమెంటులోనే ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ మూడు పార్టీలు తమ సొంత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. వారి స్వార్థం కారణంగా కశ్మీరీ ప్రజలకు పెను నష్టం వాటిల్లిందన్నారు.

**3 పార్టీలు నాశనం చేశాయి:** "1980ల్లో ఏం జరిగిందో మర్చిపోయారా? ఆ మూడు పార్టీలు (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) జమ్మూకశ్మీర్ను వారి సొంత సామ్రాజ్యంగా భావించాయి. ఆ మూడు కుటుంబాల (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం) వారు కాకుండా ఇంకెవర్నీ రాజకీయాల్లోకి రానిచ్చేవారు కాదు. విద్యకు దూరమైన మన యువత చేతిలో వారు రాళ్లు పెట్టారు. వారి స్వప్రయోజనాల కోసం మన పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తున్నారు. జమ్మూకశ్మీర్ పై కుట్రలు చేసే ప్రతి శక్తినీ ఓడించి తీరుతాం" అని మోడీ అన్నారు. తొలి విడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవ్వడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కాదు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువ మంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలి" అని మోడీ పిలుపునిచ్చారు.

# మాది, కాంగ్రెస్ కూటమిది ఒకే వైఖరి

## పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలు



ఇస్లామాబాద్: కశ్మీర్లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో తమ దేశంలో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం, భారత్లోని కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ అలయన్స్ ఒకే వైఖరితో ఉన్నాయని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. ఓవైపు జమ్మూ కశ్మీర్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకొంది. పాక్లోని జియో న్యూస్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్-ఎన్సీ అలయన్స్ విజయం సాధించి అధికారం చేపట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. "ఆ కూటమి ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ పునరుద్ధరణను ఓ ఎన్నికల అంశంగా చేశాయి. ఈ విషయంలో వారిది, మా వైఖరి ఒకేలా ఉంది" అని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరిస్తామని ఓ పక్క నేషనల్కాన్ఫరెన్స్ చెబుతుండగా.. కాంగ్రెస్ పార్టీ మాత్రం మౌనం పాటిస్తోంది. కనీసం వాటి మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించలేదు. కాకపోతే తాము జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని మాత్రం హస్తం పార్టీ చెబుతోంది. ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడం ప్రజల భావోద్వేగ అంశంగా ఉన్నట్లు కొన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. కశ్మీర్ లోయలో దీని ప్రభావం అధికంగా ఉన్నట్లు అంచనా. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ వంటి కశ్మీరీ పార్టీల అజెండాకే ఇది పరిమితమైంది. మరోవైపు పాక్ వ్యాఖ్యలపై భాజపా నాయకుడు అమిత్ మాలవీయా స్పందిస్తూ "పాక్ ఓ ఉగ్రదేశం. కశ్మీర్పై వైఖరి విషయంలో కాంగ్రెస్-ఎన్సీ కూటమికి మద్దతు ఇస్తోంది. ఇటు పాకిస్థాన్ నుంచి పన్ను వరకు, అటు రాహుల్ గాంధీ కాంగ్రెస్ భారత్ ప్రయోజనాలకు ఎలా ఉంటున్నారో తెలియజేస్తోంది" అని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్-పాక్ ఒక తాను ముక్కలే

● పాకిస్థాన్, కాంగ్రెస్ ఎప్పుడూ ఒకే గొంతుక వినిపిస్తాయి ● పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ వైఖరి మరోసారి తేటతెల్లమైంది ● దేశ వ్యతిరేక శక్తులతో హస్తం పార్టీ చేతులు కలుపుతుంది ● కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



ఢిల్లీ: ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వానిది కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిది ఒకే మాటని పాక్ రక్షణశాఖ మంత్రి ఖావాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి మరోసారి తేటతెల్లమైందని విమర్శించారు. పాకిస్థాన్, కాంగ్రెస్లు ఎప్పుడూ ఒకే గొంతుక వినిపిస్తాయనడానికి ఇదో నిదర్శనమన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో హస్తం పార్టీ చేతులు కలుపుతుందని ఆరోపించారు. "ఆర్టికల్ 370, 35ఏల పునరుద్ధరణ విషయంలో పాకిస్థాన్ రక్షణ మంత్రి వ్యాఖ్యలతో కాంగ్రెస్, జేకేఎన్సీ వైఖరి మరోసారి బయటపడింది. పాకిస్థాన్, కాంగ్రెస్కు ఒకే విధమైన ఉద్దేశాలు, ఒకే అజెండాలున్నాయని ఈ ప్రకటన మరోసారి స్పష్టం చేసింది. దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తూ, భారత వ్యతిరేక శక్తులకు రాహుల్ గాంధీ అండగా నిలుస్తున్నారు. కొన్నేళ్లుగా ఇలాగే వ్యవహరిస్తున్నారు" అని పేర్కొన్నారు. పాకిస్థాన్పై వైమానిక లేదా సర్జికల్ స్ట్రైక్స్కు ఆధారాలు చూపించాలని అడగడం, భారత సైన్యంపై ఆయన అభ్యంతరకర విషయాలు మాట్లాడటం చూస్తుంటే పాకిస్థాన్-కాంగ్రెస్ల గొంతుక ఒక్కటేనని అర్థమవుతోందని దుయ్యబట్టారు.

**మీది మీరు చూసుకోండి: ఒమర్**

ఆర్టికల్ 370 విషయంలో పాకిస్థాన్ వ్యాఖ్యలు చేయడంపై జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. భారత్లో ఎన్నికలపై జోక్యం చేసుకోవద్దని అన్నారు. అందుకు బదులు.. మీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడంపై శ్రద్ధ చూపాలని పాకిస్థాన్కు హితవు పలికారు. కశ్మీర్లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో తమ దేశంలో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం, భారత్లోని కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ఒకే వైఖరితో ఉన్నాయని పాక్ రక్షణ మంత్రి చెప్పడం తాజా చర్చకు దారితీసింది. జమ్మూ కశ్మీర్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ పాక్ మంత్రి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకొంది.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆతిశీ

● సీఎంతోపాటు పలువురు కేబినెట్ మంత్రుల ప్రమాణస్వీకారం ● ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రిగా ఆతిశీ ● అభినందనలు తెలుపవద్దని ఆతిశీ వినతి



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో మరో రెండు రోజుల్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన ఆతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రి గా సెప్టెంబరు 21న ప్రమాణం చేయనున్నారు. ఈమేరకు పార్టీ గురువారం అధికారికంగా వెల్లడించింది. ఆమెతో పాటు పలువురు నేతలు కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపింది. ఈసారి డిప్యూటీ సీఎంగా ఎవర్నీ నియమించే అవకాశాలు కన్పించట్లేదు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని.. జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతివ్వాలంటూ ఆతిశీ.. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కోరారు. ఆయన అంగీకరించడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆప్ సిద్ధమైంది.షీలా దీక్షిత్ (కాంగ్రెస్), సుష్మా స్వరాజ్ (బీజేపీ)తర్వాత ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రిగా ఆతిశీ నిలవనున్నారు. ఢిల్లీలోని కల్కాజీ నియోజకవర్గానికి ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుత ఢిల్లీ ప్రభుత్వంలో ఆమె 14 శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అందులో ఆర్థిక, రెవెన్యూ, విద్య తదితర ముఖ్య శాఖలున్నాయి.

**మంత్రివర్గంలో ఎప్పుడు:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీష్ సిసోడియా అరెస్ట్ తర్వాత 2023 మార్చిలో అతిషి ఢిల్లీ క్యాబినెట్లో నియమితులయ్యారు.కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం రాజ్ నివాస్లో జరిగే అవకాశం ఉంది. ఇది చాలా విచారకరమైన క్షణమని అతిషి స్వయంగా చెప్పారు. ఆమెను అభినందించవద్దని పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరడం విశేషం.

# ట్రంప్ ర్యాలీపై రసాయన దాడి..?

## పాల్గొన్న మద్దతుదారులకు వింత అనారోగ్యం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ.. మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్పై ఇటీవల వరుస హత్యాయత్నాలు తీవ్ర కలకలం రేపాయి. వీటిపై ఎఫ్బీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ పరిణామాల వేళ ట్రంప్ ర్యాలీలో పాల్గొన్న కొందరు మద్దతుదారులు వింత అనారోగ్యానికి గురవడం చర్చనీయాంశమైంది. దాదాపు 20 మందికి కంటి, చర్మసంబంధిత సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. దీంతో రసాయన దాడి జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ గతవారం అరిజోనాలోని టక్సన్ ప్రాంతంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మద్దతుదారులు హాజరయ్యారు. అయితే, ర్యాలీ పూర్తయి ఇంటికి వెళ్లిన తర్వాత కొంతమంది అనారోగ్యానికి గురైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ముఖ్యంగా వేదికపై ట్రంప్ వెనుక వైపు కూర్చున్న వారికి.. కొన్ని గంటల తర్వాత అనేక ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురయ్యాయట. వీరిలో కంటిచూపు మసకబారడం, ముఖం ఉబ్బిపోవడం, తీవ్రమైన మగత వంటి లక్షణాలు కన్పించాయని సదరు కథనాలు పేర్కొన్నాయి. కొందరు ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి తలెత్తింది. వీరి అనారోగ్యం గురించి తెలుసుకున్న ట్రంప్ ప్రచార బృందం బాధితుల నుంచి వివరాలు సేకరించే పనిలో పడింది. వీరికి ఏమైందన్నదానిపై ఇప్పటికీ స్పష్టమైన సమాచారం లేదు. కానీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా మరింత జాగ్రత్తగా ర్యాలీలు ఏర్పాటు చేస్తామని ట్రంప్ బృందం హామీ ఇచ్చింది. అయితే, ఇది రసాయన దాడి అని అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ, బాధితుల లక్షణాలను బట్టి చూస్తే కెమికల్ రియాక్షన్ వల్లే అయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ట్రంప్ లక్ష్యంగా మరో దాడి జరిగి ఉండొచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఒక ప్రాంతంలో కూర్చున్న వారు మాత్రమే అనారోగ్యానికి గురవడంపై విచారణ చేస్తున్నారు.

# మహిళలకు నెలకు రూ.2,100

● రూ.500కే గ్యాస్ సిలిండర్ ● అగ్నివీర్‌లకు శాశ్వత ఉద్యోగాలు ● 24పంటలకు కనీస మద్దతు ధర ● 5 లక్షల ఇళ్లు ●2 లక్షల ఉద్యోగాలు భర్తీ ● మెడికల్, ఇంజనీరింగ్ చదువులకు స్కాలర్ షిప్‌లు ● హర్యానాలో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో




చండీగఢ్: హర్యానా దంగల్ హీటెక్కిస్తోంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో బీజేపీతోపాటు కాంగ్రెస్, ఆప్ ప్రచారంలో దూసుకెళుతున్నాయి. మాటల తూటాలు పేలుస్తూ హీటెక్కిస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా బీజేపీ తీవ్రంగా శ్రమిస్తోంది. ఓటర్లను ఆకట్టుకునేలా పలు హామీలతో మేనిఫెస్టో ను విడుదల చేసింది. ఉపాధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలపై కాషాయం పార్టీ ప్రధానంగా దృష్టిసారిస్తూ దీన్ని రూపొందించింది. రైతులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా పలు హామీలు ఇచ్చింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా 'సంకల్ప్ పత్ర' పేరిట మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే.. మాజీ అగ్నివీరులకు శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది. కనీస మద్దతు ధరలతో 24 రకాల పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. అంతేకాకుండా.. లాడో లక్ష్మీ యోజన పథకం కింద ప్రతి నెలా మహిళలకు రూ.2,100 ఆర్థిక ప్రోత్సాహకం ఇవ్వనుంది. 10 పారిశ్రామిక నగరాల నిర్మాణం చేపట్టడంతో పాటు నగరానికి 50 వేల మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది.అంతేకాకుండా.. రెండు లక్షల మంది స్థానికులకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు.. నేషనల్ అప్రెంటిస్షిప్ ప్రమోషన్ స్కీమ్ కింద 5 లక్షల మందికి అదనంగా ఉపాధి అవకాశాలు కూడా కల్పించనుంది. ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలకు బీజేపీ పెద్దపీట వేసింది. 'చిరయు ఆయుష్మాన్ యోజన' పథకం కింద ప్రతీ కుటుంబానికి రూ.10 లక్షల వరకు ఉచిత చికిత్స అందించనుంది. దీనిలో 70 ఏళ్లు పైబడినవారికి రూ.5 లక్షల అదనపు కవరేజీ ఉంటుంది. హర్ ఘర్ గృహణి యోజన కింద రూ.500లకే ఎల్పీజీ సిలిండర్లను అందించాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా కళాశాల విద్యార్థులకు 'అవల్ బాలికా యోజన' పథకం కింద స్కూటర్లను అందిస్తామని హామీ ఇచ్చింది. ఇలా మొత్తం 20 హామీలతో మేనిఫెస్టోను బీజేపీ విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో సీఎం నయాబ్ సింగ్ సైనీ, రాష్ట్ర భాజపా చీఫ్ మోహన్ లాల్ బడోలీ కూడా పాల్గొన్నారు. కాగా.. అక్టోబరు 5న హరియాణాలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. 8న ఓట్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది.

# ఉగ్రవాది కేసులో భారత్‌కు అమెరికా సమన్లు

## ఘాటుగా స్పందించిన భారత విదేశాంగ శాఖ



వాషింగ్టన్: వేర్పాటువాది గుర్పత్వంత్ సింగ్ పన్నూ వేసిన దావా నేపథ్యంలో అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లు ఇచ్చింది. ఆ సమన్లలో భారత ప్రభుత్వంతో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, మాజీ రా చీఫ్ సమంత్ గోయల్, రా ఏజెంట్ విక్రమ్ యాదవ్, భారతీయ వ్యాపారవేత్త నిఖిల్ గుప్త పేర్లు ఉన్నాయి. తనను హత్య చేసేందుకు కుట్ర పన్నారంటూ ఆ దావాలో పన్నూ ఆరోపించారు. 21 రోజుల్లో ఈ సమన్లపై సమాధానం ఇవ్వాల్సి ఉంది. అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నం చేశామని అగ్రరాజ్యం వెల్లడించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వ ఉద్యోగితో కలిసి పన్నూను హత్య చేసేందుకు భారతీయుడు నిఖిల్ సుపారీ ఇచ్చారని అమెరికా ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. అమెరికా సూచనల మేరకే తాము గుప్తాను అరెస్టు చేసినట్లు చెక్ అధికారులు వెల్లడించారు. ఈ కేసులో భాగంగా తర్వాత అతడిని అమెరికాకు అప్పగించారు. ఇలాంటి కుట్రల్లో తమ పాత్ర ఏమీ లేదని ఇప్పటికే భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు కూడా ప్రారంభించింది. సిఖ్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థను స్థాపించగా.. వ్యవస్థాపకుల్లో గురుపత్వంత్ సింగ్ పన్ను కూడా ఒకడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించొద్దని, దాడులు చేస్తామంటూ పలుమార్లు అతడు పలుమార్లు బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే.

# సుప్రీంలో టెలికాం కంపెనీలకు షాక్

● ఏజీఆర్ బకాయిలపై ఇచ్చిన తీర్పును పునర్విచారణకు నో ● ఓపెన్ కోర్టులో విచారించాలని క్యురేటివ్ పిటిషన్ ● ఏజీఆర్ బకాయిల గణనలో తప్పిదం జరిగిందంటున్న కంపెనీలు ● పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం ● సుప్రీంతీర్పుతో 10శాతం కుంగిన వొడాఫోన్ ఐడియా షేర్లు



ఢిల్లీ: తమ అడ్జెస్టెడ్ గ్రాస్ రెవెన్యూ (ఏజీఆర్) బకాయిలపై సుప్రీం నిర్ణయాన్ని పునర్విచారించాలంటూ టెలికాం కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు గురువారం తిరస్కరించింది. వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్టెల్ ఇతర కంపెనీలు 2019లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై గతేడాది క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై ఓపెన్ కోర్టులో నిర్ణయం ప్రకటించాలని కోరాయి. టెలికామ్ డిపార్ట్మెంట్ (డీవోటీ) ఏజీఆర్ బకాయిల గణనలో భారీ తప్పిదం చోటుచేసుకొందని కంపెనీలు వాదిస్తున్నాయి. తమ పిటిషన్ను ఓపెన్ కోర్టులో విచారించాలని ఎయిర్టెల్, ఒడాఫోన్ గతేడాది కోర్టును కోరిన విషయం తెలిసిందే. ఈ ఏజీఆర్ ఛార్జీలు ప్రభుత్వం-కంపెనీలు ఆదాయం పంచుకొనే విధానంలో ఉన్నాయని పేర్కొన్నాయి. దీనికిందే లైసెన్సింగ్ ఫీజులు, స్పెక్ట్రమ్ వినియోగ ఫీజులు చెల్లిస్తాయని వెల్లడించాయి. కానీ, డీవోటీ మాత్రం ఏజీఆర్లో శాతాలుగా గణించాయని చెబుతున్నాయి. 2005 నుంచి ఏజీఆర్ అనేది ఇబ్బందికర అంశంగానే ఉన్నట్లు కంపెనీలు చెబుతున్నాయి. తాజాగా దాఖలైన క్యూరేటివ్ పిటిషన్ సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్కుమార్, జస్టిస్ బీఆర్ గవయ్లతో కూడిన ధర్మాసనం వద్ద క్యూరేటివ్ పిటిషన్ లిస్టైంది. కానీ, దీనిని నేడు న్యాయస్థానం తిరస్కరించింది. సాధారణంగా ఇటువంటి పిటిషన్లను న్యాయమూర్తులు ఛాంబర్లో పరిశీలించి విచారణకు అర్హమైనవో, కాదో నిర్ణయిస్తారు. ప్రత్యేకమైన అభ్యర్థనలు ఉంటే ఓపెన్ కోర్టు విచారణను అనుమతిస్తారని న్యాయ నిపుణులు చెబుతున్నారు. తాజాగా న్యాయస్థానం నిర్ణయం వెలువడటంతో వొడాఫోన్ ఐడియా షేర్లు 10శాతం కుంగాయి.

# మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌కు బిగ్ షాక్

● మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దు ●మెడికల్ ప్రాక్టీషనర్స్ జాబితా నుంచి ఘోష్ పేరు తొలగింపు ● షోకాజ్ నోటీసులు జారీ చేసిన మెడికల్ కౌన్సిల్




కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్కతా హత్యాచార ఘటనలో ఆర్జీ కర్ వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. తాజాగా ఆయన మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దయింది. పశ్చిమ బెంగాల్ మెడికల్ కౌన్సిల్ గురువారం ఆయన రిజిస్ట్రేషన్ను రద్దుచేసింది. డబ్ల్యూబీఎంసీ నిర్వహిస్తోన్న రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ జాబితా నుంచి ఘోష్ పేరును తొలగించిందని సంబంధిత అధికారి వెల్లడించారు.ఘోష్ రిజిస్ట్రేషన్ను రద్దు చేయాలంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బెంగాల్ విభాగం ఇటీవల డబ్ల్యూబీఎంసీని కోరింది. అలాగే సెప్టెంబర్ 7న మెడికల్ కౌన్సిల్ ఆయనకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. సభ్యత్వాన్ని ఎందుకు రద్దు చేయకూడదో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అయితే మాజీ ప్రిన్సిపల్ నుంచి సమాధానం రాకపోవడంతో ఈ వేటు పడినట్లు తెలుస్తోంది. ఆర్జీ కర్ ఆసుపత్రిలోని సెమినార్ రూమ్లో ఆగస్టు 9న పీజీ వైద్య విద్యార్థి విగత జీవిగా కనిపించి ఉండటాన్ని గుర్తించారు. తొలుత ఆత్మహత్య చేసుకుందని అధికారులు చెప్పినప్పటికీ.. హత్యాచారమని దర్యాప్తులో తేలింది.వాలంటీర్గా పనిచేస్తున్న సంజ్రయ్యాను ఈ కేసులో పోలీసులు ఘటన జరిగిన మరుసటి రోజే అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే ఘోష్ అవినీతి వ్యవహారం బయటపడటం తీవ్ర దుమారం రేపింది.వైద్య కళాశాలలో ఆర్థిక అవకతవకలకు పాల్పడిన కేసులో సీబీఐ ఆయనను అదుపులోకి తీసుకుంది. అలాగే తాలా పోలీసు స్టేషన్ ఆఫీసర్ ఇన్చార్జి (ఓసీ) అభిజిత్ మండల్ను అరెస్టు చేసింది. వారిద్దరిని కోర్టు ముందు హాజరుపరచింది. ఈ కేసులో వారిద్దరిదీ కీలక పాత్ర అని, ఘటన అనంతరం ఇద్దరూ ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూనే ఉన్నారని,ఈ కేసులో ఎలా ముందుకెళ్లాలో మండల్కు సందీప్ సూచనలు చేసినట్లు కోర్టులో సీబీఐ వెల్లడించింది.

# షెల్ కంపెనీతో ఇజ్రాయెల్ రెడీ



గాజా: లెబనాన్లో హెజ్బొల్లా పేజర్ల పేలుళ్ల వెనుక ఇజ్రాయెల్ ఎంతలా పనిచేసిందో మెల్లగా వెలుగులోకి వస్తోంది. తాజాగా ముగ్గురు అమెరికా అధికారులు న్యూయార్క్టైమ్స్తో మాట్లాడుతూ చాలా లోతుగా టెల్అవీవ్ ప్లాన్ను వివరించారు. ఇజ్రాయెల్ టెక్నాలజీ గురించితెలిసిన హెజ్బొల్లా చీఫ్ నస్రుల్లా మొదటి నుంచి మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూనే వచ్చారు. లొకేషన్లు, ఇతర సమాచారం లీక్కాకుండా పేజర్లను వాడేవాడు. ఈ విషయం ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఎప్పుడో గుర్తించింది. ఎందుకైన మంచిదని హంగేరీలోని బుడాపెస్ట్ కేంద్రంగా పేజర్ల తయారీ షెల్ కంపెనీ ఏర్పాటు చేసింది.అదే బీఏసీ కన్సల్టెంగ్. బీఏసీ సంస్థ అంతర్జాతీయంగా కమ్యూనికేషన్ల సరఫరాదారు వలే కనిపించేలా కార్యకలాపాలను మొదలుపెట్టింది. దీంతోపాటు పేజర్ల తయారీదారులను కవర్ చేసుకొనేలా మరో రెండు షెల్ కంపెనీలను ఏర్పాటు చేసింది ఇజ్రాయెల్. ఆ తర్వాత తైవాన్కు గోల్డ్ అపోలో బ్రాండ్ను వినియోగించుకొని పేజర్ల విక్రయానికి ఒప్పందం చేసుకొంది. సాధారణ కస్టమర్లకు మాములు పేజర్లనే విక్రయించింది. కానీ, 2022లో తొలిసారి స్వల్ప సంఖ్యలో హెజ్బొల్లాకు కూడా తమ పేజర్లను విక్రయించింది. మరోవైపు ఫోన్ల లొకేషన్లు ఆధారంగా.. హెజ్బొల్లా సభ్యులను గుర్తించి.. దాడులు చేయడాన్ని ఇజ్రాయెల్ పరిపాటిగా మార్చింది. దీంతో హెజ్బొల్లా కార్యకలాపాల వివరాలను ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లలో కమ్యూనికేట్ చేయొద్దని .. సంస్థ సభ్యులు ఎప్పుడూ పేజర్లను తమ వద్ద ఉంచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి అవకాశం కోసమే కాచుకొని ఉన్న ఇజ్రాయెల్ షెల్ కంపెనీ బీఏసీ ఒక్కసారిగా 'ప్రత్యేక'శ్రేణి పేజర్ల తయారీని వేగవంతం చేసింది. బ్యాటరీల వద్ద పీఈటీఎన్ అనే పేలుడు పదార్థాన్ని ఉంచి తయారు చేసింది. యుద్ధం వేళ కావడంతో తమ సైనికులు ఎటు వెళ్లాలి అనే ఆదేశాలు పేజర్లలోనే వెళ్లేవి. ఈ ఏడాది ఎండాకాలంలో లెబనాన్లో భారీ సంఖ్యలో పేజర్ల వచ్చాయి. వేలకొద్దీ ఫైటర్లకు వీటిని అందించారు.

# బీహార్‌లో యువ ఐపీఎస్‌ల రాజీనామా



పాట్నా: బీహార్కు చెందిన సూపర్ పోలీసులు ఇప్పుడు తమ 'ఫ్యూచర్ ప్లాన్'పై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎస్ కామ్య మిశ్రా తర్వాత ఐపీఎస్ శివదీప్ వామన్రావ్ లాండే తన పదవికి రాజీనామా చేశారు. శివదీప్ లాండే ఇటీవలే పూర్నియా రేంజ్ ఐజీగా నియమితులయ్యారు. తన రాజీనామా విషయాన్ని స్వయంగా ఆయనే సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఐపీఎస్ లాండే తన 18 ఏళ్ల పదవీ కాలంలో బీహార్కు సేవలందించారు. ఐపీఎస్ కామ్య మిశ్రా తర్వాత ఐపీఎస్ శివదీప్ లాండే రాజీనామా వార్త సంచలనం సృష్టించింది. గతంలో ఐపీఎస్ కామ్యా మిశ్రా కూడా రాజీనామా చేయగా, ఇంకా ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ వైఖరి ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.వారి భవిష్యత్తు ప్రణాళికలను ఇంకా ఎవరూ వెల్లడించలేదు. అక్టోబరు 2న ప్రారంభించనున్న ప్రశాంత్ కిషోర్ పార్టీలో జాన్ సూరజ్ చేరవచ్చని ఊహాగానాలు చేస్తున్నారు.శివదీప్ లాండే తన పోస్టో ఇలా రాశారు. 'నా ప్రియమైన బీహార్, గత 18 సంవత్సరాలుగా ప్రభుత్వ పదవిలో పనిచేసిన నేను ఈ రోజు ఈ పదవికి రాజీనామా చేశాను. ప్రభుత్వోద్యోగిగా పనిచేసిన కాలంలో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే.. అందుకు క్షమాపణలు చెబుతున్నాను. కానీ నేను బీహార్లోనే ఉంటాను. భవిష్యత్తులో కూడా బీహార్ ప్రస్థానం ప్రారంభిస్తాను." అని రాసుకొచ్చారు. 2006బ్యాచ్కు చెందిన ఐపీఎస్ శివదీప్ లాండే మహారాష్ట్రలోని అకోలాకు చెందినవారు. రైతు కుటుంబానికి చెందిన శివదీప్ స్కాలర్షిప్ సాయంతో చదువుకున్నారు. తర్వాత ఇంజినీరింగ్ పట్టా పొందారు.

# అక్కసుతోనే ఆరోపణలు.. విపక్షాలపై మంత్రి ఆగ్రహం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విపక్ష పార్టీపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వం చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలే కాదు.. ఇవ్వని హామీలను కూడా రేవంత్ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉందన్నారు. మిషన్ భగీరథపై సర్వే చేస్తే 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదని తేలిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రూ. 73 వేల కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించామన్నారు. రూ. 18 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ పక్కాగా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్‌లో రూ. లక్ష కోట్లు, మిషన్ భగీరథ పేరుతో రూ. 15 నుంచి 20 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏమీ చేయలేదని విమర్శించారు. పని చేస్తున్న కాంగ్రెస్‌పై గత పాలకులు బట్టకాల్చి మీద వేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులో గానీ.. వచ్చే నెల మొదటి వారంలో కానీ అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. దార్శనికత ఉండాలి కానీ.. అవకాశవాదం ఉండకూడదన్నారు. ఓరుగల్లు అభివృద్ధిని గత పాలకులు పట్టించు కోలేదని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో రూ. 650 కోట్లు విద్య కోసం ఖర్చుచేసి తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. 119 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ని కట్టించబోతున్నామని మంత్రి చెప్పారు. 25 ఎకరాలలో ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని నిర్మిస్తున్నామన్నారు. రూ. 110 కోట్లతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు.

# తీవ్రవాదుల్లా బీజేపీ నేతల వ్యాఖ్యలు

- రాహుల్‌పై బీజేపీ నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపాటు.
- రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తల ధర్నాలు, ఆందోళనలు
- గాంధీభవన్ వద్ద దిష్టిబొమ్మల దహనం
- బీజేపీ ఆఫీస్ ముట్టడి యత్నం
- ఆందోళనలు ఉధృతం చే స్తాం
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్
- భోగం వేషం వేసే నటి కూడా దారుణంగా మాట్లాడుతోంది: దానం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హుజూరాబాద్, హైదరాబాద్, సెప్టెంబరు 18: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై బీజేపీ నేతలు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్‌లో కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన ధర్నా, నిరసన సభకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ హాజరయ్యారు. రాహుల్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టు, ఢిల్లీ బీజేపీ నేత తర్విందర్‌సింగ్, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు.

సభలో మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రసంగిస్తూ బీజేపీ నేతలు తీవ్రవాదుల్లా మాట్లాడారని, వారి వ్యాఖ్యలు దేశ భద్రత, సమగ్రతకు భంగం కలిగేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ, అమిత్ షాకు చిత్తశుద్ధి ఉంటే బీజేపీ నేతలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆ తర్వాత కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్‌కుమార్‌గౌడ్ విలేకరులతో మాట్లాడారు. రాహుల్‌గాంధీపై ఈగ వాలినా సహించబోమన్నారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాగరాజు, సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

**మోదీ క్షమాపణలు చెప్పాలి: సీతక్క** తక్షణమే రాహుల్‌కు ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించిన ఆందోళనలో సీతక్క పాల్గొన్నారు. మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, గాంధీభవన్ ముందు పార్టీ సీనియర్ నేత వి.హన్మంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి తదితరులు బీజేపీ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి, తర్విందర్‌సింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దానం నాగేందర్ మాట్లాడుతూ.. భోగం వేషం వేసే ఓ నటి కూడా దారుణంగా మాట్లాడు తోందని బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. మరోవైపు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఆధ్వర్యంలో కార్యకర్తలు హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయం ముట్టడికి యత్నించారు. పోలీసులు అడ్డగించడంతో అక్కడే కూర్చుని నినాదాలు చేశారు. అనంతరం బీజేపీ నేతలపై బేగంబజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# హైడ్రా నెక్స్ట్ టార్గెట్ సాగర్‌లో నిర్మాణాలేనా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చెరువులపై అక్రమ నిర్మాణాల కూల్చివేతే లక్ష్యంగా హైడ్రా దూసుకెళ్తోంది. రాష్ట్రంలో చెరువులు, నాళాలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసే పనిలో వేగం పెంచింది హైడ్రా. ఇప్పటికే అనేక అక్రమ నిర్మాణాలు నేలకూలాయి. ప్రస్తుతం కొద్ది రోజులు నిర్మాణాల కూల్చివేతకు గ్యాప్ తీసుకున్న హైడ్రా మళ్లీ విజృంభించేందుకు సిద్ధమైంది. హైడ్రా నెక్స్ట్ ఫోకస్ హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలే. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేశారు. హుస్సేన్‌సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. జలవిహార్ ఆక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ నేతలు అందజేశారు. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరికిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007 లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళ లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. ఈ క్రమంలో జలవిహార్‌కు సంబంధించి ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా నెక్స్ట్ టార్గెట్‌గా జలవిహారం నిలిచింది.

# నాణ్యమైన వైద్యం అందించేందుకు ఫోకస్ చేశారా... లేదా?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో వైద్య పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైద్యం అందక పసిపిల్లలు చనిపోతున్నారంటే తమపైనే ఎదురు దాడి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటుకు కొమ్ముకాస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై అబద్దపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైద్యం అందటం లేదని పసి పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నారు మహప్రభో అంటే బుదరజల్లుతున్నారు అని మాట్లాడతారా.. మీరు ఆరోపించినట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రైవేటుకు కొమ్ముకాయాలనుకుంటే హైదరాబాద్ నగరం చుట్టూ నిర్మాణం అవుతున్న పెద్దాసుపత్రులు, వరంగల్‌లో నడుస్తున్న అతిపెద్ద ఆసుపత్రి, బస్తీ దవాఖానాలు, గ్రామాల్లో క్లినిక్‌లు ఏర్పాటు చేసే వాళ్లమా.. కేసీఆర్ కిట్లు, తల్లి–బిడ్డను ఇంటి దగ్గర దిగబెట్టేలా వాహనాలు, సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవటం, రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్న చోట 33 మెడికల్ కాలేజీల ఏర్పాట్లు జరిగేవా.. మాపై ఎదురు దాడి తర్వాత, ముందుగా మీ పాలనలో ఉన్న లోపాలు సరిదిద్దుకోండి. పోయిన ప్రాణాలు తిరిగి రావు... ఆ తల్లుల కడుపుకోత తీర్చలేము. ప్రజలు కూడా మన బిడ్డలే అని మానవత్వంతో ఆలోచిస్తే మీ ఆలోచించే ధోరణితో పాటు మీ పాలన తీరు కూడా మారుతుంది. ఇప్పటికైనా మరణాలపై రివ్యూ చేశారా... నాణ్యమైన వైద్యం అందించేందుకు ఫోకస్ చేశారా... లేదా" అంటూ ప్రశ్నించారు. మొన్నటి బదిలీల్లో సీనియర్ డాక్టర్లను బదిలీపై పంపారన్న ఆరోపణల్లో వాస్తవం ఉందా లేదా ఇది చెప్పండి. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ దర్యాప్తు చేస్తుంది. మేము మా పరిశోధనలను ప్రజలతో ప్రభుత్వంతో పంచుకుంటాము. ప్రభుత్వం కూడా ఈ ప్రయత్నాలలో పాలుపంచుకోవాలని ప్రతి ఒక్కరి అభివృద్ధికి కృషి చేయాలని నేను అభ్యర్థిస్తున్నాను. నివేదికల ప్రకారం, గాంధీ ఆసుపత్రి నుంచి అనుభవజ్ఞులైన వైద్యుల బదిలీలు జరిగాయి. మరణాల గురించి తగిన సమీక్షలు జరుగుతున్నాయో లేదో మాకు తెలియజేయండి.. మీరు మరణాన్ని సంఖ్యగా చూపేముందు గౌరవనీయమైన ఆరోగ్య మంత్రిని నేను అభ్యర్థిస్తున్నాను. ఒకరి బిడ్డ, ఒకరి తల్లి, మరొకరి భవిష్యత్తు, మరొకరి ప్రేమ గురించి మేము మాట్లాడుతున్నామని అర్థం చేసుకోవాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రైతుల పోరుబాటతో కాంగ్రెస్ వెన్నులో వణుకు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హామీలు అమలు చేయకుండ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికార పార్టీ రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శిస్తూ తన అధికారిక ఎక్స్ ఖాతాలో హరీశ్ ఓ పోస్ట్ చేశారు. "రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో రైతులందరూ సంఘటితమై ఛలో ప్రజాభవన్?కు పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకుపుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడిక్కడ పోలీసు స్టేషన్లలో నిర్బంధిస్తూ వారిపై కక్ష తీర్చుకుంటోంది. రుణమాఫీ కోసం పోరుబాట పట్టిన రైతన్నలను అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య. బీఆర్ఎస్ పార్టీ పక్షాన దీనిని తీవ్రంగాఖండిస్తున్నాం. అరెస్టులు చేసిన రైతులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మాది ఆంక్షలు లేని ప్రభుత్వం, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజా పాలన అంటూ డబ్బా కొట్టుకునే రేవంత్ రెడ్డి ఇదేంటి? ప్రజా భవన్ చుట్టూ ఎందుకు ఇన్ని బారికేడ్లు, ఎందుకు ఇన్ని ఆంక్షలు? ప్రజాభవన్ కు రైతులు తరలివస్తున్నారంటే సీఎంకు ఎందుకు అంత భయం? రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా మొదలైన రైతుల ఉద్యమాన్ని ఎదుర్కోవడం అంటే.. రాజకీయంగా వెకిలి మకిలి, చిల్లర వ్యాఖ్యలు చేసినంత సులువు కాదు. రుణమాఫీ ఏమైందని నిలదీసేందుకు వస్తున్న రైతులకు ఏమని సమాధానం చెబుతావు? రేవంత్ రెడ్డి.. రైతులందరికి 2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, మాట తప్పావు. ఇప్పుడది నీకు, నీ ప్రభుత్వానికి ఉరితాడు కాబోతున్నది. రుణమాఫీ చేసి తీరేదాకా, నిన్ను బీఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు, తెలంగాణ రైతాంగం వదిలిపెట్టదు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. చరిత్రలో ఏనాడూ బాగుపడలేదు" అని హరీశ్ విమర్శించారు.

# మీరు అధికారంలోకి వచ్చేది లేదు

కేటీఆర్‌పై రఘునందన్ రావు ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పై మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని, సెక్రటరీయేట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే కేటీఆర్‌కు ఎందుకు కోపం అని ప్రశ్నించారు. తన తండ్రిదో, చెల్లెదో విగ్రహం పెట్టాలని అనుకున్నట్టుంది.. అందుకే మళ్లీ అధికారంలోకి వస్తే రాజీవ్ గాంధీ విగ్రహం కూల్చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదని అన్నారు. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. కాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి.. ఆ తల్లి ఆత్మను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిందని.. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సకల మర్యాదలతో రాజీవ్ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు తరలిస్తామని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఇష్టమైతే జూబ్లీ హిల్స్‌లోని ఆయన ఇంట్లో పెట్టుకోవాలని అన్నారు. 'గణేశ్ నిమజ్జనం రోజు చెబుతున్నా.. రాసిపెట్టుకో... రాజీవ్ విగ్రహాన్ని సచివాలయం ముందు నుంచి తొలగిస్తాం' అని కేటీఆర్ పేర్కొన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం ఏర్పాటును నిరసిస్తూ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలతో అభిషేకం చేశారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని తాము నిర్ణయించిన స్థలంలో ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రేవంత్ సర్కారు రాజీవ్ విగ్రహం పెట్టిందన్నారు. 'రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టారని అంటున్నావు. కంప్యూటర్‌ను కనిపెట్టిన చార్లెస్ బాబేజ్ ఆత్మ బాధపడుతుందని నీకు తెలియదు'అని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మన దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసింది రాజీవ్ కాదని, 1955లో టాటా గ్రూప్ సంస్థ పరిచయం చేసిందన్నారు. రాష్ట్రంలో సరైన పాలనే లేదని, అలాంటిది కాంగ్రెస్ నేతలు సెప్టెంబర్ 17ను ప్రజా పాలనా దినోత్సవమంటున్నారని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, ఒక్క నెలలో 30 హత్యలు జరిగినట్లు వార్తలు వచ్చాయన్నారు. రాష్ట్రానికి హోం మంత్రిని పెట్టి శాంతిభద్రతలు కాపాడాలన్నారు. 'బిల్లులు చెల్లించక పోలీసుల వాహనాల్లో పెట్రోలు పోయించుకోలేని పరిస్థితి, సర్కారు బడుల్లో చాక్‌పీస్‌లు కొనలేని పరిస్థితి. గురుకులాలు, వసతి గృహాల బిల్లుల పెండింగ్‌తో విద్యార్థులు అవస్థ పడుతున్నారు. నోరుంది కదా అని 9 నెలల పాటు కేసీఆర్‌ను దూషించడమే పనిగా పెట్టుకున్నావ్.. ఇప్పటికైనా పాలనపై దృష్టిపెట్టు' అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు.

# డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డ ఇంజనీరింగ్ విద్యార్థులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈజీ మనీ కోసం భవిష్యత్తును పణంగా పెట్టి డ్రగ్స్ అమ్మకాలు పాల్పడుతున్న ముగ్గురు యువకులు ఎక్సైజ్ డీటీఎఫ్ పోలీసులు పట్టుబడ్డారు. జూబ్లీహిల్స్ మాదాపూర్ రోడ్ నెంబర్ 37లో ముగ్గురు ఇంజనీరింగ్ చదువుతున్న యువకులు 30 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ డ్రగ్స్‌ను అమ్మకాలకు ప్రయత్నిస్తుండగా ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ శిరీష టీం సభ్యులు పట్టుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డ ఇంజనీరింగ్ విద్యార్థులు.. ఎక్కడంటే: వారంతా ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుకుని మంచి ఉద్యోగాలు సంపాదించి సెటిల్ అవ్వాల్సిన వారు జైలు ఊచలు లెక్కిస్తున్నారు. చదువుకుని ఆపై జాబ్ సంపాదించి డబ్బులు సంపాదించడం పెద్ద ప్రాసెస్ అనుకున్నారో ఏమో.. ఈజీ మనీ కోసం చెడు మార్గాన్ని ఎంచుకున్నారు ఆ ఇంజనీరింగ్ విద్యార్థులు. చివరకు డబ్బు సంపాదించకపోగా పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. నగరంలోని మాదాపూర్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈజీ మనీ కోసం భవిష్యత్తును పణంగా పెట్టి డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులు ఎక్సైజ్ డీటీఎఫ్ పోలీసులు పట్టుబడ్డారు. జూబ్లీహిల్స్ మాదాపూర్ రోడ్ నెంబర్ 37లో ముగ్గురు ఇంజనీరింగ్ చదువుతున్న యువకులు 30 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ డ్రగ్స్‌ను అమ్మకాలకు ప్రయత్నిస్తుండగా ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ శిరీష టీం సభ్యులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఒక బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ. 70,000 విలువ ఉంటుంది. అరెస్ట్ అయిన వారిలో ఇంజనీరింగ్ చదువుతున్న చెన్నైకి చరణ్ తేజ్, తోటి విద్యార్థులు కౌశిక్ తూ బోటి, సయ్యద్ సర్ఫరాజ్‌లను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. చెన్నై నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విద్యార్థులకు సప్లై చేస్తున్నటువంటి చెన్నైకి చెందిన సరఫరాజ్‌పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఇతను పరారీలో ఉన్నాడు. డ్రగ్స్ పట్టుకున్న శిరీష టీంను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి అభినందించారు.

# సి ఎం సహాయ నిధికి శ్రీరామ్ ఫైనాన్స్ రూ. కోటి విరాళం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి గారిని బుదవారం సీఎం కార్యాలయంలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వైయస్. చక్రవర్తి ఆధ్వర్యంలో ఆ కంపెనీకి చెందిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె అర్ సి. శేఖర్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కె .శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.ప్రవీణ్ రెడ్డి లతో కూడిన ప్రతినిధి బృందం కలసి రూ. కోటి రూపాయల చెక్ ను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయల చెక్కు అందజేసిన అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వై ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ తమ సంస్థ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సెక్టార్( వ్యాపార రంగంలో )అగ్రగామిగా కొనసాగుతూనే మరోవైపు విపత్తులు సంభవించినప్పుడు తమ బాధ్యతగా సామాజిక దృక్పథంతో అనేక సేవ కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తమ సంస్థ తరఫున ఒక కోటి రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. అలాగే నిన్న మంగళవారం ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కూడా రూ. కోటి చెక్కు ను అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రకృతి విపత్తులో నష్టపోయిన వరద బాధితులు తిరిగి త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వై ఎస్. చక్రవర్తి ఆకాంక్షించారు.

# అన్ని వర్గాలు క్షేమంగా ఉండాలి

- అన్ని వర్గాలు క్షేమంగా ఉండాలి
- గణనాథుని కృప వల్ల రాష్ట్రం సుభిక్షంగా ఉంది
- ముత్తయిదువులచే కుంకుమ పూజ అభినందనీయం
- కళాకారులను ప్రోత్సహించడం హర్షనీయం
- మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గణనాథుని కృపతో రాష్ట్రంలో అన్ని వర్గాలు సుభిక్షంగా ఉండాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్రెడ్డి అన్నారు. ఆశయాలు అతిపెద్ద కాలనీలో పేరొందిన కూకట్ పల్లి టెంపుల్ బస్ స్టాప్ లో కే.పీ.హెచ్.బి. కాలని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సతీమణి...శేరి మమతా గారి ఆధ్వర్యంలో ముత్తయిదువలచే కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని కృపా కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ఎక్కువ నష్టం జరగకుండా బయటపడగలిగామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కె.పి.హెచ్.బి కాలనీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సనాతన ధర్మాన్ని పెంపొందించే విధంగా మన సాంస్కృతిని గౌరవించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఔత్సాహిక కళాకారులలో నెలకొన్న సృజనాత్మకతను వెలికితీయడం అభినందనీయమన్నారు. సంస్కృతిని పెంపొందిస్తూనే కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మంచిని పెంపొందించడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. గణనాథుని దర్శించుకుని కుంకుమ పూజలు పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో... సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవ్ రావు,అరవింద్ రెడ్డి, మేకల మైకల్, రేష్మ, రజిత, జోజమ్మ, దేవ సహాయం రవి, లక్ష్మీనారాయణ,అబ్దుల్ బాకీ, గోవింద గౌడ్, కమిటీ సభ్యులు రాజేష్ గౌడ్,లుంగీ రాజు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, రామకృష్ణ రెడ్డి, లక్ష్మీ, ఆర్ కె, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు గాంధీభవన్‌కు మంత్రి పొంగులేటి

- వారంలో ఇద్దరు మంత్రుల రాక.. రేపటి నుంచే ప్రారంభం
- బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్కరు వచ్చేలా షెడ్యూల్ రూపొందించండి
- టీపీసీసీ అధ్యక్షుడి ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇకపై ప్రతి వారం.. బుధ, శుక్ర వారాల్లో ఎవరైనా ఒక మంత్రి.. గాంధీ భవన్‌లో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్నారు. సదరు మంత్రి.. కార్యకర్తలు, నేతల నుంచి వినతులు స్వీకరించి, పరిష్కరించేందుకు కృషి చేయనున్నారు. ఏ మంత్రి ఏ రోజున అందుబాటులో ఉండాలన్న అంశంపై షెడ్యూల్ రూపొందించాలని గాంధీభవన్ సిబ్బందికి టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. గాంధీభవన్‌లో కార్యకర్తలు, నేతలకు మంత్రి అందుబాటులో ఉండే విధానం. ఈ శుక్రవారం నుంచే ప్రారంభం కానుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోనే ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయంతో పాటు గాంధీభవన్ ప్రాధాన్యతను పెంచేందుకే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు తీసుకున్న రోజునే.. వారంలో రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు రావాలని, నెలలో రెండు సార్లు సీఎం రేవంత్‌రెడ్డి కూడా రావాలని సభా ముఖంగా కోరారు.

# ఎంఎస్ఎంఈ 20 24 పాలసీ తెచ్చిన సర్కార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చిన్న పరిశ్రమలకోసం ఎం ఎస్ ఎం ఈ –2024 పాలసీని తీసుకొచ్చింది తెలంగాణ ప్రభుత్వం. సూక్ష్మ, చిన్న , మధ్యతరహా పరిశ్రమలు నిలదొక్కుకునేలా ఈ పాలసీని రూపొందించింది. ఇప్పటిదాకా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎం ఎస్ ఎం ఈ ఎదురవుతున్న ఇబ్బందులపై అధ్యయనం చేసిన పరిశ్రమల శాఖ 6 అంశాలలో ప్రధానంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించింది. ల్యాండ్, ఫైనాన్స్, రా మెటీరియల్, మానవవనరులు, టెక్నాలజీ, మార్కెటింగ్ విషయాల్లో %మీావీజు%లు ఇబ్బందులు పడుతున్నాయి. కొత్త పాలసీతో ఈ సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. వీటితో పాటు మరో 40 విధానపరమైన నిర్ణయాలతో పరిశ్రమలకు తోడ్పాటునివ్వనుంది. ఎం ఎస్ ఎం ఈ ట్వంటీ ట్వంటీఫోర్ పాలసీలో ఎస్సీ, ఎస్టీలకు మూలధనాన్ని 50 లక్షల నుంచి కోటి రూపాయలకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. మహిళా పారిశ్రామికవేత్తలకు ఈ పాలసీ ద్వారా ఇచ్చే సబ్సిడీని 20 శాతం పెంచారు. ఈ పాలసీ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి ని ప్రభుత్వమే ఇస్తుంది. అవసరమైన పెట్టుబడిని సబ్సిడీ ద్వారా ప్రభుత్వమే సమకూరుస్తుంది. ముడిసరుకును సులువుగా సమకూర్చుకునేలా నిబంధనలు సడలించనుంది. ఐటిఐలు, స్కిల్ యూనివర్సిటీ ద్వారా %మీావీజు%లకు మానవ వనరులు సమకూరుస్తారు. రాష్ట్ర జిడిపిలో ఎంఎస్ ఎం ఈ ల పాత్ర కీలకంగా మారిందన్నారు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క. గత ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ లకు ఆర్భాటంగా రాయితీలు ప్రకటించినా నిధులు కేటాయించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎం ఎస్ ఎం ఈ కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరమన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. పదేళ్ళలో గత ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ లను విస్మరించిందని తమ ప్రభుత్వం వచ్చాక కొత్త పాలసీ తీసుకొచ్చామన్నారు. చిన్న పరిశ్రమలు వృద్ధి చెంది పెద్ద పరిశ్రమలు గా మారడానికి ఈ పాలసీ ఉపయోగపడుతుందన్నారు. ఎం ఎస్ ఎం ఈ లకు ఇచ్చే సబ్సిడీ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అలసత్వం వహించిందనే విమర్శలు ఉన్నాయి.. మరి కాంగ్రెస్ ప్రభుత్వమైనా నిధులు కేటాయించి చిన్న పరిశ్రమలకు ఊతమిస్తుందో లేకపోతే పాలసీ కాగితాలకే పరిమితమవుతుందో చూడాలి మరి.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
శుక్రవారం
20 సెప్టెంబర్ 2024


## ఎన్‌డిఏ 3.0 ప్రభుత్వ పాలనకు

# నూరు రోజులు

### రూ. 15 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు

### రైతులకు మౌలిక సదుపాయాలు.. 100 రోజుల్లో పూర్తి..!



**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినమైన సెప్టెంబర్ 17తో ఎన్‌డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకుంది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు ముందే, 100 రోజుల అజెండాను ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి నిర్ణయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యాలు వివరించారు. ఇందుకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుంటూ వెళ్లిపోయారు మరిన్ని వివరాలలోకి వెళితే....**

జూన్‌లో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి దాదాపు రూ. 15 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రకటించింది. మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వంరూ. 3 లక్షల కోట్లు కేటాయించింది, 49,000 కోట్లతో దాదాపు 25,000 గ్రామాలను రోడ్డు నెట్‌వర్క్‌లకు అనుసంధానం చేసింది. 50,600 కోట్లతో దేశవ్యాప్తంగా ప్రధాన రహదారులను విస్తరించాలని కేంద్రం నిర్ణయించింది. గత పదేళ్లలో ఇళ్లు, టాయిలెట్లు, గ్యాస్ కనెక్షన్లు, త్రాగునీరు, విద్యుత్తు, ఉచిత ఆహార ధాన్యాలు, ఆరోగ్యం అందించింది . వచ్చే ఎన్నికల వరకు దేశంలో ఇల్లు లేని వారు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయనున్నట్లు ఇప్పటికే కేంద్రం నిర్ణయం తీసుకుంది. మో డీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకువచ్చిందన్నది విశ్లేషకుల భావన . అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటమే .... ప్రజలు వాటికి సాక్ష్యాలుగా నిలిచచారన్నది వాస్తవం రూ. 76,000 కోట్లతో మహారాష్ట్రలోని వాధ్వన్‌లో మెగా పోర్ట్‌ను నిర్మించనున్నారని చెప్పారు. ఇది ప్రపంచంలోనే టాప్ 10 పోర్టులలో ఒకటిగా మారనుందన్నది వాస్తవం

మోదీ ప్రభుత్వం 3.0లో తొలి 100 రోజుల్లో దాదాపు రూ.15 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, భద్రత, ఇంధనం, సాంకేతికత వంటి అనేక రంగాలలో ఈ ప్రాజెక్టులకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 25,000 గ్రామాలను రోడ్డు నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజులలో రూ. 3 లక్షల కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఆమోదించింది. వీటిలో 25,000 గ్రామాలను రహదారి నెట్‌వర్క్‌తో అనుసంధానించారు. మహారాష్ట్రలోని వాధావన్‌లో ఓడరేవు నిర్మాణం ఉన్నాయి.

ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఏడాది జూన్ 9న వరుసగా మూడోసారి పదవీ బాధ్యతలు స్వీకరించారు. విధానపరంగా స్థిరత్వాన్ని అందించడంపై మోదీ ప్రభుత్వం దృష్టి సారించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి వెన్నుచూపని విదేశాంగ విధానం కలిగిన ప్రభుత్వాన్ని ప్రపంచం చూస్తోంది. ప్రధాన భావనను పలుచన చేయకుండా అధిగమించడానికి కొన్ని మార్పులను అనుసరించడానికి అనువైన విధానాన్ని అవలంబించారు. దేశ ప్రజ సంక్షేమంతోపాటు, ఆర్థిక అభివృద్ధికి ఊతం ఇచ్చే ఎన్నిక సంస్కరణలు తీసుకువచ్చారు. దీనికి ఉదాహరణగా గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ , ఇందులో సంఘర్షణలను తగ్గించడానికి 140 మార్పులు చేశారు.



76,200 కోట్ల రూపాయల వ్యయంతో మహారాష్ట్రలోని భారీ వాధావన్ ఓడరేవుకు ఎన్‌డిఎ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇది ప్రపంచంలోని టాప్ 10 పోర్టులలో ఒకటిగా నిలవనుంది. ప్రధాన్ మంత్రి గ్రామీణ సడక్ యోజన-4 కింద, రూ. 49,000 కోట్ల కేంద్ర సహాయంతో 25,000 గ్రామాలను మెటల్ రోడ్లతో అనుసంధానించడానికి 62,500 కి.మీ రోడ్లు, వంతెనల నిర్మాణానికి అప్‌గ్రేడేషన్ ఆమోదించింది. వీటిలో చాలా గ్రామాల జనాభా 100 లోపు ఉంది.

రూ. 50,600 కోట్ల పెట్టుబడితో భారతదేశ రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఆమోదించింది. ఇందులో 936 కి.మీ విస్తరించి ఉన్న ఎనిమిది జాతీయ హై-స్పీడ్ రోడ్ కారిడార్ ప్రాజెక్టుల ఆమోదం కూడా ఉంది. లడఖ్‌ను హిమాచల్ ప్రదేశ్‌ను కలిపే షింఖున్-లా సొరంగం నిర్మాణ పనులను ప్రారంభించడానికి ప్రధాని మోదీ మొదటి విడత ఆమోదం లభించింది. రైలు మార్గంలో వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం ఎనిమిది కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీని ద్వారా 4.42 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

కొత్త జాతీయ సహకార విధానానికి సంబంధించిన ముసాయిదాను జాతీయ స్థాయి కమిటీ తయారు చేసి తుదిరూపు దాల్చుతోంది. ప్రభుత్వం 'అగ్రిసూర్' అనే కొత్త ఫండ్‌ను కూడా ప్రారంభించింది. ఇది వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు సృష్టించనుంది. వ్యవసాయ రంగంలో స్టార్టప్‌లు, గ్రామీణ పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. మౌలిక సదుపాయాల తోపాటు, ప్రభు త్వం వ్యవ సాయంపై కూడా దృష్టి సారించింది. ఈ కాలంలో ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర, ఉల్లి, బాస్మతి బియ్యంపై కనీస ఎగుమతి ధర ( తొలగించడం, కనీస ఎగుమతి ధర తొలగించడం వంటివి చేసింది. ముడి తాటి, సోయాబీన్, పొద్దుతిరుగుడు నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచింది. ఈ 100 రోజులలో, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 17వ విడత విడుదల చేయడం జరిగింది.


దీంతో పాటు మధ్యతరగతి వారికి రూ.7 లక్షల వరకు ఆదాయంపై ఎలాంటి పన్ను లేకుండా ఉపశమనం కల్పించారు. స్టార్టప్‌లకు ఉపశమనం ఇస్తూ ఏంజెల్ పన్ను రద్దు చేసింది మోదీ సర్కార్. ముద్ర రుణ పరిమితిని




రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచారు. అదే సమయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 3 కోట్ల ఇళ్లు మంజూరయ్యాయి. యువత ఉపాధి, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు రూ.2 లక్షల కోట్ల ప్యాకేజీని ప్రకటించారు.మోదీ ప్రభుత్వం 3.0 అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లో 11 లక్షల మంది కొత్త లఖ్‌పతి దీదీలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఇప్పటి వరకు, వార్షిక ఆదాయం రూ.లక్ష కంటే ఎక్కువ ఉన్న 1 కోటి లఖపతి దీదీలకు సర్టిఫికెట్లు అందించారు. దీనితో పాటు, మోదీ ప్రభుత్వం 3.0 లో, 70 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లు అందరికీ రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను అందించాలని ఇటీవలె ప్రకటించింది.

- సత్యగోపాల్, హైదరాబాద్

## మధ్యతరగతి ప్రజలకు లబ్ధి




మోదీ 3.0 సర్కారు పాలనలో మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చే పథకాలు అమలు చేస్తున్నట్లు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చెప్పారు. మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ 100 రోజుల పాలనలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. మోదీ సర్కారు మూడోసారి కొలువుదీరి 100 రోజులు పూర్తయిన సందర్భంగా అమిత్ షా, కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తమ ప్రభుత్వం సాధించిన విజయాలను వెల్లడించారు. తొలి 100 రోజుల్లోనే 14 రంగాల్లో రూ.15 లక్షల కోట్ల విలువైన పాలసీలను అమలు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రూ.30,700 కోట్ల విలువైన మెట్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామన్నారు. రూ.28,600 కోట్ల పెట్టుబడితో 12 పారిశ్రామిక కారిడార్లకు ఆమోదం తెలిపామని.. తద్వారా అంతర్జాతీయ తయారీ రంగానికి భారత్ కేంద్ర బిందువుగా మారనుందని చెప్పారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు పబ్లిక్ పరీక్ష చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. ఆదాయ పన్ను పరిమితిని రూ.7 లక్షలకు పెంచామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణ గృహ నిర్మాణ రంగానికి రూ.2.30 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు.

## పట్టాలెక్కిన 15 వందే భారత్ రైళ్ళు



మోదీ ప్రభుత్వం మొదటి 100 రోజుల్లో సుమారు రూ. 3 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. అందులో ముఖ్యంగా రోడ్ల విస్తరణ, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, 8 కొత్త రైల్వే లైన్లు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాల అభివృద్ధి వంటి మౌళిక సౌకర్యాలకు సంబంధించిన ప్రాజెక్టులే ఎక్కువగా ఉన్నాయి. అదే సమయంలో 15 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల రైలు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయి. పారిశ్రామికంగా 12 స్మార్ట్ సిటీల అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం అందులో భాగంగానే తెలంగాణలో జహీరాబాద్, ఏపీలో ఓర్వకల్, కొప్పర్తి ప్రాంతాలను కేంద్రం ఎంపిక చేసింది.






# ప్రత్యర్థి ఎవరైనా.. లక్ష్యం ఒక్కటే

- కొత్త వ్యూహమేమీ లేదు
- బంగ్లాదేశ్‌తో సిరీస్‌పై కెప్టెన్ రోహిత్

చెన్నై: టెస్టు ఫార్మాట్‌లో ఇటీవలి బంగ్లాదేశ్ ప్రదర్శన కారణంగా తమ వ్యూహాలేమీ మారవని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తేల్చిచెప్పాడు. ఇటీవల పాక్‌తో జరిగిన రెండు టెస్టులను బంగ్లా క్లీన్‌స్వీప్ చేసిన విషయం తెలిసిందే. అలాగే ఆ జట్టు బౌలర్లు కూడా విశేషంగా రాణిస్తున్నారు. కానీ ఈ విషయంలో పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రోహిత్ భావిస్తున్నాడు. 'భారత్‌ను ఓడించాలని ప్రతీ జట్టు కోరుకుంటుంది. అలాగే భావించనీయండి. మా దృష్టంతా మ్యాచ్‌లను గెలవడంపైనే ఉంటుంది. ప్రతీ అగ్రశ్రేణి జట్టుతో మేం క్రికెట్ ఆడాం. కాబట్టి ఈసారి ప్రత్యేక ప్రణాళికలతో బరిలోకి దిగాల్సిన అవసరం లేదు. అలాగే ప్రత్యర్థి జట్ల బౌలర్ల గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఇద్దరు ముగ్గురు కొత్తవారు బంగ్లా జట్టులో ఉన్నారు. వారి పని వారిని చేసుకోనీయండి. మేం మా గేమ్‌ప్లాన్‌పై ఫోకస్ పెడతాం. ఇక ఊపిరి సలపని క్రికెట్ కారణంగా జట్టులోని ఉత్తమ బౌలర్లు ప్రతీ సిరీస్‌లోనూ ఆడాలంటే కష్టం. అందుకే అప్పుడప్పుడు వారికి విశ్రాంతివ్వడం అవసరం. అలాగే దేశవాళీల్లో యువ బౌలర్లు విశేషంగా రాణిస్తూ అవకాశం కోసం చూస్తున్నారు' అని రోహిత్ తెలిపాడు. మరోవైపు ఆసీస్‌తో సిరీస్ కోసం బంగ్లా మ్యాచ్‌లను సన్నాహకంగా తీసుకోవడం లేదని, డబ్ల్యూటీసీ పాయింట్లు గెలవాలంటే తమకు ప్రతీ మ్యాచ్ కీలకమేనని గుర్తుచేశాడు.



# శతక్కొట్టిన అశ్విన్.. గట్టెక్కిన భారత్

టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెంచరీతో చెలరేగాడు. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా గురువారం చెన్నై వేదికగా ప్రారంభమైన తొలి మ్యాచ్‌లో లోకల్ భాయ్ అశ్విన్ శతకంతో టీమిండియాను ఆదుకున్నాడు. 144 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును రవీంద్ర జడేజాతో కలిసి అశ్విన్ గట్టెక్కించాడు. ఈ క్రమంలో 108 బంతుల్లో అశ్విన్ సెంచరీ సాధించాడు. అశ్విన్‌కు ఇది 6వ టెస్ట్ సెంచరీ. చెపాక్ మైదానంలో వరుసగా రెండో టెస్ట్ శతకం. మరోవైపు రవీంద్ర జడేజా.. అశ్విన్‌కు అండగా నిలించాడు. వన్డే తరహా బ్యాటింగ్‌తో బౌండరీలు బాదుతూ బంగ్లాదేశ్ బౌలర్లపై విరుచుకుపడ్డ ఈ జోడీ.. భారత్‌ను గట్టెక్కించింది. ఏడో వికెట్‌కు అజేయంగా 195 పరుగులు జోడించారు.

### టాప్-3 అట్టర్ ఫ్లాప్

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. బంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహమూద్ నిప్పులు చెరగడంతో తొలి 10 ఓవర్లలోనే రోహిత్ శర్మ(6), శుభ్‌మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6)ల వికెట్లు కోల్పోయింది. 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టును యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ ఆదుకున్నారు. ఆచితూచి బ్యాటింగ్ చేసిన ఈ జోడీ తొలి సెషన్‌ను 88/3తో ముగించింది. లంచ్ బ్రేక్ అనంతరం రిషభ్ పంత్(39) ఔటవ్వగా.. యశస్వి జైస్వాల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి పోరాడుతున్న అతన్ని నహిద్ రాణా క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్లోనే కేఎల్ రాహుల్(16)ను హసన్ మీరాజ్ ఔట్ చేయడంతో 114 పరుగులకే భారత్ 6 వికెట్లు కోల్పోయింది. దాంతో టీమిండియా ఆలౌట్ అవుతుందని అంతా అనుకున్నారు.

### ఆదుకున్న లోకల్ భాయ్..

కానీ ఈ పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన లోకల్ భాయ్ అశ్విన్ అటాకింగ్ బ్యాట్‌తో బంగ్లా బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మరోవైపు జడేజా కూడా బ్యాట్‌కు పనిచెప్పడంతో బంగ్లా బౌలర్లు ఒత్తిడికి గురయ్యారు. క్విక్ సింగిల్స్‌తో పాటు వీలు చిక్కిన బంతిని ఈ జోడీ బౌండరీకి తరలించింది. దాంతో భారత్ 228/6 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్‌లో భారత బ్యాటర్లు మరింత దూకుడుగా ఆడారు. అశ్విన్ 58 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జడేజా 73 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. అనంతరం ఇదే సమన్వయంతో బ్యాటింగ్ చేసిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. అశ్విన్ సెంచరీ పూర్తి చేసుకున్న కాసేపటికే అంపైర్లు తొలి రోజు ఆట ముగిసినట్లు ప్రకటించారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు చేసింది.

### చరిత్ర సృష్టించిన రవిచంద్రన్ అశ్విన్







టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో 100 వికెట్లతో పాటు 1000 పరుగులు చేసిన తొలి ఆఫ్ స్పిన్నర్‌గా చరిత్రకెక్కాడు. బంగ్లాదేశ్‌తో చెన్నై వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో సెంచరీ చేయడం ద్వారా అశ్విన్ (112 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 102 బ్యాటింగ్) ఈ ఫీట్ సాధించాడు. ఓవరాల్‌గా రవీంద్ర జడేజా తర్వాత ఈ ఘనతను అందుకున్న రెండో క్రికెటర్‌గా నిలిచాడు. ఈ ఏడాది ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో జడేజా 100 వికెట్లతో పాటు 1000 పరుగులు చేసిన తొలి ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు. తాజాగా ఈ జాబితాలోకి అశ్విన్ చేరాడు. డబ్ల్యూటీసీ అరంగేట్ర సీజన్ నుంచి ఆడుతున్న అశ్విన్ 1000 ప్లస్ రన్స్‌తో పాటు 174 వికెట్లు తీసాడు. మరోవైపు రవీంద్ర జడేజా 1600 ప్లస్ పరుగులతో పాటు 102 వికెట్లు తీసాడు. అంతేకాకుండా ఈ శతకంతో అశ్విన్ పలు రికార్డులను నమోదు చేశాడు. ఇది అశ్విన్‌కు 6వ టెస్ట్ సెంచరీ కాగా.. చెన్నై వేదికగా వరుసగా రెండోది. అంతర్జాతీయ క్రికెట్‌లో 30కిపైగా ఐదు వికెట్ల ఘనతలతో పాటు 6 శతకాలు సాధించిన ఏకైక ప్లేయర్‌గా అశ్విన్ రికార్డ్ సాధించాడు. ఇప్పటి వరకు 101 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన అశ్విన్.. 500 ప్లస్ వికెట్లతో పాటు 6 శతకాలు, 14 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. 36 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకోవడంతో పాటు 8 సార్లు 10 వికెట్ల ఘనతను అందుకున్నాడు. అశ్విన్ శతకంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 80 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు చేసింది.

144 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న భారత జట్టును రవీంద్ర జడేజా(117 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 86 బ్యాటింగ్)తో కలిసి అశ్విన్ ఆదుకున్నాడు. ఈ ఇద్దరూ ఏడో వికెట్‌కు అజేయంగా 195 పరుగుల రికార్డ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అశ్విన్.. తనకు అచ్చొచ్చిన మైదానంలో అటాకింగ్ గేమ్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కోహ్లీ, రోహిత్, పంత్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ దారుణంగా విఫలమైన వికెట్‌పై అసాధారణ బ్యాటింగ్‌తో భారత్‌కు భారీ స్కోర్ అందించాడు.

# చరిత్ర సృష్టించిన జైస్వాల్




చెపాక్ వేదికగా భారత్-బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. ఊహించనట్లుగానే పాకిస్థాన్‌ను ఓడించిన కొత్త ఉత్సాహంతో బంగ్లాదేశ్ బరిలోకి దిగి నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకుంటుంది. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో మొదటి రోజు ఆటలో తొలి రెండు సెషన్లలో భారత్‌పై బంగ్లా పైచేయి సాధించింది. టీ విరామానికి టీమిండియా 48 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. క్రీజులో రవిచంద్రన్ అశ్విన్ (21 నాటౌట్), రవీంద్ర జడేజా (7) ఉన్నారు. మొదటి ,రెండు సెషన్‌లలో భారత్ సరిగ్గా 88 పరుగులు చేసి మూడు వికెట్లు కోల్పోయింది. అయితే బంగ్లాదేశ్‌కు భారత్ ఈ మాత్రం అయినా పోటీ ఇస్తుందంటే అది యశస్వీ జైస్వాల్ అర్ధశతక (56బీ 118 బంతుల్లో, 9 ఫోర్లు) పోరాటమే. ప్రిన్స్ గిల్ మామూలోడు కాదు.. డకౌట్లలోనూ రికార్డులే! ప్రిన్స్ గిల్ మామూలోడు కాదు.. డకౌట్లలోనూ రికార్డులే! టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన టీమిండియా పది ఓవర్లలోపే మూడు వికెట్లు కోల్పోయింది. హసన్ మహ్మద్ నిప్పులు చెరిగే బంతులకు కెప్టెన్ రోహిత్ శర్మ (6బీ 19 బంతుల్లో, 1 ఫోర్), శుభ్‌మన్ గిల్ (డకౌట్), విరాట్ కోహ్లి (6బీ 6 బంతుల్లో) వరుసగా పెవిలియన్‌కు చేరారు. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన పంత్ (39బీ 52 బంతుల్లో, 6 ఫోర్లు)తో కలిసి జైస్వాల్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. నాలుగో వికెట్‌కు పంత్‌తో కలిసి 62 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. లంచ్ విరామం తర్వాత పంత్ ఔటైనప్పటికీ కేఎల్ రాహుల్ (16బీ 52 బంతుల్లో, 1 ఫోర్)తో కలిసి జైస్వాల్ స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు. నిలకడగా ఆడుతూ అర్ధశతకం సాధించాడు. టెస్టు ఫార్మాట్‌లో ఆడిన 17 ఇన్నింగ్స్‌ల్లో జైస్వాల్‌కు ఇది అయిదో హాఫ్ సెంచరీ. మూడు శతకాలు కూడా సాధించాడు. అయితే ఈ క్రమంలో జైస్వాల్ అరుదైన రికార్డు సాధించాడు. ఈ ఏడాది క్యాలెండ్ ఇయర్‌లో టెస్టుల్లో అత్యధిక పరుగులు సాధించిన రెండో ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు. బంగ్లాతో తొలి టెస్టు ప్రారంభానికి ముందు నాలుగో స్థానంలో ఉన్న జైస్వాల్ ఇద్దరిని అధిగమించి రెండో స్థానానికి ఎగబాకాడు. ఈ జాబితాలో అగ్రస్థానంలో జో రూట్ (20 ఇన్నింగ్స్‌ల్లో- 986 పరుగులు) ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో యశస్వీ జైస్వాల్ (12 ఇన్నింగ్స్‌ల్లో- 796 పరుగులు), కామిందు మెండిస్ (10 ఇన్నింగ్స్‌ల్లో- 748 పరుగులు), ఒలీ పోప్ (11 ఇన్నింగ్స్‌ల్లో- 745 పరుగులు) ఉన్నారు. జైస్వాల్ ఇదే జోరు కొనసాగిస్తే రూట్ స్కోరు అధిగమించడం ఖాయమే. బంగ్లాతో రెండు, న్యూజిలాండ్‌తో మూడు టెస్టులుబీ ఆస్ట్రేలియాతో జరిగే అయిదు టెస్టుల సిరీస్‌లో నాలుగు టెస్టులను భారత్ ఈ ఏడాదే ఆడనుంది. ఈ మ్యాచ్‌ల్లో జైస్వాల్ టాపర్‌గా నిలవడం ఖాయమే!

## ఇండియా-డీ జట్టుపై
# ఇండియా-ఏ జయభేరి

- 186 పరుగుల తేడాతో విజయం
- వీరోచిత ఇన్నింగ్స్ ఆడిన తెలుగుతేజం రిక్కీ భుయ్
- సెంచరీతో కదంతొక్కిన యువ ఆటగాడు
- ఇండియా- సీ, బీ మ్యాచ్ డ్రా



(అనంతపురం, సెప్టెంబర్ 15): దులీప్ ట్రోఫీలో ఇండియా- ఏ జట్టు విజయభేరి మోగించింది. ఆదివారం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఇండియా-డీతో జరిగిన మ్యాచ్‌లో 186 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. తెలుగు తేజం రిక్కీ భుయ్ వీరోచిత ఇన్నింగ్స్‌తో సెంచరీ సాధించినా.. అతనికితోడు ఎవరూ క్రీజ్‌లో నిలబడకపోవడంతో డీ జట్టు 301 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఏ -జట్టులో ఆల్ రౌండర్ సామ్స్ ములానీ 89 పరుగులతో పాటు తొలి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్, రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీయడంతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఇండియా -సీ, బీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. 8 వికెట్లతో పాటు 38 పరుగులు సాధించిన అన్షుల్ కాంబోజ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎన్నికయ్యాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎన్నికైన వారికి అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ అవార్డులను అందజేశారు.

### సెంచరీతో కదంతొక్కిన రిక్కీ భుయ్...

488 పరుగుల విజయలక్ష్యంతో బరిలో దిగిన ఇండియా -డీ జట్టు ఓవర్‌నైట్ స్కోర్ 62/1తో ప్రారంభించింది. యష్‌దుబే, రిక్కీ భుయ్‌లు నెమ్మదిగా పరుగులు రాబట్టే ప్రయత్నం చేశారు. యష్ దుబే 94 బంతుల్లో 5 బౌండరీల సహాయంతో 37 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. సెకండ్ డౌన్‌లో వచ్చిన దేవదత్ పడిక్కల్ కేవలం ఒక పరుగు చేసి సామ్స్ ములానీ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఈ దశలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, రిక్కీ భుయ్‌లతో జతకలిశారు. వీరిద్దరూ అవకాశం దొరికినప్పుడుల్లా బంతులను బౌండరీలుగా మలిచారు. రిక్కీ భుయ్ 195 బంతులు ఎదుర్కొని 14 బౌండరీలు, 3 భారీ సిక్సర్ల సహాయంతో 113 పరుగులు చేశాడు. 41 పరుగులు చేసి శ్రేయస్ అయ్యర్ 41(8 ఫోర్లు) చేశాడు. శ్రేయస్ అవుటయ్యాక వికెట్ కీపర్ సంజు సామ్సన్, రిక్కీ భుయ్‌లు కాసేపు అలరించారు. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. రిక్కీ భుయ్ దూకుడు తగ్గలేదు. చూడచక్కని షాట్లతో అందరినీ అలరించాడు.

# ధోనీ తర్వాత రోహిత్ శర్మ

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా చెన్నై వేదికగా గురువారం ప్రారంభమైన తొలి మ్యాచ్‌తో రోహిత్ శర్మ సారథిగా అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత బంగ్లాదేశ్‌తో మూడు ఫార్మాట్లు ఆడిన రెండో భారత్ సారథిగా నిలిచాడు. బంగ్లాదేశ్‌తో ఓ టెస్ట్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ సారథ్యం వహించడం ఇదే తొలిసారి. 2015లో బంగ్లాదేశ్‌తో ఆటగాడిగా తొలి టెస్ట్ మ్యాచ్ ఆడిన రోహిత్ శర్మ.. 2019లో రెండు టెస్టుల సిరీస్ ఆడాడు. గాయంతో 2017లో బంగ్లాదేశ్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. 2017-2021 వరకు విరాట్ కోహ్లీకి డిప్యూటిగా వ్యవహరించిన రోహిత్ శర్మ.. అతని గైర్హాజరీలో జట్టును నడిపించాడు. 2018లో నిదహాస్ ట్రోఫీ, ఆసియాకప్‌లకు కోహ్లీ దూరంగా ఉండగా.. రోహిత్ టీమిండియాను నడిపించాడు. దినేశ్ కార్తీక్ సంచలన బ్యాటింగ్‌తో నిదహాస్ ట్రోఫీలో టీమిండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆఖరి బంతిని సిక్సర్‌గా తరలించి దినేశ్ కార్తీక్ చిరస్మరణీయ విజయాన్నందించాడు. 2018 ఆసియాకప్‌కు కోహ్లీ దూరంగా ఉండగా.. రోహిత్ సారథిగా వ్యవహరించాడు. 2022లో టీమిండియా పూర్తి స్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు అందుకున్నప్పటికీ.. గాయంతో బంగ్లాదేశ్ పర్యటన 2022కు దూరమయ్యాడు. దాంతో అతని స్థానంలో కేఎల్ రాహుల్ జట్టును నడిపించాడు. ఇప్పటి వరకు బంగ్లాదేశ్‌పై రోహిత్ 6 వన్డేలతో పాటు ఏడు టీ20లు, ఒక టెస్ట్ మ్యాచ్‌కు సారథిగా వ్యవహరించాడు. ధోనీ మాత్రం 11 వన్డేలు, 5 టీ20లు, ఒక టెస్ట్‌కు కెప్టెన్సీ చేశాడు. విరాట్ కోహ్లీ, సౌరవ్ గంగూలీ, రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్, కేఎల్ రాహుల్‌లు బంగ్లాదేశ్‌తో రెండు ఫార్మాట్లలోనే కెప్టెన్‌గా వ్యవహరించారు. బంగ్లాదేశ్‌తో కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ ఒక్క టీ20 మ్యాచ్ ఆడలేదు. గంగూలీ, ద్రవిడ్, సెహ్వాగ్‌లు రెండు ఫార్మాట్స్‌లో మాత్రమే బంగ్లాదేశ్‌తో కెప్టెన్‌గా వ్యవహరించారు. రాహుల్ కూడా టీ20ల్లో కెప్టెన్‌గా బంగ్లాదేశ్‌తో ఆడలేదు.



**టాపార్డర్ విఫలం:** చెన్నై వేదికగా జరుగుతున్న తాజా టెస్ట్‌లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. బంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహ్మూద్(4/35) ధాటికి భారత్ 144 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. ఆదిలోనే 3 వికెట్లు కోల్పోయింది. రోహిత్ శర్మ(6), శుభ్‌మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6) వరుసగా పెవిలియన్ చేరడంతో 34 పరుగులకే భారత్ మూడు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 9 ఫోర్లతో 56), రిషభ్ పంత్(52 బంతుల్లో 6 ఫోర్లతో 39) నాలుగో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. నిలకడగా ఆడుతున్న పంత్‌ను హసన్ మహ్మూద్ ఔట్ చేయడంతో కీలక భాగస్వామ్యానికి తెరపడింది. హాఫ్ సెంచరీ పూర్తయిన వెంటనే నహీద్ రాణా బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్ వెనుదిరగ్గా.. కేఎల్ రాహుల్(16)ను హసన్ మీరాజ్ ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన జడేజా(7 బ్యాటింగ్), అశ్విన్(21 బ్యాటింగ్) ఆచితూచి ఆడుతున్నారు.




# మరోసారి డకౌట్

- ముగిసిన శ్రేయస్ అయ్యర్ కెరీర్?

టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ మరోసారి విఫలమయ్యాడు. అనంతపురం వేదికగా ఇండియా-బీతో జరుగుతున్న మ్యాచ్‌లో డకౌట య్యాడు. అయిదు బంతులు ఎదుర్కొని ఖాతా తెరవకుండా పెవిలియన్‌కు చేరుకున్నాడు. రాహుల్ చాహర్ వేసిన బంతిని షాట్‌కు యత్నించి నితీశ్ కుమార్ రెడ్డి చేతికి చిక్కాడు. దులీప్ ట్రోఫీలో ఇండియా-డీ జట్టుకు శ్రేయస్ సారథి బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ టోర్నీలో శ్రేయస్ డకౌటవ్వడం ఇది రెండోసారి. ఇండియా-ఏతో జరిగిన మ్యాచ్‌లోనూ శ్రేయస్ డకౌటైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రేయస్ అయ్యర్ టెస్టు కెరీర్ భవితవ్యంపై చర్చ మొదలైంది. నెట్టింట్లో అయ్యర్‌పై దారుణంగా విమర్శలు వస్తున్నాయి. ఈ దులీప్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ వరుసగా 9, 54, 0, 41, 0 స్కోరు మాత్రమే చేశాడు. అయిదు ఇన్నింగ్స్‌ల్లో రెండు సార్లు డకౌటై రెండుసార్లు మాత్రమే రెండంకెల స్కోరు అందుకున్నాడు. అంతకుముందు తమిళనాడు వేదికగా జరిగిన బుచ్చిబాబు టోర్నమెంట్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన అతను 2, 22 పరుగులే చేసి నిరాశపరిచాడు. భారత టెస్టు జట్టులో చోటు, సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయిన శ్రేయస్‌కు దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ ఎంతో కీలకం. టీమిండియా టెస్టు జట్టులోకి తిరిగి చోటు సంపాదించాలంటే ఈ దేశవాళీ టోర్నీలో పరుగుల వరద పారించాల్సి ఉంది. కానీ శ్రేయస్ అయ్యర్ వరుసగా విఫలమవుతున్నాడు. ఈ నేపథ్యంలో శ్రేయస్ టెస్టు కెరీర్‌ను ముగిసిందని నెట్టింట ట్రోల్స్ వస్తున్నాయి. వచ్చే ఏడాది ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ 10 టెస్టులు ఆడనుంది.



## చైనా ఓపెన్‌లో
# మాళవిక సంచలనం

(చైనా): పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత, వరల్డ్ నెంబర్ 7 గ్రెగోరియా (ఇండోనేసియా)కు భారత షట్లర్ మాళవిక బన్సోడ్ చైనా ఓపెన్‌లో షాకిచ్చింది. బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో మాళవిక 26-24, 21-19తో గ్రెగోరియాను చిత్తు చేసింది. మాళవిక కెరీర్‌లో ఇదే అతిపెద్ద విజయం. మిగతా భారత షట్లర్లలో ఆకర్షి, సామియా, కిరణ్ జార్జ్, డబుల్స్‌లో గాయత్రి-ట్రీసా జోడీ, మిక్స్‌డ్‌లో సిక్కి-సుమిత్ జంట తొలిరౌండ్లోనే నిష్క్రమించారు.

# సైక్లిస్ట్ విజయ్ అరుదైన ఘనత



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): లద్దాఖ్ రాండనీర్స్ సైక్లింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహించిన 200 కిలోమీటర్ల సైక్లింగ్ ఈవెంట్‌ను హైదరాబాద్ సైక్లిస్ట్ ఎస్.టి.పి విజయ వంతంగా పూర్తి చేశాడు. సముద్ర మట్టానికి 11,800 అడుగుల ఎత్తులో జరిగిన ఈ ప్రపంచ ఎత్తయిన బీఆర్ఎం సైక్లింగ్ ఈవెంట్‌లో ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించి విజయకృష్ణ లక్ష్యాన్ని చేరాడు. ఇక, ఇదే ఈవెంట్‌లోని 400 కి.మీ. విభా గంలో పాల్గొన్న హైదరాబాదీలు శశికాంత్, ఈఏఎస్ రెడ్డి లక్ష్యాన్ని చేరుకోలేకపోయారు.

# 'పంజాబ్' చీఫ్ కోచ్ పాటింగ్



న్యూఢిల్లీ: ఐపీఎల్ జట్టు పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్‌గా రికీ పాంటింగ్ నియమితుడయ్యాడు. ట్రెవర్ బేలిస్ స్థానంలో నాలుగేళ్లపాటు అతడు కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడని పంజాబ్ యాజమాన్యం బుధవారం ప్రకటించింది. కాగా, ఏడేళ్లుగా ఢిల్లీ క్యాపిటల్స్‌కు పాంటింగ్ సేవలందించాడు. పంజాబ్ ఇప్పటిదాకా ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ నెగ్గలేదు. 2014లో ఫైనల్ చేరినా రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది.

# సౌతాఫ్రికాకు అఫ్ఘానిస్థాన్ ఝలక్



షార్జా: తొలి వన్డేలో దక్షిణాఫ్రికాకు అఫ్ఘాని స్థాన్ షాకిచ్చింది. మూడు వన్డేల్లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో అఫ్ఘానిస్థాన్ ఆరు వికెట్లతో విజయం సాధించింది. తొలుత సౌతా ఫ్రికా 33.3 ఓవర్లలో 106 పరుగులకే కుప్ప కూలింది. వియాన్ ముల్డెర్ (52) హాఫ్ సెంచరీతో ఆదుకున్నాడు. ఫజల్‌హక్ ఫారూఖీ (4/35) నాలుగు, ఘజన్‌ఫర్ (3/20) మూడు వికెట్లు పడగొట్టారు. స్వల్ప లక్ష్యాన్ని అఫ్ఘానిస్థాన్ 26 ఓవర్లలో 107/4 స్కోరుతో ఛేదించింది. గుల్బదిన్ (34 నాటౌట్), అజ్మతుల్లా (25 నాటౌట్) రాణించారు. అంతర్జాతీయ క్రికెట్ అన్ని ఫార్మాట్లలో సఫారీలపై అఫ్ఘానిస్థాన్‌కు ఇది తొలి విజయం కావడం విశేషం.

## ఎదురులేని మన జట్లు చెస్ ఒలింపియాడ్‌లో ఏడో గెలుపు




బుడాపెస్ట్: చెస్ ఒలింపియాడ్‌లో భారత మహిళలు, పురుషుల జట్లు అప్రతిహత విజయాలతో దూసుకుపోతున్నాయి. వరుసగా ఏడో రౌండ్‌లోనూ మనోళ్లు జయ కేతనం ఎగుర వేశారు. బుధవారం జరిగిన ఈ రౌండ్‌లో మహిళల జట్టు 3-1తో జార్జియాను చిత్తుచేయగా, హెూరాహెూరీ పోరులో పురుషుల జట్టు 2.5-1.5తో చైనాను ఓడించాయి. దాంతో రెండు జట్లు చెరో 14 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాయి. మహిళల్లో.. లెలాపై వైశాలీ, ఖొటెనాషవిలీపై వంతిక అగర్వాల్ గెలిచారు.

# పుష్ప2 జాతర



అల్లు అర్జున్ 'పుష్ప 2' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. గత కొంతకాలంగా సుకుమార్ గ్యాప్ తీసుకోకుండా ఈ మూవీ షూటింగ్ చేస్తున్నారు. ఇప్పటికే కీలకమైన క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ని తెరకెక్కించారు. ఇప్పుడు రామోజీ ఫిలిం సిటీలో 'పుష్ప 2' షూటింగ్ జరుగుతోంది. సినిమాలోని కీలకమైన ఫైట్ సీక్వెన్స్ ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. 'పుష్ప 2'లోని యాక్షన్ ఘట్టాలు అన్ని కూడా హైవోల్టేజ్ లో గూస్ బాంబ్స్ క్రియేట్ చేసేలా సుకుమార్ డిజైన్ చేస్తున్నారని తెలుస్తోంది. నిజమైన పవర్ డబ్బు అధికారం కాదు ఇదిలా ఉంటే ఈ సినిమాలో మొత్తం నాలుగు పాటలు ఉంటాయని తెలుస్తోంది. అందులో ఇప్పటికే రెండు సాంగ్స్ కి రిలీజ్ చేశారు. ఈ సాంగ్స్ కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. మిగిలిన రెండు సాంగ్స్ లో ఒకటి ఐటెం పాటగా ఉండబోతోంది. దాంతో పాటు జాతర బ్యాక్ డ్రాప్ లో ఒక సాంగ్ ని చిత్రీకరించారంట. ఈ సాంగ్ మూవీకి హైలైట్ గా ఉంటుందని సమాచారం. అయితే ఈ సాంగ్ ని సినిమా రిలీజ్ కి ముందు వదిలే ఛాన్స్ లేదనే మాట వినిపిస్తోంది. కేవలం ఈ జాతర సాంగ్ ని థియేటర్స్ లోనే ఆడియన్స్ ఎక్స్ పీరియన్స్ చేయాలని సుకుమార్ అనుకుంటున్నారంట. అందుకే ఈ సాంగ్ ని ముందస్తుగా రిలీజ్ చేసే ప్రయత్నం చేయడం లేదనే టాక్ నడుస్తోంది. మూవీ రిలీజ్ తర్వాత జాతర సాంగ్ సెన్సేషన్ అవుతుందని మేకర్స్ అంచనా వేస్తున్నారు. అలాగే జాతర బ్యాక్ డ్రాప్ లోనే యాక్షన్ ఘట్టాలు కూడా అద్భుతంగా వచ్చినట్లు తెలుస్తోంది. మేగ్జిమమ్ పుష్ప 2 షూటింగ్ అక్టోబర్ నెల ఆఖరుకి కంప్లీట్ చేయొచ్చని ఇండస్ట్రీ వర్గాలలో అనుకుంటున్నారు. తరువాత మూవీ ప్రమోషన్స్ పై మేకర్స్ ఫోకస్ చేయనున్నారు. వీలైనంత స్ట్రాంగ్ గా ఈ సినిమాని మార్కెట్ లోకి తీసుకొని వెళ్లాలని అనుకుంటున్నారు.





# చిరుతో చైతూ...?

అక్కినేని నాగచైతన్య కెరీర్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం.. తండేల్. కార్తికేయతో పాన్ ఇండియా హిట్ కొట్టిన చందు మొండేటి రూపొందిస్తున్న ఈ మూవీని గీతా ఆర్ట్స్ సంస్థ పెద్ద బడ్జెట్లో తెరకెక్కిస్తోంది. టీజర్తో బాగా ఇంప్రెస్ చేసిన ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చైతూ సరసన సాయిపల్లవి నటించడం, వాస్తవ ఘటనల ఆధారంగా తీర్చిదిద్దుకున్న కథాంశం ఎగ్జైటింగ్గా ఉండడం సినిమా మీద అంచనాలను పెంచుతోంది. ఈ సినిమా టీజర్ లాంచ్ చేసినపుడే రిలీజ్ డేట్ కూడా ఫిక్స్ చేశారు. క్రిస్మస్ కానుకగా డిసెంబరు 20న రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ క్రిస్మస్ రేసులోకి వేరే సినిమాలు రావడంతో ఈ చిత్రాన్ని వాయిదా వేయక తప్పని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రామ్ చరణ్ సినిమా గేమ్ చేంజర్ క్రిస్మస్ను టార్గెట్ చేయడంతో తండేల్ డేట్ మార్చాలని చూస్తున్నారు. ఐతే గేమ్ చేంజర్ రిలీజ్ డేట్ అఫీషియల్గా అనౌన్స్ చేసేవరకు వేచి చూడాలని అనుకుంటున్నారు. ఐతే తాజాగా నిర్మాత దిల్ రాజు.. తండేల్ టీంకు గేమ్ చేంజర్ క్రిస్మస్కు రావడంపై క్లారిటీ ఇచ్చేసినట్లు తెలుస్తోంది. దీంతో కొత్త డేట్ మీద తండేల్ దృష్టిసారించింది. క్రిస్మస్ మిస్సయితే సంక్రాంతికి రావాలి. లేదంటే సమ్మర్ వరకు వేచి చూడాలి. సినిమా ఆల్మోస్ట్ పూర్తయ్యే దశలో ఉన్న నేపథ్యంలో వేసవి వరకు వేచి చూడాలని అనుకోవట్లేదట చిత్ర బృందం. సంక్రాంతికి పోటీ ఎక్కువ ఉన్నప్పటికీ.. ప్రేక్షకాదరణ బాగుంటుందనే ఉద్దేశంతో సంక్రాం తికి ఈ సినిమాను రిలీజ్ చేయాలని అనుకుంటున్నారట. జనవరి 10న చిరంజీవి సినిమా విశ్వంభర రానుండగా.. మూడు రోజుల గ్యాప్లో జనవరి 13న తండేల్ను రిలీజ్ చేయాలని అనుకుంటున్నారట. ఐతే సంక్రాంతికి చైతూ మావయ్య వెంకటేష్ కొత్త చిత్రం.. అలాగే బాలయ్య సినిమా కూడా రేసులోకి వచ్చే అవకాశాలున్నాయి. కానీ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. అవి కూడా రేసులో ఉంటే తండేల్కు కొంచెం ఇబ్బంది అవుతుంది. అయినా సరే కంటెంట్ మీద నమ్మకంతో సంక్రాంతికి రిలీజ్ చేసేద్దామనే టీం అనుకుంటోందట.

# శర్వా, సంపత్ నంది కాంబో రెడీ



చార్మింగ్ స్టార్ శర్వా వెర్సటైల్ పెర్ఫార్మెన్స్ తో డిఫరెంట్ స్క్రిప్ట్లతో అలరిస్తు న్నారు. తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చశర్వానంద్38 కోసం మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్లను రూపొందించడంలో పేరుపొం దిన బ్లాక్బస్టర్ మేకర్ సంపత్ నందితో చేతులు కలిపారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్పై హై బడ్జెట్తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రముఖ నిర్మాత కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగాఈ చిత్రాన్ని నిర్మించను న్నారు. ఇది1960లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో రూరల్ బ్యాక్ డ్రాప్ లో సాగే పల్సేటింగ్ పీరియడ్ యాక్షన్ డ్రామా. శర్వా38 గ్రిప్పింగ్ యాక్షన్, ఎమోషనల్ చార్జ్ సీక్వెన్స్లతో ఇంటెన్స్ నెరేటివ్గా వుంటుంది. ఇంతకు ముందెన్నడూ చూడని ఎలిమెంట్స్తో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ మూవీగా వుండబోతోంది. సబ్జెక్ట్ యూనివర్సల్ అప్పీల్ వుండటంతో మేకర్స్ దీనిని పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. శర్వా, సంపత్ నంది ఇద్దరికీ ఇది మెడిన్ పాన్ ఇండియా మూవీ. సినిమా కోసం పవర్ ఫుల్ స్క్రిప్ట్ని రెడీ చేసిన దర్శకుడు, శర్వాను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్లో ప్రెజెంట్ చేస్తున్నారు, 60ల నాటి క్యారెక్టర్ని పోషించేందుకు శర్వా కంప్లీట్గా మేకోవర్ అయ్యారు. అనౌన్స్మెంట్ పోస్టర్లో మంటలు చెలరేగుతున్నట్లు కనిపించడం ఆసక్తికరంగా వుంది.

# 'మార్టిన్'

## లేటెస్ట్ ట్రైలర్ అక్టోబర్ 11న చిత్రం విడుదల

ధృవ సర్జా టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'మార్టిన్'. ఎ.పి.అర్జున్ దర్శకత్వంలో వాసవీ ఎంటర్ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్స్పై ఉదయ్ కె.మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ను నిర్మించారు. రీసెంట్గా విడుదలైన మూవీ ట్రైలర్కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ ట్రైలర్ చూస్తుంటే ఇండియన్ స్క్రీన్పై ఇది వరకెన్నడూ చూడని యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా మార్టిన్ నిలిచేలా ఉంది. ఈ ట్రైలర్లో ధృవ్ సర్జా లుక్స్, యాక్షణ్ సీక్వెన్స్, చివర్లో




చెప్పిన డైలాగ్ అన్నీ కూడా గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి.
ప్రముఖ నటుడు, దర్శకుడు అయిన యాక్షన్ కింగ్ అర్జున్ ఈ చిత్రానికి కథను అందించటం విశేషం. మెలోడీ బ్రహ్మ మణిశర్మ పాటలకు సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ రవి బస్రూర్ బ్యాగ్రౌండ్ స్కోర్ను అందించారు. ఈ ట్రైలర్లో ఆర్ఆర్ను వింటే.. రవి బస్రూర్ ఈ చిత్రాన్ని మరో స్థాయిలో నిలబెట్టేస్తాడని అర్థం అవుతోంది. సత్య హెగ్డే విజువల్స్ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉన్నాయి. అక్టోబర్ 11న ఈ చిత్రం మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్పి ద్వారా నైజాంలో.. ఏపీ, సీడెడ్లో ఎంఎస్ ఫిల్మ్స్ ద్వారా రిలీజ్ కానుంది.

# అన్నమహేష్ లాగే...?



సూపర్ స్టార్ మహేష్ ని బాలీవుడ్ లో ఎప్పుడు సినిమా చేస్తారని తరుచూ అడిగేవారు. కానీ తనకెప్పుడు బాలీవుడ్ కి వెళ్లి సినిమా చేసే ఆలోచన లేదని ఎంతో ఓపెన్ గానే చెప్పాడు. తెలుగు సినిమాలే చేస్తానన ని..నా మాతృ భాష తెలుగును వదిలేసి వెళ్లడం దేనికి అన్నట్లు? ఎన్నోసార్లు బధులిచ్చారు. చివరికి పాన్ ఇండియాలో తెలుగు సినిమా సత్తా చాటే సరికి అక్కడ హీరోలే ఇక్కడికొచ్చి సినిమాలు చేసే పరిస్థితి తలెత్తింది. నిజమైన పవర్ డబ్బు అధికారం కాదు మహేష్ ఇప్పుడు పాన్ ఇండియాలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా విజయం తర్వాత అతడి రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. పాన్ ఇండియా సినిమా చేయకముందే బాలీవుడ్ హీరోయిన్లు అంతా మహేష్ కి వీరాభిమానులుగా మారారు. ఇక సినిమా చేసి హిట్ కొడితే ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. అయితే మహష్ తమిళ్ లో మాత్రం తెలుగుతో పాటు ఏకకాలంలో ఒకటి రెండు సినిమాలు చేసారు. ఆ సినిమాలు అక్కడ పెద్దగా సరైన ఫలితాలు సాధించలేదు గానీ..ఒకప్పుడు తెలుగు సినిమా తమిళనా డులో ఉండేది? అన్న కోణంలో మహేష్ ఆ రకంగా తమిళ్ పై ఆసక్తి చూపించారు. తాజాగా తారక్ కూడా అన్న మహేష్ దారిలోనే కనిపిస్తున్నాడు. ఇటీవలే దేవర ప్రమోషన్ లో భాగంగ వెట్రీ మారన్ ఒకే అంటే తమిళ్ సినిమా చేయడానికి నేను సిద్ధం అన్నాడు. ఆ రకంగా పరభాషకు...ఒకప్పుడు కలిసిన పరిశ్రమకు తారక్ సైతం ఎంతో రెస్పెక్ట్ ఇచ్చాడు. వాస్తవానికి ఆర్ ఆర్ ఆర్ తర్వాత తారక్ తో చాలా మంది బాలీవుడ్ దర్శకులు అక్కడ సినిమాలు చేయాలనుకున్నారు.



# ప్రభాస్‌తో అవకాశం కష్టమే?

అనుష్కశెట్టి.. తమన్నా భాటియా.. త్రిష.. కాజల్.. అన్ను.. శ్రద్ధా కపూర్.. దిశా పటానీ.. ఇలా చాలామంది అగ్రకథానాయికలు టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ సరసన నటించారు. కానీ ఈ లిస్ట్ లో ప్రతిభావంతురాలైన సమంత పేరు ఎందుకు లేదు? ఆ ఇద్దరి కెరీర్ సుదీర్ఘ రన్ తో విజయవంతంగా కొనసాగినా ఎందువల్ల కలిసి పని చేయలేదు? ఇలాంటి ఎన్నో సందేహాలు అభిమానులకు ఉన్నాయి. కానీ ఆ ఇద్దరికీ నడుమ అలా సెట్ కాలేదు అంతే! అయితే హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ప్రభాస్ చిత్రంలో సమంత నటిస్తే బావుంటుందని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. సోషల్ మీడియాల్లో దీనికి డిమాండ్లు ఊపందుకున్నాయి. కానీ సమంతకు ఇంకా అలాంటి ఛాన్స్ దొరకడం సులువు కాదని తేలిపోయింది. దీనికి కారణం ఇప్పటికే ప్రభాస్ సరసన ఇద్దరు కథానాయికలు ఎంపికయ్యారని తెలిసింది. ఇంతకుముందే ఒక హీరోయిన్గా ఇమాన్విని ఎంపిక చేసారు. తాజా సమాచారం మేరకు.. రెండో హీరోయిన్ని ఓకే చేసేశారు.. కానీ సమంతను నటింపజేయాలని అభిమానులు కోరుతున్నారు. ఇప్పటికి సామ్ కి నో ఛాన్స్! అని సరిపెట్టుకోవాల్సి ఉంది.

# 'మా నాన్న సూపర్ హీరో'

## నుంచి నాన్న సాంగ్



నవ దళపతి సుధీర్ బాబు అప్ కమింగ్ హెూల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'మా నాన్న సూపర్ హీరో'లోఎమోషనల్ ప్యాక్డ్ రోల్ లో కనిపించనున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కామ్ ఎంటర్టైన్మెంట్తో కలిసి వి. సెల్యులాయిడ్స్ బ్యానర్పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. రీసెంట్ గా రిలీజైన ఈ మూవీ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ నాన్న సాంగ్ ని రిలీజ్ చేసి మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసారు. ప్రతి కొడుకు తన తండ్రికి హార్ట్ ఫుల్ గా రాసే ప్రేమ లేఖ లాంటి అనుభవాన్ని ఇచ్చే ఈ సాంగ్ లో కొడుకు తన తండ్రి పట్ల ఉన్న ప్రేమ, అభిమానాన్ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. తన తండ్రి తనను పూర్తిగా నెగ్లెట్ చేసినప్పటికీ, అతనితో సమయం గడపడానికి కొడుకు ఆనందపడతాడు. పెళ్లి భోజన సమయంలో సుధీర్ బాబు తన తండ్రికి నీళ్ళు అందజేస్తూ, తన అభిమానాన్ని చూపించడం ఈ సాంగ్ లో హైలెట్ మూమెంట్ గా నిలిచింది. జై కృష్ణ అద్భుతమైన నెంబర్ ని స్కోర్ చేశారు. లక్ష్మీ ప్రియాంక లిరిక్స్ భావోద్వేగాలను ఇంటెన్స్ గా ప్రజెంట్ చేస్తోంది. నజీరుద్దీన్ వోకల్స్ డెప్త్ ని యాడ్ చేశాయి. రాజు సుందరం కొరియోగ్రఫీ ఇంపాక్ట్ ఫుల్ గా వుంది. సుధీర్ బాబు కూల్ గా కనిపించారు, సాయాజీ షిండే ఎరోగెంట్ ఫాదర్ గా తన నేచర్ చూపించారు.

# హిట్లర్ ట్రైలర్



పలు వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటున్న హీరో విజయ్ ఆంటోనీ తన కొత్త సినిమా "హిట్లర్"తో తెరపైకి రాబోతున్నాడు. విజయ్ ఆంటోనీతో గతంలో "విజయ్ రాఘవన్" అనే మూవీని నిర్మించిన చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్ట్ గా "హిట్లర్" సినిమాను నిర్మిస్తోంది. డీటీ రాజా, డీఆర్ సంజయ్ కుమార్ నిర్మాతలు. "హిట్లర్" సినిమాను యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ధన రూపొందిస్తున్నారు. "హిట్లర్" సినిమా ఈ నెల 27న హిందీతో పాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. "హిట్లర్" ట్రైలర్ ఎలా ఉందో చూస్తే – ఈ ప్రపంచంలో నిజమైన పవర్ అన్నది డబ్బు, అధికారం కాదు ఒక మనిషిని నమ్మి అతని వెనకున్న జనమే అనే పవర్ ఫుల్ డైలాగ్ తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. హీరో విజయ్ ఆంటోనీ డిఫరెంట్ గెటప్స్ లో ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ముగ్గురిని కాల్చి చంపేస్తాడు. ఈ తెలివైన క్రిమినల్ కోసం పోలీసులు వేట సాగిస్తుంటారు. యాక్షన్ సీక్వెన్సులతో పాటు తన ప్రేయసితో హీరోకున్న రొమాంటిక్ లవ్ స్టోరీని ట్రైలర్లో రివీల్ చేశారు. దశాబ్దాలుగా రాజకీయ క్రీడలో ఆరితేరిన ఓ స్వార్థపూరిత నాయకుడి పాత్రలో చరణ్ రాజ్ కనిపిస్తారు. పొలిటికల్ డ్రామా, యాక్షన్, లవ్ అండ్ రొమాంటిక్ ఎలిమెంట్స్ తో "హిట్లర్" ట్రైలర్ ఇంప్రెస్ చేస్తోంది. విజయ్ ఆంటోనీ పర్ ఫార్మెన్స్, రిచ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, కెమెరా వర్క్ ట్రైలర్ కు హైలైట్స్ గా నిలుస్తున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044